
జ్యోతి

ంబర్ 1973

ఒక రూపాయి





రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
డాక్టరుబాబు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత తమ్మారెడ్డి కృష్ణమూర్తి
దర్శకత్వం టి. లెనిన్ బాబు

నవంబరు 1973


సచిత్ర మాస పత్రిక   సంపుటి 11: సంచిక 10

విషయసూచిక


ముఖచిత్రం: విజయా ప్రొడక్షన్స్ వారి 'గంగ-మంగ' లో
కృష్ణ, వాణిశ్రీ

సంస్థాపకులు.   మేనేజింగ్ ఎడిటర్
కీ.శే. వి వి రాఘవయ్య   శ్రీమతి ఏ. లీలావతి రాఘవయ్య

జ్యోతి, 7 A శివాజీ స్ట్రీట్, టి నగర్, మద్రాసు-17 ఫోన్ : 440548
సంవత్సర చందా: రు. 12/-: (ప్రత్యేక సంచిక రిజిస్టర్డ్ పోస్ట్‌లో): రు. 16/-



YOUNG TURKS PRODUCTION
ఈదర వెంకట్రామయ్య సమర్పించు
యంగ్ టర్క్స ప్రొడక్షన్స్
పసివాని పగ
దర్శకత్వం కె.వి.యస్. కుటుంబరావు
ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ కె.యం. నాయుడు
నిర్మాత యస్. చిట్టిబాబు



మహారాష్ట్ర [illegible], ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
మరియు [illegible] లభిస్తోంది.

తొలిమాట

న్యూస్ ప్రింట్ సంక్షోభం బ్రహ్మరాక్షసిలా పత్రికల్ని భయపెడుతోంది. ముఖ్యంగా జ్యోతి ప్రచురణ స్థలమైన మద్రాసు నగరంలో రావలసిన కోటా పేపరూ రాక. మార్కెట్లో పేపరూ లభ్యంకాక అతి క్లిష్టమైన పరిస్థితుల్లో చాలా ఆలస్యంగా యీ నవంబరు సంచికను విడుదల చేయవలసి వస్తోంది. అంతేకాదు "వచ్చేనెలనుంచీ తప్పకుండా ఒకటోతేదీకే పత్రికను విడుదల చేయగలమ"న్న మాటనుకూడా పాఠకులకు ఇవ్వలేని స్థితిలో—మా ప్రయత్నలోపం మాత్రం ఉండదని మనవిచేస్తున్నాము. యీ సంక్లిష్ట సమయంలో పాఠకులూ, ఏజంట్లూ మాతో సహకరిస్తారని నమ్ముచున్నాము

* * *

దీపావళి ప్రత్యేక సంచికలోని ఉత్తమ కథ నెన్నుకొనేందుకు నిర్వహించిన బ్యాలెట్ పోటీకి పాఠకుల విశేషాదరణ లభించింది యీ ఫలితాలు డిశెంబరు నెలలో ప్రచురిస్తాము

* * *

జనవరి సంచికనుంచీ

కొత్తసీరియల్ ప్రారంభమౌతుంది

రచన: **మాదిరెడ్డి సులోచన**

వివరాలు డిశంబరు సంచికలో

వెంకటేశ్వరరావు ...

స్కూలుకు వెళ్లేప్పుడు,
స్కూల్లోను
స్కూలునుంచి వెళ్లేప్పుడు

మీరు న్యూట్రిన్ మిఠాయిలలో ఒక నూతన
రుచుల ప్రపంచాన్ని అన్వేషించారు. పుష్టికరమైన
పాలు, తేనె, మాల్టు, చక్కెరలతో మిళితమైన
కోకోనట్ డాన్ డ్రాప్‌లు, ఆరెంజ్ క్యాండీలు,
ల్యాక్టో డాన్ డాన్‌లు, కాఫీ టాఫీలు. నోరూరించే
సంతోషపూరితమైన మిఠాయిలు. ఇవేకాక మరెన్నో
రుచులు, రకాలలో న్యూట్రిన్ మిఠాయిలు.

అద్భుతమైన న్యూట్రిన్ ప్రపంచానికి
మీ పిల్లలనుకూడా పరిచయం చేయండి.



సర్వదా వీరు న్యూట్రిన్ గురించే మాట్లాడుకుంటుంటారు

న్యూట్రిన్

ఒక్కొక్క మిఠాయి యందు ఫలరస పూరిత విందు

nutrine

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, పలమనేర్ రోడ్, చిత్తూరు (ఆం.ప్ర.)

NCM-4473 TEL

ఉత్తరాలు

అక్టోబరు "జ్యోతి" లత, నాగేశ్వర రావుల ముఖచిత్రంతో ముచ్చట గొల్పుతూంది. "పగిలినపెంకులు" కథబావుంది. "కొండక్రాపు ప్రేమకథ" యీనాటి బాహ్యాకర్షణలను బయటపెడుతోంది. ముగింపు-ముఖ్యంగా—బావుంది. గణేష్ పాత్రోగారి "మరోప్రేమకథ" ప్రతీ సంచికకు ప్రత్యేకతను కలిగిస్తోంది. దీనిని సీరియల్‌గా ప్రచురించే మీ నిర్ణయం కొనియాడతగినది. "టెంపరరీ పెళ్లికొడుకు" పెర్మనెంటుగా నా మనస్సులో మెదలుతున్నాడు. (నేను ఆడపిల్లను కాకపోయినా) "హతవిధీ మళ్లీ మరో రోజు మొదలు" (చివరికథ) పూర్తవుతూనే "ప్రత్యేక సంచిక అందుకునేందుకు ఇలాంటి యెన్నిరోజులు గడవాలో" అనిపించింది.

—ఆ. పేరయ్యశాస్త్రి
కేంద్రీయవిద్యాలయ.

అందాల సోయగాల బృందావనసుందరుడు, నటసామ్రాట్, పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు మరియు అందాల సుందరి లతల వర్ణముఖచిత్రముతో వర్ణనాతీతంగా సింగారించుకొని అక్టోబర్ "జ్యోతి" చూడడానికి వేయినేత్రాలైనా చాలవన్పించింది. గణేశ్‌పాత్రోగారి "మరోప్రేమకథ" సీరియల్ కథలోని పాత్రలు, సన్నివేశాలు కళ్ళకు కట్టినట్లుగా, పఠితులకు హృదయ స్పందనాన్ని కల్గించేలాయుండ "ఇంటగెలిచి" మరియు "టెంపరరీ పెళ్ళికొడుకు" కథలు మమ్మెంతో ఆకట్టుకున్నాయి. చలసాని ప్రసాదరావుగారి "కబుర్లు" వాస్తవానికి అతిదగ్గరగా యున్నాయి.

—లతీఫొద్దీన్ అహమద్,
పెద్వాన్., బి.కాం.,
శ్రీ ఎ.ఎన్.ఆర్. సాంస్కృతిక సంఘం.
సుల్తానాబాద్.

ప్రతీసారికంటే ఈసారి జ్యోతి చాల ఆకర్షణీయంగా ఉంది. గెటప్ విషయంలో మీరు చూపిన శ్రద్ధ అభినందించ తగినది. ప్రతీసారీ ఇటువంటి గెటప్‌తోనే జ్యోతిని తయారు చేస్తారని భావిస్తాను.

—మల్లిక్, హైదరాబాదు.

'జ్యోతి' అక్టోబరు సంచిక ముఖచిత్రం మా హృదయాలను దోచుకుంది. కథలలో 'కొండక్రాప్ ప్రేమకథ' ఈ సంచికకే హైలైట్. చదువుతున్నంతసేపు ఆనందడోలికల్లో మునిగిపోయాం. సంపాదకీయంలో మీరు వెలుబుచ్చిన మీ అభిప్రాయలతో మేము ఏకీభవిస్తున్నాము. నేటికైనా ఆంధ్ర ప్రజలు శాంతియుతంగా

చిప్పలు జరుపుకొని ఒక నిర్ణయానికి రాగలరు. 'వేమూరి సత్యనారాయణగారి 'విశేష వార్తలు' బాగున్నాయి. ఎప్పటి కైనా స్త్రీదే పై చేయి!

—పి. రమణమ్మ విజేందర్ ఆర్యపద్మ,
హైదరాబాదు-28.

మణిపాల్ తెలుగుసాంస్కృతికసమితి వారు రాబోవు సంక్రాంతికి కథలు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను (మొత్తం రు : 300) అందించనున్నారు. వివరములకు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించగలరు. గడువు తేదీ 15-12-73.

డా॥ ఎన్. సుబ్రమణ్యం
మణిపాల్ ఇంజనీరింగ్ కాలేజీ
మణిపాల్, పిన్: 576119

'నెఫ్జా' నాటక కళాపరిషత్తు దశమ వార్షికోత్సవము

నెల్లూరు ఫిలిం జర్నలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యాన, 1974 ఫిబ్రవరి రెండవ వారంలో, 'నెఫ్జా' నాటక కళాపరిషత్తు దశమ వార్షికోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంలో, నెల్లూరు టౌన్ హాలులో భారీయెత్తున నాటక, నాటిక, ఏక, బహుపాత్రాభినయ పోటీలు రాష్ట్రస్థాయిలో జరుపబడుతాయి. ప్రవాసాంధ్రులు సైతం ఈ పోటీలలో పాల్గొనవచ్చును, సినిమా నిర్మాతల, దర్శకుల, నటీనటుల యితర సాంకేతిక నిపుణుల పర్యవేక్షణలో పోటీలు నిర్వహించబడుతాయి.

వివరాలకు—కార్యదర్శి,
'నెఫ్జా' నాటక కళాపరిషత్తు, ట్రంకురోడ్డు
(నియర్ డిస్ట్రిక్టుకోర్టు) నెల్లూరు-3.

పాలిదార్ రికార్డులు పాలిదార్ రికార్డులు పాలిదార్ రికార్డులు పాలిదార్

పాలిదార్

నిజం చెప్పితే నమ్మరు తెలుగు

హిందీ బ్లాక్ మెయిల్

సితార్ షమీమ్ అహమద్

హిందీ జోషిలా

భగవద్గీత సంస్కృతం, ఆంగ్లం

నటి మీనాకుమారి స్వీయకవిత ఉర్దూ

ఇంకా మీరుకోరిన వైవిధ్యంగల

పాశ్చాత్య సంగీతం

ఒక్కమారు రారా! ప్లీజ్!

రికార్డులు


నాకూ మిగిలింది చివాట్లే
వి.ఎస్.రంగాచార్య

నీవు రాకపోతే
దీపావళే లేదన్నాను
నీవు దగ్గరలేకపోతే
దీపాలే వెలగవన్నాను
అబద్ధం, ఆ మాటలు నమ్మకు.
ఆవేశం పలికించిన అసత్యాలవి,
అందంగా చెప్పిన అలంకారాలవి

సత్య చతుర్దశినాడు కదా
నరకాసురవధ జరిపింది
అమావాస్యనాడు కదా
ఆనందంతో ప్రజానీకం
ఇల కాంతులు నింపింది—
వెలుగు పండుగ చేసుకొంది.
చీకటుల తరిమివేసి
చిందు త్రొక్కి ఆడింది

నీవే వచ్చివుంటే
నాదే నాకు పున్నమౌను
నీ ఉనికే నా తిమిరాన్ని
పారద్రోలివేసేను——
మరి చీకటి ముసరనిదే
చతుర్దశిలా వస్తుంది?
తిమిరాలు తాండవించనిదే
దీపమాల లెందుకు?
సంతోషమే కొనసాగితే
సంకటం తొలగిన దానికి
సంకేత మెందుకు?
నిశనే వర్జించే యీ
సంబర మెందుకు?

జ్యోతి

నా మూగ పిలుపు విని
నా మౌన వేదన మనసున కని
నీవు రాలేదు

ఆ ప్రగాఢ తిమిరంలో
విరహాసురవధ
సక్రమంగా చతుర్దశి
సత్యంగా జరిగింది
అమావాస్య వచ్చింది
దీపావళి వచ్చింది
జగమంతా వెలసినవి
అశ్రువుల తోరణాలు
మింటిపై ఎగసినవి
వేడి వేడి నిట్టూర్పులు
నేల సుడుల పాలైనవి
పాతతీపి జ్ఞాపకాలు
నిర్భర శబ్దంతో
పైశాచిక పద ఘట్టనలా
హృదయమంతా ప్రేలినవి
సరిగా గురిచేరిన
నీ మాటల పటాసులు
నిరాశా తైలంతో
నిరీక్షణా జ్యోతులతో
రెండు కనుల ప్రమిదలు
రాత్రిని శివరాత్రినిచేసి
దివ్యంగా వెలిగాయి

నీవు రాకపోతే యేం
నాకూ వచ్చింది దీపావళి
నీవు రా పోతేనే
నాకు వచ్చింది దీపావళి॥

ఆల్ ఇండియా పాప్యులారిటీ పోటీ

ప్రవేశ రుసుము లేదు   మీరు తప్పక బహుమతిని పొందగలరు

మొదటి బహుమతి : ఒక స్కూటర్ వెస్పా లేక అత్యున్నత క్రీడ కటర్ లేక టెలివిజన్ సెట్. 2వ బహుమతి ఒక [illegible] లేక ఆటోమేటిక్ కెమేరా. 3వ బహుమతి (100) రూ.275/ ధరగల [illegible] జపాన్ మోడల్ 3 బాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్స్ సగం ధరకే. ప్రతి కుటుంబానికి ఉచిత [illegible] బహుమతి.

మీరు చేయవలసినది. 16 (పదహారు) నుంచి 31 (ముప్పైఒకటి) వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా అయినా మొత్తము కూడినా 94 (తొంభై నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై గడులను పూరించవలెను. ఎంట్రీలు పంపుటకు సాదా తెల్లకాగితమును ఉపయోగించవలెను.

ఎంట్రీలు పంపు ఆఖరి తేది : 30-12-73   ఫలితముల తేది 31-12-73


నమూనా కొరకు
ఉదాహరణ, మొత్తము 90.

19	22	25	24
26	23	20	21
28	29	18	15
17	16	27	30

పోటీ నిబంధనలు : (1) ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీలో ఇది ఒక ముఖ్యమైన షరతు. (2) ఎంట్రీల యొక్క సక్రమము మా ఆఫీషియల్ సీలు సొల్యూషన్‌తో సరిపోల్చి చూడబడును. (3) నగదు బహుమతి ఇవ్వబడదు. (4) మొదటి బహుమతి (1) ఆఫీషియల్ సీలు సొల్యూషన్‌తో సక్రమముగా ఉన్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (5) రెండవ బహుమతి (1) పై అడ్డముగా వున్న మూడు వరుసలతో సమానముగా వున్న దానికి ఇవ్వబడును. (6) మూడవ బహుమతులు (100) మా ఆఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసలోనైనా, సంఖ్యతోనైనా సమానముగా ఉన్నదానికి ఇవ్వబడును. (7) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించవలెను. (8) ఫలితముల కొరకు 40 పైసల స్టాంపులు పంపాలి. (9) తరువాత నిబంధనల కాపీ ఉపయోగార్థం మీవద్ద వుంచుకోండి.

JAPAN AGENCIES (M J M—94)
POST BOX NO. 1194; DELHI-6

నేరెళ్ళ వేణుమాధవ్‌కు సన్మానం



ఏ వ్యక్తిగానీ ఒక కళకు తన జీవితాన్ని అంకితం చేసి, ఆ కళలో పరిపూర్ణ ప్రతిభను సంపాదించటం గొప్ప కార్యంగానే చెప్పవచ్చు. శ్రోతలు నమ్మలేని విధంగా వివిధ వ్యక్తుల కంఠధ్వనులను అనుకరించి, అసలు వ్యక్తే మాట్లాడుతున్నారా అన్నంత ఆశ్చర్యకరంగా తన విద్యను ప్రదర్శించి, అపూర్వమయిన పేరు గడించి విదేశ ప్రేక్షకులను సైతం విస్మయుల గావించిన నేరెళ్ళ వేణుమాధవ్ నిజంగానే గొప్ప కళాకారుడు. వేణుమాధవ్ కళాసేవ ప్రారంభించి 25 సంవత్సరాలైన సందర్భంగా ఆయన్ను ఘనంగా సన్మానించి సత్కరించింది, మద్రాసునగరంలోని సాంస్కృతిక సంస్థ కళావాహిని. విద్వాన్ విశ్వం (ఆంధ్రప్రభ వారపత్రిక సంపాదకులు) అధ్యక్షతన జరిగిన యీ సభా కార్యక్రమానికి సర్వశ్రీ చిత్తూరు వి. నాగయ్య, బి. యన్. రెడ్డి, గుమ్మడి, మిక్కిలినేని, రాజబాబు, పద్మనాభం, రావికొండలరావు వంటి కళాకారులు పాల్గొనడంతో ఎంతో నిండుదనం వచ్చింది. వక్తలు వేణుమాధవ్ విశేష ప్రతిభను కొనియాడారు. కళావాహిని మెంబర్ ఇన్‌చార్జి శ్రీ పి. మోహనరావు నిర్వహణలో జరిగిన యీ కార్యక్రమంరోజే ధ్యక్షుడు విశ్వంగారి జన్మ దినోత్సవం జరగటం మరో విశేషం. వేణుమాధవ్‌తోపాటు, శ్రీ విశ్వంనూ దుశ్శాలువతో సత్కరించింది కళావాహిని. కళావాహిని తరఫున వేణుమాధవ్‌ను శాలువాతో సత్కరించి 'రజతోత్సవ సంచిక' నావిష్కరించారు శ్రీ పి. వి. రమణయ్య (రాజా). శ్రీ జి. యస్. నారాయణ సభికులను ఆహ్వానించారు. కళావాహిని చెర్మన్ శ్రీ బి. కృష్ణమూర్తి పంపిన సందేశాన్ని చదివి వినిపించారు కళావాహిని కన్వీనర్ శ్రీ పి. యస్. బాబు. కళావాహిని తరఫున వేణుమాధవ్‌కు సమర్పించిన మోమెంటో శ్రీ గ్రంధి బలరామ శ్రేష్ఠి విద్వాన్ విశ్వంగారికివ్వగా ఆయన సన్మానితుడికి బహూకరించారు. సభానంతరం సర్వశ్రీ వేణుమాధవ్, పద్మనాభం, రాజబాబు, ఆర్. కె. రావ్, ప్రయాగ, అల్లురామలింగయ్యల 'మిమిక్రీనైట్' కార్యక్రమం ప్రేక్షకులకు మరువరాని అనుభూతినందించి, నవ్వుల జల్లుల్లో ముంచెత్తింది.

1961 ఆదాయం పన్ను చట్టం క్రింద మినహాయింపులు మీకు లభిస్తున్నాయా?

అటువంటి మినహాయింపులలో కొన్ని ఈ క్రింద సూచింపబడినాయి

* తమ మీద ఆధారపడిన అంగవికలుర వైద్యసదుపాయాలకు హెచ్.యు.యఫ్. లేదా ఒక వ్యక్తి పెట్టేఖర్చు.
* ఛార్టెర్డ అకౌంటెంట్లు, లాయర్లు, సొలిసిటర్లు, శిల్పులు మొదలగు కంపెనీలలో పనిచేస్తూ, ఆదాయం పన్ను కమిషనర్ ఆమోదంతో అన్యుయిటీ పొందే ఐరాదు నామా క్రింద నమోదయిన కంపెనీ నుంచి తన వాటా ఆదాయం పొందుతూ దేశంలో నివసిస్తున్న భారతీయ పౌరుడు చెల్లించే ప్రీమియం లేదా ఇతర మొత్తము ... .
* భారతీయ పౌరులు కానివారు భారతదేశంలో నివసిస్తూ, 21సంవత్సరాలలోపు వయస్సు గలిగి తన మీద ఆధారపడిన బిడ్డ చదువుకు భారతదేశం వెలుపల పెట్టేఖర్చు.
* నిర్వాసితులకు ఉద్యోగాలిచ్చి 80 హెచ్‌లోని నిబంధనలు వర్తించే పారిశ్రామిక వ్యవస్థనుండి పొందిన లాభాల్లో కొంత.
* సెక్షను 80 జెలోని నిబంధనలు వర్తిస్తూ కొత్తగా ఏర్పాటయిన పారిశ్రామిక వ్యవస్థలు లేదా నౌక, లేదా హోటలు బిజినెస్‌వల్ల పొందిన లాభాల్లో కొంత
* రచయిత, నాటక రచయిత కళాకారుడు, సంగీతజ్ఞుడు, నటకుడుగా విదేశ ప్రభుత్వంనుంచి లేదా భారత దేశంలో నివసించని వారి వద్దనుంచి పొందిన మొత్తములో లేదా 1947 విదేశీ మారక చట్టము లేదా దానిక్రిందగల నిబంధనలలో అనుమతించిన ప్రకారం భారతదేశంలోకి భారతదేశవాసి తెచ్చుకున్న ఆదాయం మొత్తంలో ఇరవై అయిదు శాతం.

ఆదాయం పన్ను చట్టం క్రింద అనుమతించే తగ్గింపుల అవకాశం పూర్తిగా వినియోగించుకోండి.

ఈ మినహాయింపులు మీకు ఏవిధంగా వర్తింపగలవో ఇంకా ఎక్కువ వివరాలు తెలుసుకోగోరితే మీ ఆదాయం పన్ను ఆఫీసరుని లేదా ఆదాయం పన్ను శాఖలో ప్రజాసంబంధాల అధికారిని సంప్రదించండి.

మీ రిటర్నులూ, ఈ శాఖతో జరిపే ఇతర ఉత్తర ప్రత్యుత్తరాల మీద మీ శాశ్వత ఖాతా సంఖ్యను గుర్తించటం మరువకండి. జారీచేసేవారు.

డైరెక్టరేట్ ఆఫ్ ఇన్స్పెక్షన్,
రిసెర్చి, స్టాటిస్టిక్స్ అండ్ పబ్లికేషన్,
6వ అంతస్థు, మయూర్ భవన్, కనాట్ సర్కస్, న్యూఢిల్లీ.

davp. 73/651



మాయా మనిషి

కె. రామలక్ష్మి

"నాయనగారిని ప్రేమించాను యింకా ప్రేమిస్తూనేవున్నాను. కాని అదంతా అయిపోయింది నీ కింకా భయం అక్కర్లేదు." అంది స్వర్ణముఖి ఆమె కంఠస్వరంలో మృదుత్వలేమి "అదే దా నీకు కావలసింది" అన్నట్టుంది గొంతు.

వసంత ఓక్షణం ఆగింది – తిరిగి ఎలా ప్రారంభించాలో తెలియలేదు "ఈమె నిజంగా మంచిదిలావుంది" అనిపించింది వసంతకి ఆమెలో అ తర్గతంగా దాగివున్న గర్వం స్వాతిశయం గోచరించకపోలేదు చూడ్డానికి సర్వంవుండీ ఏ లేనట్టువుందీ స్వర్ణముఖి అనుకుంది. "మీరేం అనుకోక పోతే, నేను మీ కొడుకుని గురించి మాట్లాడాలని వచ్చాను" అంది సూటిగా చూస్తూ.

అదరి డి గట్టిగా వూపిరిపీల్చి వదిలింది స్వర్ణముఖి "నా కొడుకా నా కొడుకును గురించి నీకేం తెలుసు" కూరు న్న కుర్చీ చేతులని తన చేతులతో

సీరియల్

గట్టిగా బిగకీసి పట్టుకుంది. నిశ్చలగా కూర్చుంది.

"నేచూశాను" అంది నెమ్మదిగా వసంత.

"ఎక్కడ?"

"పల్లెలో వెంకన్న తాత యింట్లో."

ఆ దక్కూడదనుకుంటూనే అడిగేటట్టు ఆమె గొంతుస్థాయి తగ్గిపోయింది "ఎలా వుంటాడు? ఎలా కనిపిస్తాడు?" అడిగింది క్షణం క్రిందట చేప పిల్లలా మిలమిల మెరిసిన ఆ కళ్లలో ఏ భావం లేదు. చూపులు మటుకు వసంత మీదినుంచి తొలగలేదు.

"చాలా హుషారైన కుర్రాడు. కొంచెం రావుగారిలాగే వుంటాడు ఆ కళ్ళు ఆ తల అంతా ఆయనే పెద్దవాడైతే చాలా అంద గాడు అవుతాడని యిప్పుడే చెప్పవచ్చు మనం. ఆత్మవిశ్వాసం వుత్సాహం వుట్టి పడే కుర్రాడు....అలాంటి కొడుకు ఉన్నందుకే నిజంగా గర్వపడవచ్చు." ఉత్సాహంగా చెప్పింది వసంత తనన్న ప్రతిమాటా స్వర్ణముఖి మనస్సులో సూటిగా నాటాలని వసంత తాపత్రయం. స్వర్ణముఖి ముఖంకేసి చూసింది వసంత. ఏవిధమైన మనోభావాలు చెలరేగుతాయో నని గమనిస్తూ. "వాడు పుట్టాక నేనె ప్పుడూ చూడలేదు." చాలా మామూలుగా అనేసింది స్వర్ణముఖి. "ఇంకిప్పుడు వాడు నాకేం అవుతాడు?" అంది. అంటూనే లేచినిలబడింది. చెవులకున్న లోలాకులు అటూ ఇటూ వూగి వింత వెలుగులు నింపాయి గదిలో, "అసలు నీకెవరిచ్చారు వాడిని గురించి ప్రస్తావించే అధికారం? నాకు కొడుకేలేడు." కోపంగా అంది. "నే తీసుకో తలచిన నిర్ణయం వాడు పుట్టినప్పుడే తీసుకున్నాను. ఆ నిర్ణయం తప్పించి నా కింకొకదారిలేదు. తెలిసిందా" వసంత ముందుకొచ్చి నిలబడుతూ అడి గింది స్వర్ణముఖి.

"లేదు. మీ మాటలు నాకు అర్థం కావడంలేదు." అంది వసంత.

"నేను నా కొడుకుని, నీ ప్రేమికుడినీ కూడ అట్టేపెట్టుకోలేను. నా జీవితం వేరు. నా పరమార్థం వేరు. నా క్రమశిక్షణ వేరు. నా స్వంతం అనుకున్న హృదయాన్నీ శరీరాన్నీ రావుగారి కెప్పుడో యిచ్చేశాను. నిజమే, రావుగారు గొప్పంటి వ్యక్తి కాక పోతే—పరిస్థితులు వేరుగావుండేవేమో కాని....కాని నా బిడ్డ గాక నాకో అవరోధం. అడ్డు అవాంఛితం అనవసరంకూడా రావుగారు నన్నేనాటికీ పెళ్ళాడరు. నా బిడ్డని తనబిడ్డ అని గుర్తించరు అయినా యివన్నీ నీకెందుకో నా ర్థం కావడంలేదు. దీనితో నీకు సంబంధం ఏమిటి.'

'నే చెప్పాను దా. నీ పిల్లవాడిని నేను చూశాను. వాని ప్రేమించేప్రాణి కావాలి. వాడికి తల్లిప్రేమ కావాలి. మీరు కావాలి వాడికి. వాడుండ వలసిన స్థలంలోలేడు.

స్వా॥

వాడున్న చోటు వాడి కన్నుల ఎదుట'' అంది ఆవేశంగా వసంత.

స్వర్ణముఖి నవ్వింది. ఆ నవ్వులో జీవంలేదు "నేను కావాలా వాడికి? నేను న్నానని తెలుసా వాడికి?" గట్టిగా నవ్వుతూ అడిగింది "నేను వాడికి ముక్కూ ముఖం తెలియని పరాయిదాన్ని....వాడు ... వాడు రెండు రోజుల గుడ్డు నానుంచి దూరమైనప్పుడు .. యిప్పటిదాకా ఎవరు పెంచారు వాడిని? ఎవరు పాలిచ్చి పెంచారో వాళ్ళచోటా వాడికిప్పుడు తగినది కాదని చెప్తూంటూ!" వస్తున్న నవ్వు ఆపుకుంటూ అంది స్వర్ణముఖి.

ఆ క్షణంలో అనిపించింది వసంతకి— ఇన్నాళ్లూ నిద్రాణమైయున్న ఆమెలో యీ ఊహలుతలెత్తి ఆలోచింప చేస్తాయని... అందుకే, నిదానంగా సూటిగా మాటలని తడుముకోకుండా "నిజంగానే పిల్లవాడి కా స్థలం తగినదికాదు. అక్కడే వదిలేస్తే వాడు చాలాబాధలు పడతాడు. వాడిని నేను చాలా పరిశీలించి చూశాను. వాడట్టి ముకికి పేటల్లో పుట్టి పెరిగే కుర్రాడుకాడు. కాకుల మధ్య పెరిగిన కోకిల పిల్ల, అలాంటి కటిక దరిద్రం... అజ్ఞానాంధకారంలో వాడు పెరిగి పెద్దవాడు కాకూడదు... స్వర్ణముఖీ నువ్వేకనుక వాడిని నీ యింట్లోకి తెచ్చు కుంటే—పోగొట్టుకున్న నీ బిడ్డని తిరిగి పొందటమే కాదు. నాకెంతో సంతోషం లభ్యం అవుతుంది. నువ్వీ విషయం గురించి ఆలోచించమని ప్రతిమాటాలకీ ఇచ్చాను. నీచిన్నారి కొడుకుని రక్షించుకో స్వర్ణముఖీ, తరువాత బాధపడి లాభం వుండదు పరిస్థితులు చేయిజారిపోతాయి'' బాధగా అంది వసంత.

స్వర్ణముఖి తిరిగి కుర్చీలో కూర్చుండి పోయింది. ఆమె ముఖం ఏవిధమైన భావాలు లేకుండ తయారైంది.

"రావుగారితో నీ పెళ్లి అన్నమాట. నా అభినందనలు స్వీకరించు ముందే. జీవి తమ్మగా వుంటూనే నువ్వు చాలా సాధిం చావు. నీకూ నాకూ చాలా తేడావుంది. నీ ప్రపంచంవేరు.. నా ప్రపంచం వేరు. నువ్వు ఆక్రమించకల్గిన స్థానం నేనెన్నటికీ పొంద లేను. నువ్వు—నా కొడుకుని చూశావా- నాకూ రావుగారికీ పుట్టినవాడు—అంచేత మీ కొత్త దంపతులు పల్లెవాసానికి తరలే టప్పటికి వాడుకూడ వుండకూడదు- వాడు—రావుగారి గత చరితకు చిహ్నం కదా?" హేళనంగా నవ్వేసింది స్వర్ణముఖి

"నా వూహలన్నీ—కాదు, నా మన స్సంతా ఆ కుర్రవాడి భవిష్యత్తుమీదేగాని వేరుకాదు. సాటి స్త్రీగా నీతోవచ్చి మాట్లా డితే కుర్రవాడి ఆనందానికి—ఆదరణకి ఏదైనా ఒకరకం ఒప్పందం కుదురుతుం దేమోనన్న ఆశే నన్ను రప్పించింది. అంత మినహా నిన్ను చూడవలసిన అవసరం నాకేంలేదు'' అంది వసంత.

స్వర్ణముఖి అంది "నా జీవితాన్ని నేను

మళ్ళీ మొదలుపెట్టుకోవాలి. నేను రావుగారిచ్చిన సుఖమయ జీవితానికి అలవాటు పడిపోయానా ... మళ్ళీ ఎప్పుడో, ఎప్పటికేనా అలాంటి అండ యింకోటి నాకు ఏర్పడాలి. అప్పటిదాకా నేను జాగ్రత్తగా బ్రతకాలి ... అప్పుడైనా నా జీవితంలో బిడ్డలకు స్థానంలేదు. ఎలా వుంటుంది?" అడిగింది.

"నీ మనసు మార్చుకోలేవా?"

"నాకు కొడుకేలేడు ... నువ్వు చెప్పేవాడు....ఏం పేరన్నావు ... ?

"సూర్యం" అందించింది వసంత.

"ఆ—వాడు—వాడు నాకేం అవుతాడు—మురికి పేటల్లో అలాంటి పిల్లలు ఎందరులేరు? వాళ్ళ దారీ నా దారీ ఎప్పుడూ కలవవు. మా యిద్దరివి వేరువేరు పథాలు. గమ్యాలు అలా ఒంటరిగానే చేరుతాయి."

"పోనీ నేను వాడికోసం ఏమైనాచేస్తే, ఒప్పుకుంటావా?" వసంత అడిగింది.

"నాకు వాడిమీద ఏదైనా హక్కు వుంటూవుంటేకదా?" ఓ క్షణం ఆగింది స్వర్ణముఖి. "ప్రపంచంనిండా యిలాంటి పిల్లలు చాలామంది వుంటారు వసంతా, నీకు పెళ్ళికాగానే వీటిసంగతి మరిచిపోతావు ... నీకంటె జీవితంలో ఎక్కువ అనుభవం వున్నదాన్ని. యీ మానవ హృదయం, అవసరాలకి పరిస్థితులకి అనువుగా ఎలా మరిపోతూ వుంటుందో నువ్వే ఆశ్చర్యపడతావు ... ముఖ్యంగా సుఖానికి ఐశ్వర్యానికి. . ." ఆగింది.


ఆ క్షణంలో తమ తమ స్థానాల విలువలూ అర్హతలూ యిద్దరిలోనూ అనుకోని అనుభూతిని కల్పించాయి. స్వర్ణముఖి రావుగారి ప్రేమాదరాలు అనుభవించిన మనిషి. వసంత అనుభవించడానికి వువ్విళ్లూరుతూ ఆ ఘడియ కోసం ఎదురు చూస్తున్న మనిషి ప్రేమలో బాధ తప్పదా అనిపించింది వసంతకి. స్వర్ణముఖి పట్ల వసంత హృదయం ఆర్ద్రమైపోయింది. యిన్ని సంవత్సరాల అనుబంధం తరువాత కూడా రావుగారు ఆమెకి తనని అర్పించుకోలేదు. స్వర్ణముఖికా సంగతి తెలుసు. అందుకే—ఆమె హృదయం దెబ్బ తింది. విడిపోవడంవల్ల వచ్చిన బాధేకాదది అవియోగానికీ, మాటలకీకూడ అతీతం అయిన బాధ అది.

"నాతో యీమాత్రం కూర్చుని మాట్లాడినందుకు నాకెంతో సంతోషంగా వుంది." లేస్తూ అంది వసంత.

"ఏం లాభం నీ పని విజయవంతం కాలేదు గా?" అంటూ తనూ లేచింది స్వర్ణముఖి.

"పను తను వచ్చినపని అవలేదు. సెలవు తీసుకుని క్రిందకి దిగింది వసంత. మరుక్షణం నిరాశ రాజబాబుతో టాక్సీ ఎక్కింది. ఆమె మనస్సు ఎక్కడెక్కడో తిరుగుతూంది.

"ఏమైంది వసంతగారూ," కుతూ



హాలం అణచుకోలేక అడిగాడు రాజబాబు. అతనికేసి చూస్తూ హేళనంగా నవ్వేసింది వసంత. "ఏమౌతుందనుకున్నావు రాజుబాబు కాయా? పండా? అనేగా నీ ప్రశ్న?" ఎదురు ప్రశ్నవేసి కిటికీలోంచి చూస్తూ కూర్చుంది—వసంత.

ఆశ్రమం సమీపిస్తున్న కొద్దీ ఆమె గుండె వేగంగా కొట్టుకుంటూంది రావుగారు వచ్చేలోగా సూర్యాన్ని తీసుకుని పల్లెకు వెళ్ళిపోవాలని నిశ్చయించుకుంది. ఏదిఏమైనా రాజబాబుతో ఒంటరిగా సూర్యాన్ని పంపడాని కామెకి ఇష్టంలేదు కారు ఆశ్రమంలోకి మళ్ళేదాకా మళ్ళీ ఇద్దరూ మాట్లాడుకోలేదు

వస్తూనే తిన్నగా స్వామీజీ గదిలోకి నడిచింది వసంత.

"ఏమైంది నీ రాయబారం?" ఆత్రంగా అడిగాడు.

"ఏమీకాలేదు. నే నీపూటే పల్లెకి వెడతాను. స్వామీజీ సూర్యాన్ని తీసుకు వెళ్ళిపోతాను. రావుగారొస్తే నేను వెళ్ళిపోయానని చెప్పండి." అంది

పక్కనే నిలబడ్డ రాజబాబు,

"వసంతగారూ! ఇదంతా ఎందుకొచ్చిన గొడవ? నేను రావుగారికి చెప్పెయ్యనా?" అడిగాడు.

"అవసరంలేదు రాజబాబూ, నేనే వారికి

చెప్పదలచుకున్నాను" అంది నిశ్చలంగా.

* * *

పనులన్నీ ముగించుకుని, యింక తిరిగి ప్రయాణానికి సిద్ధమై రావుగారు తప కారు ఆశ్రమంలోకి మళ్లించారు. సాయంత్రం నాలుగు దాటుతూంది. బాగా ఎండగా వున్నా... ఆశ్రమ ఆవరణంలో చల్లగానే వుంది.

కారు మెట్లముందు ఆపి, స్వామీజీ గదిలోకి ప్రవేశిస్తూ "మే ఐ కమిన్" అన్నాడు.

"రా, బాబూ, రా", అంటూ లేచి ఆహ్వానించారు స్వామీజీ.

"మేం ఇప్పుడు బయలుదేరి వెళ్లిపోతాం, స్వామీజీ, ఇక్కడ నా పనులన్నీ ముగిసేసరికి కింత టైమైంది" అన్నాడు రావుగారు కూర్చుంటూ.

స్వామీజీ ఒక్క సారి రావుగారి ముఖంకేసి సూటిగా చూశారు.

"వసంత ఉదయమే రైల్లో వెళ్లిపోయింది." అన్నారు. ఉరుములేకుండా పిడుగు పడ్డంత ఉలిక్కిపడ్డారు రావుగారు. "ఎందుకు? ఎందుకు వెళ్లిపోయింది నేనూ తనూ కలిసివెడదామని చెప్పానుకదా?" నిజంగా వెళ్లిందన్న నమ్మకంలేనట్లు అడిగారు.

"కారణాలు నాకు చెప్పలేదు... మీరు వచ్చేలోగా తాను వూరికి వెళ్ళాలనీ, అక్కడ చేయవలసిన పనులున్నాయనీ మాత్రమే చెప్పింది, మీరొస్తే యిదే చెప్పమంది" అన్నారు స్వామీజీ

"ఒకర్తే వెళ్లిందా? కూడా ఎవరేనా వున్నారా?"

"వున్నారు"

"ఎవరు సుబ్బారావు కాదు కదా?"

కాదని తలూపారు స్వామీజీ.

"రాజబాబా?" ఆత్రంగా అడిగారు.

"కాదు."

"మరెవరు? మీకు తెలియదా?"

"తెలుసు. కాని చెప్పే స్వతంత్రం నాకివ్వలేదు వసంత, నువ్వు క్షేమంగా వెళ్ళు" అన్నారు స్వామీజీ.

ఏమిటీ హఠాత్పరిణామం? ఎందుకంత త్వరగా వెళ్లిపోయింది వసంత? కూడా వున్నది ఎవరు? అనే పిచ్చి వూహాలు వెంటాడుతుండగా... రావుగారు స్వామీజీతో "సరే, నేనూ యిప్పుడే వెడుతున్నా" నంటూ వెనక్కి తిరిగి చూడకుండా కారెక్కారు. మెట్లమీద నిలబడి చూశారు స్వామీజీ. ఆవేశంలో పిచ్చెక్కినవాడిలా స్పీడుగా కారు వెనక్కితిప్పి త్రుటిలో గేటులోంచి దూసుకుపోయారు రావుగారు.

"ఈ ప్రేమికుల జీవితపరిణామం ఎలా వుంటుందో కదా!" అనుకుంటూ తన గదిలోకి మళ్లీ ప్రవేశించారు స్వామీజీ. ఆశ్రమంలో ... నెమ్మదిగా చీకటి ప్రవేశిస్తూంది. చెట్లు ఎక్కువగా ఉండటంతో మరీ త్వరగా చీకటి వాలినట్లు అయిపోయింది. అక్కడక్కడ దీపాలు వెలుగుతున్నాయి.

* * *

పట్నం పొలిమేరలు దాటగానే రావు

గారు కసిగా స్పీడెక్కించారు . . . ఆయన మనస్సుకి అంతుపట్టడంలేదు — వసంత ఎందుకలా త్వరపడి వెళ్లిపోయిందో . . . వీలైతే, తనకీ రెక్కలుంటే మరుక్షణంలో పల్లెలో వాలేవారేగాని. . .ఎంత స్పీడెక్కించినా రోడ్డు మింగలేని కారుమీద— భారంమీద చచ్చేకోపం వచ్చింది. . .

కారు పల్లెలోకి వెళ్లేసరికి—రాత్రి పనిమిదిన్నర దాటిపోయింది. కాంపౌండులో అక్కడక్కడ దీపాలు వెల్గుతున్నాయి. అంతరంగా మేడమీద వసంత గదివేసి చూశారు. గదిలో దీపం వెల్గు కన్పిస్తూంది. అప్రయత్నంగానే "అమ్మయ్య!" అనుకున్నారు.

కారు తిన్నగా పోర్టికోలో ఆపుతూ తాళంకూడా చేతిలోకి తీసుకోకుండా, హాలుదాటి రెండేసి మెట్లొక్కసారి దాటుతూ సరాసరి మేడమీదికి వెళ్లారు రావుగారు.

వసంత గదితలుపులు చేరవేసి వున్నాయి. లోపల్నుంచి మాటలు విన్పిస్తున్నాయి.

"నీకేం మతిపోయిందా? మగవాడి కిలాంటి కొన్ని సంగతులు అయిష్టంగా వుంటాయి. నువ్వుచేసిన ఈ పని ఆయన గారు సహించరు. రావుగారు మామూలు మనిషికాదు —ధనికుడు. ఏమైనా చేయ గలడు. నువ్వాతడిని పెళ్లాడాలనుకుంటు న్నావు. ఆ సంగతి మరిచిపోకు" సర స్వతమ్మ గొంతుక ఖంగున మ్రోగు తూంది.

"నా మాటను కొన్ని సంగతులు ఆడవాళ్లు తమ గుండెల్లోనే దాచేసు కోవాలి...." అన్నారు.

రావుగారు తలుపు దగ్గరే అలాగే నిలబడి పోయారు. ఆయనకా క్షణంలో ఏంచేయా లన్నది తోచలేదు. వాళ్ళు దేనిగురించి మాట్లాడుకుంటున్నారని తెలియలేదు. అలా నిలబడి వినడం అంతకంటే బాగులేదనిపించింది. "వసంతా" అని పిలుస్తూ తలుపు తోశారు.

"మీరా!" అంటూ అడుగు ముందుకు వేసింది వసంత. సరస్వతమ్మ తలవంచుకు పక్కగా నిలబడిపోయింది. "సారీ మీరు చాలా తీవ్రంగా చర్చించుకుంటున్నట్టుంది. నా ఆత్రంకొద్దీ నేను వచ్చేశాను. నాగదిలో వుంటాను." అంటూ వచ్చినట్టే వెళ్లి పోయారు. అవాక్కయి నిలబడిపోయింది వసంత.

"ఆయనకి బాగా కోపంవచ్చివుంటుంది నువ్వెళ్ళు. ముందు మాట్లాడిరా" అన్నారు సరస్వతమ్మ.

"అయినా మించిపోయిందేంలేదు. కొంచెం ఆలోచించుకో. చేజేతులా నాశనం కొని తెచ్చుకోకు" అన్నారు

"నేను స్వార్థముఖిని చూసింది ఆవిడ ఒక్కర్తెకోసమే కాదండీ— నా భవిష్యత్తు రావుగారి భవిష్యత్తుకూడ ఆలోచించే. నేను వారికంతా వివరిస్తాను. తర్వాత ఏం జరిగినా దానికి పూర్తి బాధ్యత స్వీక రించడానికి సిద్ధంగా వున్నాను. నాకే మాత్రం జంకు కూడా లేదీ విషయంలో" అంది వసంత దృఢంగా.

"నీ యిష్టం ఇంక. ఈ యింట్లో రహస్యాలు దాగవు. ముందూ వెనకగా అందరికీ తెలిసే తీరతాయి." అన్నారు గది దాటుతూ.

"పరవాలేదండీ! నేను రావుగారితో చెప్పిన మరుక్షణం-మీకంతా తెలుస్తుంది" సాగనంపింది వసంత.

ఇంత త్వరగా వచ్చేస్తారనుకోలేదు రావుగారు. ఆయన ముఖం చూడగానే గుండెలు వేగంగా కొట్టుకున్నాయి వసంతకి.

సరస్వతమ్మగారు వెళ్ళగానే మంచం మీద కూలబడి చెల్లాచెదరైన మనస్సుని దిటవుపర్చుకుంది. లేచి వెళ్లి ముఖం కడుక్కుని బట్టలు మార్చుకుంది. తలంటు కున్న జుట్టు విరపిరలాడుతోంది. చక్కగా దువ్వి వదిలిపెట్టింది. తెల్లని చీర తీసి కట్టు కుంది. ఆమె మనసు వూగిసలాడుతోంది. తాను చేయబోయే పనికి పర్యవసానం ఎలా వుంటుందోనన్న బెంగతో.

గది తలుపులు జేరవేసి నెమ్మదిగా రావుగారి గదికేసి నడిచింది.

ఆమె అడుగులు తడబడుతున్నాయి. తెలియని పిరికితనంతో గుండె వేగంగా కొట్టుకుంటూంది. ఎక్కడో పొంచి సరస్వతమ్మ తనని చూస్తూనే వుంటుందని అనుకుంది. ఆ ఆలోచనరాగానే ఆమె పెదవుల మీద సన్నని నవ్వు వెలసింది.

వేగంగా రావుగారి గదిలోకి అడుగు పెట్టి గుమ్మంలోనే నిలబడి పోయింది వసంత.

కిటికీ దగ్గర నిలబడి .. నీలంగా కాకుండా చీకట్లో నల్లగా కన్పిస్తున్న ఆకాశంకేసి చూస్తున్నారు. వారి చేతితో సిగరెట్టు పొగ గమ్మత్తుగా పాయిలాపైకి లేస్తూ కిటికీలోంచి తప్పించుకుపోతూంది. దగ్గరగా వెళ్ళి ఆయన భుజంమీద చేయి వేసింది. ఉలిక్కిపడి వెనక్కి తిరిగారు. చేతిలో సిగరెట్టు కిందపారేస్తూ "వసంతా" అంటూ రెండు చేతులలో ఆమెని బంధించారు. తనకీ ప్రపంచం అంతా యీరెండు చేతుల మధ్య యిమిడి వుందనిపించింది వసంతకి. తన చేతులెత్తి ఆయన మెడ చుట్టూ పెనవేసింది.

"వసంతా! వసంతా!" అనడం మినహా యింకోమాట రాలేదు రావుగారి నోట. ఆ బిగికౌగిలిలో రెండు హృదయాలు శ్రుతి తప్పి దడదడ కొట్టుకుంటున్నాయి. ఆవేశం కట్టలు తెంచుకుని రావుగారి చేతులు వసంత జుట్టుతో ఆడుకుంటున్నాయి. వసంత సన్నని గోళ్లు రావుగారి మెడమీద నొక్కుతున్నాయి.

"నువ్వు దూరంగా వున్న ప్రతిక్షణం తిరిగి జీవించాలనిపిస్తూంది నాకు వసంతా! అంతకుమించెప్పుడింకో కోరిక లేదు." అంటూ వసంత ముఖంలోకి చూశారు వసంత కళ్లు స్వచ్ఛంగా మెరుస్తున్నాయి. ఆమెకు తన ప్రేమలో అపనమ్మకంలేదు

"నీ కళ్ళలా మాట్లాడగల కళ్ళు నేనెక్కడా చూడలేదు వసంతా. ఒక్క చూపు చాలు-కోటి మాటలు చెప్తుంది" అంటూ అర్చిపప్పల్లా వున్న ఆమె కనురెప్పలమీద గాఢంగా చుంబించారు.

"ఈ రాత్రింతా యిలాగే వుండిపోదాం — రేపింక బాధ్యతలు మనకి ఏకాంతం ప్రసాదించవు. ఇంక అమ్మ పెళ్ళి హడావిడిలో మన ప్రేమ హడావిడి గుర్తించదు. అవునా?" అంటూ మళ్ళీ వసంతని దగ్గరకి తీసుకుని గుండెలకి హత్తుకున్నారు.

"నీ ప్రశాంతమయిన తత్వం నాకు ఈర్ష్య కల్గిస్తోంది వసంతా. నా గుండెలు చూడు ఎలా కొట్టుకుంటున్నాయో నా చేతుల్లో నీ అంత ఆనందించగల స్త్రీ మరొకతె వుండదు. నా అంత అదృష్టవంతుడు మరొకరు వుండరు వసంతా" అన్నారు చిందరవందరై నల్లని మేఘంలా కప్పుకున్న వసంత జుట్టులో ముఖం

అమ్ముకుంటూ.

"నాకు తెలుసు," అంది వసంత— వినీవినబడనంత నెమ్మదిగా. ఆమెకు కోరిక తెలియదు. కాని అతని కౌగిట ఆమె హృదయం పురి విప్పింది. అతని చేయి తాకినా, ఆమె శరీరం గగుర్పొడుస్తూంది. నాలో యింత కోర్కె దాగి వుందా అని ఆశ్చర్యపడింది వసంత. "మీరెక్కడ? నేనెక్కడ? అయినా మనిద్దరం కలుసుకోవాలని వున్నట్టుంది— కలుసుకున్నాం. ఆశ్చర్యంగా లేదూ?" అంది చెరిగిన రావుగారి క్రాపు సవరిస్తూ.

'నా కెన్ని జన్మలనుంచో మీరు తెలిసినట్టే వుంది."

'నిజమే. నేనూ అలాగే అనుకున్నాను. ప్రతీ జన్మ ఒక్కడే నాకు వసంతా నీ మీద కోర్కె ఎన్నో జన్మలదిగా తోస్తూంది నాకు. నా పసివాళ్ళు నీ కడుపున పడతారు" ముద్దుగా ఆమె నడుం నిమురుతూ అన్నారు రావుగారు "నాకో కొడుకుని యిస్తావు కదూ?" అడిగారు

గది నిశ్శబ్దంలో మునిగి వుంది. దీపం కూడా లేదు. అవతలి వెల్గు కొంచెంగా గదిలో ప్రసరించింది. చీకటి వెల్గుల మధ్య వసంతకి రావుగారి ముఖం వింత కోర్కెతో వెల్గుతూన్నట్టు కనిపించింది.

"అవును వసంతా. మనకి అమ్మాయిలున్నారు. నాకో కొడుకు కావాలి. అదే నా హృదయంలో నిండిన కోర్కె " అన్నారు వసంతని చూస్తూ.

ఆ మాట వినగానే ఊపిరాగినట్టయింది వసంతకి. ఆమె కంఠ స్వరంలో ఒణుకులేదు. మాటలో తొందరలేదు. ఆమె మాట్లాడుతున్నట్టు ఆమెకే తెలియదు. "మీకో కొడుకు వున్నాడండీ, మీకు ఇప్పుడే ఓ కొడుకు వున్నాడు" అంది ఉరమని పిడుగు పక్కనే పడ్డట్టు అదిరిపడ్డారు రావుగారు.


'ఏమిటి వసంతా నువ్వనేది? నా కేది కొడుకు? నా వూహల్లో ఎన్నో రకాలుగా వున్నాడు. కాని నిజంగా నువ్వు దయ తలిస్తే నా కోర్కె తీరుతుంది' అన్నారు.

"లేదు. మీ కొడుకుని నేను చూశాను" అంది వసంత తొణకకుండా.

"వసంతా! స్టాపిట్. ఏమిటి నువ్వనేది?" వసంత భుజాలు పట్టుకు వూపేస్తూ అడిగారు, కాదు అరిచారు రావుగారు.

భుజాలమీదనుంచి రావుగారి చేతులు తొలగిస్తూ "నే చెప్పేది కొంచెం ఆలకించండి" అంది నెమ్మదిగా.

"నువ్వేం చెప్పినా వింటాను వసంతా. కాని యిదేమిటి? నువ్వు చాలా సీరియస్గా అయిపోయావు. నాకు, నాకు కొడుకున్నాడంటున్నావు. చూశానంటున్నావు ఎక్కడ? ఎలా? యిది అసంభవం?" అన్నారు ఆవేశపడిపోతూ



'నా మీద కోపం తెచ్చుకోనని ముందు ప్రామిస్ చెయ్యండి," అంటూ అమాయికంగా చేయి చాపింది వసంత.

"నా కెందుకు కోపం?" అంటూ చేతిలో చెయ్యివేసి వసంత చేయి అలాగే పట్టుకున్నారు.

"నేను స్వర్ణముఖిని వెళ్ళి చూశాను" అంది గంభీరంగా.

"అందుకేనా? నేను వచ్చేలోగానే ఒయలుదేరివచ్చేశావు నిన్ను చూస్తే నాకు ఆశ్చర్యంగా వుంది వసంతా! స్వర్ణముఖి ఎవరో నీకు తెలుసు. అవునా?"

"తెలుసు మీరే చెప్పారు కదా?"

"మీ రిద్దరూ అసలు కలుసుకోకూడదని యిద్దరాడువాళ్ళు కదా అసలు నీ మనసులో ఏదో వుంది. ముందది చెప్పు వసంతా. రా, కూర్చో" అంటూ సోఫా దగ్గరికి నడిపించారు వసంతని కూర్చోపెట్టి లైటు వేసి వచ్చారు సిగరెట్టు ఒకటి తీసి పెట్టెమీద కొడుతూ కూర్చున్నారు ఇక చెప్పమన్నట్టు.

వసంత వళ్లో చేతులు కంటికి కనపడకుండా ఒణుకుతున్నాయి. పెదవులు తడారిపోతూన్నట్టు పదే పదే నాలుకతో తడుపుకుంటూంది

"చెప్పు వసంతా. వెళ్ళే ముందు నాతో ఒక్క మాటైనా ఎందుకు చెప్పలేదు నీ మనసులో ఏదైనా సంకోచం వుంటే

ఎందుకు చెప్పలేదు? నాతో ఏదైనా చర్చించవచ్చు. ఏదైనా చెప్పవచ్చునే - అంత స్వేచ్ఛ యిచ్చాను నీకు. నీ దగ్గర నేనేం దాచకుండా చెప్పలేదా వసంతా?' "నువ్వామెని వెళ్ళి చూడవలసిన అవసరం ఏమొచ్చింది? ఎందుకు వెళ్లావు?" రావు గారి కంఠస్వరం మృదువుగా వున్నా గంభీరంగా వుంది.

వసంత ఓ క్షణం ఆలోచించింది. కొద్ది మాటలతో తను మోస్తున్న భారాన్ని చెప్పడం ఏమంత తేలిక కాదు. ఈ దిక్కులేని పిల్లవాడి భవిష్యత్తు తన భుజాలమీద వేసుకుంది. రావుగారు సిగరెట్టు కేసి చూస్తూ వసంత మాట్లాడం కోసమే అన్నట్టు ఎదురు చూస్తున్నారు. వసంతకా క్షణంలో అన్నిటినీ తోసిరాజని ఓసారి వారిని కౌగిలించుకుని నుదుటిమీది ఆ చికాకు చిహ్నాలు తన పెదిమలతో తుడచి వేయాలన్నంత కోర్కె కలిగింది కాని—యీ క్షణం తమ యిద్దరి జీవితాలలో ఎంత ప్రముఖమయినదో గ్రహించ కల్గిన వసంత తన బాధ్యతని తోసిరాజన లేకపోయింది.

"పూరాయి గుడిసెలో పెరిగే కుర్రాడు స్వర్ణముఖి కొడుకు, మీ కొడుకు. మీ యిద్దరి రక్తం పంచుకు పుట్టిన పసివాడు! మసిపాతలో చుట్టి పారేసిన మాణిక్యంలా బ్రతుకుతున్న వాడు మీకు కొడుకండీ, మీ కొడుకు. వాడి దురవస్థ నా గుండెలు కదిలించి వేసింది. స్వర్ణముఖిని ఒప్పించ కలనని వెళ్ళాను. ఆమె పిల్లవాడిని తీసుకుంటుందనీ వాడి జీవితం మెరుగు అవుతుందనీ ఆశతో వెళ్ళాను. తల్లి కయినా ఆ మాత్రం హృదయం వుండదా అనుకుని వెళ్ళాను. వాడు అనాధగా బ్రతుకుతున్నాడు. వాడికి తల్లిప్రేమ, రక్షణ కావాలి. ఆమె వాటినివ్వకలదని వెళ్లానండీ. వాడినలా వదిలేయడం దారుణం. అక్కడ వాడు దెబ్బలు తింటూ, సగం చచ్చి బ్రతుకుతూ - వాళ్ళలో కలిసిపోలేక ఎక్కడా దిక్కులేక ... పడి వుండడం బాధ అనిపించి వెళ్లాను. అంతేనండీ, నేను తెగించి స్వర్ణముఖిని చూడ్డానికిందుకే వెళ్లాను. వాడిని చూస్తే నాగుండె తరుక్కుపోయి వెళ్ళాను రావుగారూ!" బాధగా అంది వసంత,

ఓ క్షణం భయంకరమైన నిశ్శబ్దం ఆ గదిలో తాండవించింది.

"మరి స్వర్ణముఖి."

"ఒప్పుకోలేదు. వాడితో తనకేం సంబంధం లేదంది. పుట్టగానే పోయాడను కున్నానంది. వాడామెకి భారం అంది నేనామెని కదలించలేకపోయాను. నేను ఓడిపోయాను." రావుగారి ముఖంలోకి చూస్తూ అంది వసంత.

చాలాసేపు మౌనంగా వూరుకుని చివరికి వసంతకేసి చూస్తూ "ఈ పిల్లవాడితో నీకేమిటి సంబంధం?" అడిగారు.

"ఏమిటా సంబంధం? ఒక పసివాడి దురదృష్టంతో మీకూ, నాకూ, స్వర్ణముఖికీ కూడా వుంది సంబంధం. అటువంటి దీనాతి దీనమైన స్థితిలో పడి మగ్గిపోతున్న వాడిని చూస్తే ఆడదాని హృదయం ఏమవుతుందో వూహించలేరా? ప్రేమలేక జాలిలేక దరిద్రంలో మగ్గిపోతూ అందరిచేతా దెబ్బలు తింటూ చీదరించబడుతున్న దిక్కులేని వాడిని చూసి ఏ ఆడదాని గుండె తరుక్కుపోదండీ." ఆగింది వసంత.

రావుగారేం అనలేపోవడంతో మళ్ళీ అందుకుంది ఆమె. కంఠ స్వరంలోనే ఆమె పరితాపం ప్రతిబింబిస్తూంది.

"ఈ కుర్రాడికేం హక్కులు లేవు. అంతస్తులేదు. పుట్టుకలేదు. పెంపకం గౌరవంలేదు. వాడున్నచోట వాడు పైవాడు. వాడక్కడివాడు ఎప్పటికీ కాలేడు. కాని .. కాని వాడు మీ కొడుకు. మీ సుందిలాగ, మీ శాంతిలాగా వాడు మీ వాడు" అంది

రావుగారి ముఖం గంభీరమైంది.

"వాడు నా పిల్లాడంటే వాడెలా అవుతాడు?" కోపంగా అన్నారు

"కాదనవచ్చు. కాని అదే నిజం. మీరు కాదనలేని నగ్నసత్యం" ఆవేశంగా అంది వసంత.

ఇద్దరూ ఒకరికేసి ఒకరు తీక్షణంగా చూస్తూ నిలబడి పోయారో క్షణం. మరుక్షణం రావుగారు వసంతని దగ్గరికి తీసుకుంటూ "వసం యిలా దెబ్బలాడుకుంటున్నాం ఏమిటి వసంతా! ఇదంతా సీపిచ్చి. నీ భయం ఏమిటి చెప్పు. ఈ కుర్రాడు మనిద్దరి మధ్య అడ్డు వస్తున్నాడా? అసలు వాడున్నట్టు కూడా యిప్పటిదాకా నాకు తెలియదు. స్వర్ణముఖి చెప్పలేదు ..." ఏం చెప్పాలో తెలియక తికమకపడి ఆగారు రావుగారు.

"పోనీ వన్నేం చెయ్యమంటావో చెప్పు? ఏదైనా శరణాలయంలో పెట్టమంటావా?"

"మనమే పెంచుకోకూడదా!" ఆశగా అడిగింది.

"వసంతా! నీకేమైనా మతిపోయిందా? వాడెవరి కడుపున పుట్టాడు? వసంతా! నీకు జాలిగుండె వుంది. నకది ఎంతో ప్రీతిపాత్రమే. కాని ఈ సంఘంలో కొన్ని నైతిక సూత్రాలుంటాయి. వాటికి మనం కట్టుబడక తప్పదు నా విధులు నా కుటుంబం బంధాలు, మనకు కలుగబోయే సంతానం సంపదలు .. ప్రకృతికి విరుద్ధంగా ఆలోచించమంటున్నావు నువ్వు!"

"ప్రకృతి ఫలించేకదా వాడు పుట్టినది?"

"నీ పిల్లాడే అయినంత వాదిస్తున్నావు వసంతా. వాడు నీ పిల్లవాడు కాదు—"

"కాదు! వాడు నా వాడు కాదు. మీ వాడు కాదు. అందరిదీ వాడూను. కాని.

వాడిని రక్షించవలసిన విధి ఏర్పడింది నా కొక్కడికే."

"రక్షించాలా? దేన్నుంచి? ఎవరి నుంచి?"

"కక్ష కట్టిన యీ శత్రుకూటంనుంచండీ. దయ జాలి ప్రేమ ఎరుగని పసితనంనుంచి. వాడికెంతో గర్వం వుంది. గాంభీర్యం వుంది. వాడు అచ్చం మీలా తయారవుతాడు. వాడు నా కేసి చూసిన చూపు ఏ ఆడదీ మరచిపోలేదు. మాట తెలియని మూగ వేదన, అభ్యర్థన నిండి వున్నాయి ఆ కళ్ళల్లో. నేను తప్పించుకు పారిపోలేను. మనిద్దరం కలిస్తే వాడికి కొత్త జీవితం ప్రసాదించవచ్చు. కాని ఏం లాభం? మీకు పరువు ముఖ్యం. ప్రతిష్ఠ ముఖ్యం. వంశం ముఖ్యం. వాడికీ యింట్లో స్థలం యివ్వండి. వాడికింత రక్షణ యిద్దాం. మన పిల్లలతోపాటు ప్రేమ పంచుదాం. అవండీ వాడికి కావలసినవి. వాడి అవసరాలు అవే" వసంత గొంతు దుఃఖంతో బాధతో పూడుకుపోయింది.

ఒక్క అంగలో రావుగారామె దగ్గిరికి వచ్చి "వసంతా" అంటూ గట్టిగా కౌగలించుకున్నారు. మూసి వున్న ఆమె కళ్ళ వెంట కన్నీరు పల్చటి చెంపలమీద నుంచి జారుతోంది. "వసంతా! వసంతా" అంటూ పెదవులమీద కళ్ళమీద, చెంపలమీద ముద్దులవర్షం కురిపించారు రావుగారు.

"వసంతా! నేను పెళ్ళి చేసుకోవడం అంటే నీకు అర్థం కావడంలేదు. మనిద్దరం ప్రేమించుకుంటున్నాం, పెళ్లి చేసుకుంటున్నాం. నేను ధనికుడిని. భూస్వామందుని. సంఘంలో పలుకుబడి కల వాడిని. నాకున్న సర్వస్వం నీ కాళ్ళ ముందు పెట్టగలను నా గుండెలు ఒరసి ప్రవహిస్తున్న ప్రేమతో నిన్ను ముంచెత్తగలను వసంతా!" మంద్ర గంభీరంగా, ఆవేశంతో నిండి వుంది రావుగారి కంఠస్వరం.

"మీరు చాలా న్యాయం తెలిసిన వారు. మీది దయతో నిండిన హృదయం. మీలో మానవత్వం మూర్తీభవించి వుంది. మీ రైతులు మిమ్మల్ని ఆదరిస్తారు వెంకన్న తాత గుడిసెలో అతని ఆత్మశాంతికి ఎంతో చేయూత నివ్వడం చూసి నా హృదయమంతా నిండిపోయారు, అదే దయ, జాలి యీ బిడ్డపట్లకూడా చూపండి రావుగారూ. నేనింతకంటే యింకేం కోరను"

"వసంతా! ఈ విషయంలో నాకూ నీకూ భేదం తప్పదు. దీని మూలంగా మనం విడిపోవలసి వచ్చేలా చెయ్యకు నేను భరించలేను."

"నిజమే ఇది అగాధాన్నే సృష్టించ కల్గినంత భేదాభిప్రాయం. కాని నేను తప్పు చేస్తున్నానని నా అంతరాత్మ అనడం లేదు...."

వసంతని తన చేతుల్లోకి తీసుకో బోయారు రావుగారు. కాని వసంతకి తెలుసు వారి స్పర్శలో తను మైమరచిపోతానని అందుకే కొంచెం దూరం జరిగింది.

ఆశ్చర్యంగా, బాధగా ఆమెకేసి చూశారు రావుగారు. "ఈ గొడవ ఎందుకు తెచ్చావు వసంతా! నేను చేయలేనిదిదొక్కటే...."

"నేను అశక్తురాలను. నన్ను క్షమించండి." అంటూ లేచి నిలబడింది వసంత.

రావుగారి కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి. "దీనికంతకీ కారణం స్వర్ణముఖి. డామిట్ నాతో ఎందుకు అబద్ధం ఆడింది? పిల్లవాడు పుట్టగానే పోయాడని ఎందుకు చెప్పింది? ఐ విల్ కిల్ హెర్ ఫర్ దిస్'' అంటూ ఒక్క ఉదుటున లేచారు. డ్రాయరు లాగి చిన్న రివాల్వర్ జేబులో వేసుకుని వసంతకేసి చూడనైనా చూడకుండా గదిలోంచి దూసుకుపోయాడు.

"రావుగారూ! ప్లీజ్'' అంటూ వసంత పిలిచిన పిలుపు వినకుండా మూసుకుపోయిన తలుపుల వెనకగా గదిలోనే వుండిపోయింది

(సశేషం)

ముద్రారాక్షసం

1) ఇచ్చటంతా క్షా(క్షే)మం

2) 'పరంధామయ్య - బొడుంకాయ'' కథానికరచయిత యుతకపి (ని) కోతుల ఆంజనేయశాస్త్రి

3) ప్రజానాయకుడు పాపారావు వీర్య (ర) మరణం చెందారు.

4) కండ (కొండ) ను డీకొని బస్సు బోల్తా.

5) 'జగమే మాయ పచ్చి (త్రి)కా సంపాదకురాలు శ్రీమతి జగన్మిథ్య నేడు విజయ (వా) డ వచ్చారు.

6) నా (ఆ) కాశరా (వా) ణి కార్యక్రమాలపై విమర్శ

7) చె (చి) త్తశుద్ధితో పనిచేయాలని మంత్రి విజ్ఞప్తి

8) ప్రభుత్వం తగల (గల) పెట్టిన పథకం

—రాంపల్లి త్రిమూర్తులు (పాలకొల్లు)



కుటుంబనియంత్రణకు శత్రువు

అవునుమరి! ఇప్పుడైతే మిసెస్ వాజ్‌లెట్ అనే ఆమెకు యీ బిరుదే లభించి వుండేది! అది 1816-72 కాలంలో గానే జరిగిపోయింది. లేకపోతే ఏవిటండీ ఎంతటి గర్భ తుడు ప్రసాదికైనా మాత్రం ఏకంగా 69 మంది పిల్లల్ని కనేయడమే! రష్యాకి చెందిన యీమె మొత్తం 27 సార్లు గర్భం దాల్చింది. 16సార్లు కవలలు 7సార్లు ముగ్గురి చొప్పునా 4 సార్లు నలుగురి చొప్పునా జన్మించారీమెకు.

పోతే మిసెస్ రూత్ అలైస్ కిస్టర్ అనే ఆవిడ ఎక్కువ వయసులో పిల్లల్ని కన్న 'రికార్డు' కలిగివుంది. ఈమెకు 57 సంవత్సరాల 129 రోజుల వయసులో ఓ ఆడపిల్ల జన్మించిందట! ఇది 1956 అక్టోబరు 18న జరిగింది.

ఒకేసారి ఎక్కువమంది పిల్లలు.

మీరు నమ్మలేకపోయినా ఇది నిజం. ఒకేసారి పదిమందిని కన్న ఘనత శ్రీమతి మారియా అల్వెస్ లోపెజ్ డిసౌజా (ఇదంతా ఆమె పేరేనట! ఘనత ఇదీ చిత్రంగానే ఉంటుంది, అనే యువతికి దక్కింది 1967 మార్చి పదో తేదీన ఈ నమ్మలేని ప్రసవం జరిగింది. అయితే పాపం పిల్లలూ అందరు 14 గంటలలోనే చనిపోయారట. ఇది మెక్సికోలో జరిగింది.


గోళ్ళశ్రీ: పొడుగాటి గోళ్ళు పెంచిన ఘనత, చైనాకు చెందిన ఒక ప్రీస్ట్‌కి చెందుతుంది. 27 సంవత్సరాలు అతిజాగ్రత్తగా పెంచిన యీయన వ్రేలిగోళ్లు 22 అంగుళాలపైగానే ఉండేవట!

జుట్టుశ్రీ: భారతదేశానికి చెందిన స్వామి పాండరసన్నిధి అనే ఆయనకు జుట్టు 26 అడుగులవరకూ పెంచారట!

గడ్డంశ్రీ: పొడువాటి గడ్డంగలవ్యక్తిగా నార్వేకి చెందిన హాన్స్ లాంగ్‌సెత్ అనే ఆయనను చెప్పుకోవచ్చు. ఆయన గడ్డం, 1927 లో ఆయన మరణ సమయంలో 17½ అడుగుల పొడవుండేదట.

మీసాలశ్రీ: భారతదేశానికి చెందిన మసూరియా దిన్ అనే ఉత్తరప్రదేశ్ వాసి పొడవు మీసాల వ్యక్తిగా వాసికెక్కారు. ఆయన మీసాలు 102 అంగుళాల పొడవుంటాయట! పదమూడు సంవత్సరాల "కృషి" ఫలితం ఇది!

—"గోపీకృష్ణ"



డియర్! మళ్ళీ కలుస్తా

డియర్,

నన్ను మధుర స్వప్నాల సీమలో ఓలలాడించిన నిన్ను ఒదులుకోవడం అసంభవమని నాకు తెలుసు. నీ సన్నిధిలో ఈ విశ్వజగత్తును అవలీలగా మరిచి నీ సాన్నిధ్యంలో అమర సుఖాలు అనుభవించి, నేడు "నేను పెద్దలమాట కాదనలేను" అన్న వెధవ సూక్తితో నిన్ను దూరం చేసుకోడం మహా పాపం! కష్టాల్లో నన్ను నవ్వించావు! నా కన్నీళ్ళు తుడిచి నన్ను గాఢంగా చుంబించి నన్ను సంతోషపరిచెడి నీ స్నేహం వీడడం సాధ్యమా! స్వార్థరహితంగా నన్నుచేం నిత్యం నీకు నీవు నాకర్పించుకుని, నా బాధలని నానుండి దూరంగానెట్టి నన్ను సుఖశాంతులలో ముంచి తేల్చిన


కె. వి. యస్. డి. ప్రసాద్ & స్ప్రిపెసిసన్

నీ స్నేహం విడిచిపెట్టడం తప్పనిసరి అనడం నా హృదయానికొక మాయనిగాయం.

నీవు చలం పుస్తకాలలో స్త్రీ లాంటి దానవు: అపూర్వమైన అందాలరాశివి త్రిజగన్మోహనాకారివి: బంగారు ఛాయలో అన్ని అందాలూ సమకూర్చుకుని నిత్యం శ్వేతవస్త్రాలను ధరించి కన్నులకు పర్వంగా నిత్యనూతనంగా కనిపించే నీ అందం అసమానమైనది. బ్రహ్మ మరిచి నిన్ను భువికంపెను, లేకున్న సౌందర్యం లోగాని సుఖాన్ని పంచియిచ్చుటలోగాని నిన్ను మించిన వారెవరు? అత్యద్భుతమైన అందంనీది: వర్ణించడానికి అలవికాని సౌందర్యం నీసొంతం: హిమగిరి శిఖరంపై ఆనందంగా తేలియాడుతూ విహరించే గంధర్వకన్య నీముందు వెలవెలబోవును. నీముఖారవిందంలోగల కళాకాంతులను, తేజోవిస్ఫులను చూచి చందమామ మబ్బుల చాటుకు తొలుగును ఇప్పసలు అందగత్తెననుగర్వంతో నీలిమాకసాన విహరిసూ భూలోకంలో అసమాన సౌందర్యంతో వెలిగి విరాజిల్లుతున్న నిన్ను గాంచి ఆశ్చర్యపడి, సూయచెంది, భయపడి, ఇంద్రభగవానుడు నిన్ను చూడకుండా వుండేందుకు తగుజాగ్రత్తలు తీసుకుంవారు లేకున్నవారికి స్థానభ్రష్టం తప్పదుకదా: అటువంటి నిన్ను విడిచి నేను బ్రతుకగలనా?

ఆనాడు వెండివెన్నెలమధ్య నిండుపున్నమిలో బంగారు తీగెలా మెరిసిపోతున్న నిన్ను చూశాను. నీవు తెల్లని చీరలో అప్సరసలనుమరిపించే దేవకన్యలా వున్నావు. ఈ అసమాన సౌందర్యరాశి చేయిపుచ్చుకుని ఈ చల్లని వెన్నెలలో విహరించేభాగ్యం నాకెప్పుడైనా కలుగుతుందా? అందుకు నేనర్హుడనేనా అని చాలాకాలం ఆలోచించాను. 'ప్రయత్నం మానవసహజం: ఫలితం అదృష్టంపై ఆధారపడివుంటుంది' అని తలచి నీకు చేరువగావచ్చాను నీవైపు చూడటానికే భయపడ్డాను తృణీకరిస్తే నాకు మిగిలిన బ్రతుకుపై ఆశపోతుందని వలకించడానికే వెనుకాడాను అకస్మాత్తుగా నువ్వు నాపై పుచూశావు అతి నిశితమైన చూపది

"ఎవరీయువకుడు? నా స్నేహాన్ని కోరుతున్నాడు" అని మెత్తగా మందలించే చూపది అయితే అందులో తృణీకారభావంలేదని తృప్తిపొందాను. కొంతకాలం పోయాక ప్రయత్నిద్దామని వూరుకున్నాను కాని మనసంగీకరించలేదు మర్నాడు వచ్చి వచ్చాను, నిన్ను నా స్నేహితుడు గోపాలంతో చూశాను అసూయతో కుమిలిపోయాను నీస్నేహాన్ని వాడే పొందాడని— ఇంతలో వాడు నన్ను చూశాడు ముందు గాభరాపడ్డాను నేను నీ పరిచయం స్వీకరించడానికి సంకోచించినా తరువాత ధైర్యంగా 'గ్లాడ్ టు మీట్ యూ" అని చెయ్యి చాపాను సంకోచించకుండా నా



చేతిలో కొచ్చావు. ఆనందంలో నాకు ఊపిరాడలేదు. విపరీతంగా దగ్గొచ్చింది. గోపాలం సముదాయించాడు. ఆనాడు ఆది వారం! పున్నమి! ఎంతమంచిరోజు! ఆ తరువాత మళ్ళీ ఎప్పుడూ నిన్ను గోపాలం తోటి చూడలేదు. నిత్యం నువ్వు నాతో వుండడం వాడు గమనించాడు

ఓరోజు వాడు నన్ను పిలిచి "పరిచ యాలు పరిచయాలుగానే వుండాలిగాని ప్రాణాంతకం కాకూడదు" అని అన్నాడు

నాకు విపరీతంగా నవ్వొచ్చింది నవ్వుతోపాటు దగ్గొచ్చింది

"చూడు గోపాలం ఆమె సౌందర్య ఆరాధనలో నా ప్రాణాలుపోయినా నాకానం దమే" అన్నాను.

జ్యోతి

"సరే అది నీకు ఆనందంకావచ్చు, కాని మొదట పరిచయం కలిగించింది నేను అందువల్ల నీ నాశనానికి నేను కారకుణ్ణి అవుతానేమో అని బాధపడ్తున్నాను. అని అన్నాడు.

నాకు కొత్త చిరాకుకూడావేసింది వాడి మాటలు వింటుంటే. అయినా స్నేహి తుడుకదా అని "సరేలేరా! ఆవిడను కల వడం పూర్తిగా మానేస్తాను" అని అన్నాను.

దాన్తో ఆ అమాయకుడు (నిజమని నమ్మేసి)చాటంత ముఖంచేసుకుని "ఆమెను పూర్తిగా మర్చిపొమ్మన్నుగాని కొంచెం తగ్గించమంటున్నాను నువ్వు బాగువడితే సంతోషించేవాళ్ళల్లో నేను ప్రథముడిని"

ఆవి హితవు బోధించి మరీ వెళ్ళాడు.

వాడి అమాయకత్వానికి నవ్వుకున్నాను.

మన స్నేహం నిత్యం పచ్చగా పెరిగే వరిపైరులా పెరిగింది. చూసినవాళ్ళందరూ అసూయపడ్డారు. ఓనాడు, అంటే ఆనాటికి మనస్నేహం వయస్సు సంవత్సరం దాటిందనుకుంటాను. ఆరోజు నిన్ను బీచ్‌లో కలిసాను. చంద్రుడు ఎందువల్లనో రోజూకన్నా దేదీప్యమానంగా వెలిగిపోతున్నాడు. అతని వెన్నెల కిరణాలు కెరటాలకు వెండిపూతలు పూస్తున్నాయి. ఆకిరణాల మెత్తని తాకిడికి కాబోలు కెరటాలు ఉవ్వెత్తున లేచిపడుతున్నాయి. గాలి మెత్తగా మత్తుగా, వీస్తుంది. నీవు నాకు చాలా దగ్గిరగా కూర్చున్నావు. చలి వల్ల కాబోలు కాదు ప్రేమవల్లే! కదూ! నీకళ్ళలోకి గుచ్చిచూశాను మత్తుగావుంది మనోనేత్రం! నీచూపులో మదనుని ప్రభావంవల్ల కాబోలు ఎర్రని చారలు ఏర్పడ్డాయి. నీవూపిరి నా ముఖానికి వెచ్చగా తగలసాగింది. చలించిపోయాను ఏనాడూ విన్నంతగా చూడలేదేమో! చూస్తున్నకొద్దీ నీలో ఏవో కొత్తఅందాలు కన్పించసాగాయి. ఇక ఆగలేక గాఢంగా హత్తుకుని మనసార చుంబించాను. ప్రపంచాన్నే మరిచిపోయి ఆనందాబ్ధిలో తేలియాడుతున్నాం. ఇంతలో!! ఇంతలో!!

విధి! . అమృత భాండంలో విషం చిలికింది.


చల్లని పిల్లగాలి ప్రచండప్రభంజనంగా మారింది.

నిర్మలమైన సరోవరంలో బండరాయి పడి ఆ సరోవరాన్ని అల్లకల్లోలంచేసింది.

మన ఆనందానికి అంతరాయం కలిగింది!!!

సహించలేక పోయాను. కానీ భయపడక తప్పింది కాదు. కాలపాశాన్ని మెడకి తగిలించి నిర్దాక్షిణ్యంగా లాక్కుపోయే యముడిలా, ముద్దులొలికే మేకపిల్లను, దాని తలను ఒకే ఒక వేటుతో వేరుచేసే కసాయివాడిలా మా పెదనాన్న కన్పించాడు. ఎంతసేపటినుండి మనల్ని చూస్తున్నాడో తెలియదు కానీ కళ్లల్లోంచినిప్పులు కురుస్తున్నాడు. ఆయనంటే మా కుటుంబంలో అందరికీ భయమే. అయనెప్పుడూ తప్పుచేసి వుండడు. తప్పు చేసిన వాళ్ళను నిర్దాక్షిణ్యంగా నేలవేసి కాలరాచేస్తాడు. బాగా డబ్బున్నవాడు బాగా పలుకుబడిగలవాడు. మా నాయన పోయిన తర్వాత నన్ను చాకగొట్టి B A. Ist Classలో పాసు చేయించిన వాడు ఎదురుగా నిలబడి నిప్పులు కురుస్తున్నాడు. తప్పించుకోడానికి మార్గంలేక ఎదురుగా మృత్యు రూపంలో నెమ్మదిగా దరిచేరుతున్న బెబ్బులిని చూసి వణికిపోతున్న లేడిపిల్లలా వణికిపోయాను తుఫానుకి వణికిపోయే అరిటాకులా చలించిపోయాను. నిన్నలా యిసకలోనే వదిలి వినమ్రుడనై చేతులు కట్టుకుని నిలబడ్డాను వినకూడని, వినలేని పదాఘాతాలన్నీ తలవంచుకుని విన్నాను.

జ్యోతి



"పద యింటికి" సముద్రం లేచి పడిందాయన గర్జనకి. యిక నా సంగత తక్కు ఆశ్చర్యమేమిటంటే ఆయన నిన్ను వల్లెత్తుమాటనలేదు. కాని నీ ముఖంవంక ఎంతసహ్యంగా చూశాడాయన! అబ్బ. ఇప్పటికీ మరువలేను, దీనంగా, నిస్సహాయంగా నీ ముఖంవంక చూశాను. ఆశ్చర్యపోయాను నీ ధైర్యానికి! ఎంత ధైర్యం యిచ్చాడు నీకు భగవంతుడు. ఆయన కోపానికి ఏ మాత్రం చలించకుండా కనీసం లేచి నిలబడకుండా, ఇంకో మాట మాటాడితే కాల్చేస్తానన్నంత ఎర్రగా ఆయనవైపు చూస్తున్న చూపుకి అదిరిపోయాను. నీ ధైర్యానికీ, మనోస్థయిర్యానికీ మనసులోనే జోహార్లర్పించాను. నిన్ను వంటరిగా విడిచి వెళ్తున్నందుకు ఎంతగానో కుమిలిపోయాను. పిల్లను వీడి కసాయి వెనకాల వెళ్ళే తల్లి మేకలా ఆయనవెంట నేను వెళ్లాను.

ఆ రోజు రాత్రి ఇంట్లో రౌండ్ టేబిల్ కాన్ఫెరెన్స్. శిఖరాగ్ర చర్చలు! మా పెదనాన్న దుమ్ము దులిపేశాడు ఇహ మరి అటు ఇంగ్లీషులోకాని, యిటు తెలుగులోకాని ఒక్క తిట్టు మిగలకుండా తిట్టాడు. తిట్టిన తిట్టు తిట్టకుండా గంటన్నర తిట్టాడంటే మరి లెక్కేసుకో!

ఇహ మా అమ్మ! ఏమీ తిట్టలేదు. నన్ను లోపలికి తీసుకెళ్లి అవమానంతో కృంగిపోతున్న నన్ను ఓదార్చి అన్నం బలవంతంగా తినిపించి కళ్ళ నీళ్ళమధ్య హితబోధ చేసింది.

"చూడు నాయనా! చిన్నవాడివి కాదు చెప్పడానికి. మంచి చెడ్డలు నువ్వే విజ్ఞించుకోవాలి: అంత పెద్దాయన ఎందు

కంత ఆవేశబడ్డాడో కాస్త ఆలోచించు!"

"తిన్నది అరక్క" నోటి చివరిదాకా వచ్చింది. ఆపుకున్నాను.

"నా చినతమ్ముడు దీన్ని మరిగే క్షయతో మరణించిన విషయం నీకు తెలుసును కదా. నాకున్న ఆశల్లా నీ వొక్కడివే! నువ్వుకూడా యిలా పాడయిపోతే నే నిక బ్రతకడంలో నా కర్థం కన్పించటంలేదు" అని కొంగు నోట్లో కుక్కుకుంది.

"వూరుకోమ్మా! మరెప్పుడూ ఈ తప్పు చేయనులే!" అని ఆవిడ తృప్తి కోసం అనేశాను. నిన్ను కలవాలని మన సారాటపడసాగింది. ఇహ వుండలేక పోయాను. వెంటనే బయలుదేరాను మా పెద్దపులి ద్వారం దగ్గరే కాపుంటని నాకేం తెలుసు.

"మళ్ళీ ఎక్కడికి? ఈ శని నీ కెక్కడ తగిలిందిరా! మళ్ళీ ఆ దెబ్బతో నిన్ను మాశానా డొక్క చీరేస్తాను. జాగ్రత్త!" పులి గాండ్రించింది.


"కాదు! వూరికే అలా బయటకు వెళ్తున్నాను. మళ్ళీ ఈ తప్పుకి నే నెప్పుడయినా దొరికితే చెప్పుతీసికొట్టండి. అంతేగాని .... మర్యాద మిగలాలంటే మాత్రం మాటలు జారకండి" విసురుగా బయటికెళ్ళిపోయాను.

ఆయన అరుపులు, పెడబొబ్బలు వీధి మలుపు తిరిగేవరకూ వినిపిస్తునే వున్నాయి. నిన్ను కూడా కలవ బుద్ధి కాలేదు. అలా రాత్రంతా తిరిగి తెల్లవారు ఝామున 3 గంటలకి యింటికి చేరాను. అమ్మ గుమ్మం దగ్గరే కూర్చుని శూన్యం లోకి చూస్తూ ఏదో ఆలోచించుకుని తెగ కుమిలిపోతూంది. మనసు అల్లకల్లోలమై పోయింది. నిజంగా చాలా బాధపడ్డాను ఆవిడ మనసు అంతగా నొప్పించినందుకు.

"అమ్మా" పిలిచాను.

నన్ను చూసింది. ఖాండ్రుమంది. నాకూ కళ్ళంబట నీళ్ళొచ్చాయి. ఆవిడకోసమైనా ఇష్టం లేకపోయినా మా పెద్దనాన్నని క్షమాపణలు కోరుకున్నాను. ఏ మూడ్‌లో వున్నాడోగాని మరి తిట్టలేదు, నీ స్నేహం విడిచి పెట్టమని మాత్రం ఖచ్చితంగా మళ్ళీ చెప్పాడు. సరేలెండి అని బయటికొచ్చేసాను.

దరిదాపు పది పదిహేను రోజులనుకుంటాను నిన్ను చూడలేదసలు. పిచ్చెత్తిపోయాను. అన్నం సహించేది కాదు. నిద్దర పట్టేది కాదు. వెర్రివాడిలా అయిపోయాను. సగం చిక్కిపోయాను. ఇంట్లో కూడా అంతా గాభరా పడ్డారు. మా పెదనాన్న మాత్రం "యిలాగే వుంటే మాత్రం కొన్నాళ్ళకి తప్పకుండా వృద్ధిలోకొస్తాడు" అన్నాడు, నాకు కోపం కట్టు తెగిపోయింది అమ్మకిచ్చిన మాట గుర్తొచ్చి తమాయించుకున్నాను. కాని నీ విరహాన్ని మాత్రం సహించలేకపోయాను. ఏమైతే అయిందని నీ దగ్గరకొచ్చేశాను. ఆదరిస్తావన్న ఆశ అణుమాత్రం లేదు. తృణీ



కరిస్తే పాదాక్రాంతమవ్వడానికి సిద్ధపడి వచ్చాను. పలకరించాను (భయంగానే). మళ్ళీ అదే చూపు చూశావు. అతి నిశితమైన చూపది. అయితే అందులో కోపం, అసహ్యం అణుమాత్రం లేవు! మళ్ళీ పాడయిపోవడానికి వచ్చావా?" అన్నట్లుందా చూపు.

నిన్ను విడిచి బ్రతకలేనన్నాను. మరెప్పుడూ విడిచి పెట్టనన్నాను. నీ ముఖం దేదీప్యమానంగా వెలిగింది. గాఢంగా చుంబించాను అబ్బ! ఎన్నాళ్ళకీ సుఖం, విరహం తర్వాత కలయిక యింత మధురంగా వుంటుందా! ఆనందంతో తేలిపోయి ఊపిరాడక వుక్కిరి బిక్కిరి అయ్యాను. విపరీతంగా దగ్గొచ్చింది. తమాయించుకున్నాను. జాలిగా చూశావు నా వంక. ఆ చూపులో "నన్ను విడవలేవూ? నేనిచ్చే ఈ స్వల్ప సుఖంకోసం నీ ఉజ్వల భవిష్యత్తుని, ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటావా? నన్ను విడిచిపెట్టి హాయిగా బ్రతుకు." అన్న భావం గోచరించింది. చలించిపోయాను. నిన్ను విడిచి బ్రతకడమా! ఇంపాసిబుల్! నిన్ను విడిచి బ్రతకలేను, నిన్ను విడిచి బ్రతకలేను! ప్రకృతి ప్రతిధ్వనించింది నా ఆవేశానికి. నీవు చిత్రంగా నవ్వావ్!

కాని డియర్! ఇవాళ అంత పెద్ద రోజు నా జీవితంలో మరి రాదేమో! ఇవాళ యింతసేపు నీతో ఎందుకు మాట్లాడుతున్నానో తెలుసా? బహుశా నిన్ను మరి కలవనేమో! అలా చూడకు. ఆ చూపును భరించే శక్తి నాలో లేదు. నేను చెప్పేది సాంతం విను. నా ఆరోగ్యం బాగా చెడింది. మొన్న దగ్గు తెరొచ్చి పావుగంటసేపు ఊపిరి తిరక్కుండా దగ్గాను. ఉమ్మిలో రక్తపు చారలు చూడగానే

గుండె చల్లబడిపోయింది మనసంతా చికాకయిపోయింది. "మొగుడు కొట్టాడని కాదుగాని తోటి కోడలు ముందు కొట్టాడని దుఃఖపడిందట," అలాగ నాకు వ్యాధి సోకిందనికాదుగాని,అది నీసావాసం వల్ల నే వచ్చిందని అందరూ అంటారనీ, నా యెదుటనే నిన్ను మాషిస్తారని బాధ పడ్డాను. డాక్టరు దగ్గరకెళ్ళాను నా మనసులో మాట అతను బయటకు చెప్పాడు. నాకు క్షయవ్యాధి సోకిందని, అది నీ వల్లే వచ్చిందనీ. ఈ నిముషంనుండి నిన్ను విడువకపోతే ఓసంవత్సరంలో గ్యారంటీగా పోతానని చెప్పాడు. అదిరిపోయాను, నిన్ను విడిచేయడమా! మన అనురాగాన్ని అనుబంధాన్ని అతనికి చెప్పాను, అతను చాలాసేపు ఆలోచించి నేను నీ స్నేహం ఓ సంవత్సరంపాటు విడిచిపెడితే చాలు అని హామీ యిచ్చాడు. ఆయన ఫారిన్ రిటర్న్డ్, ఇప్పుడు చెప్పు డియర్ నీ స్నేహం విడవకుండా ఓ సంవత్సరం లోపల నిన్నూ, ఈ లోకాన్నీ శాశ్వితంగా విడిచి పెట్టేయమంటావా? లేక ఓ సంవత్సరంపాటు నీకు దూరంగా వుండి తర్వాత పదేళ్ళు పచ్చగా నీతో బ్రతకమంటావా?

జాలిగా చూసింది నావైపు. "సంవత్సరం తర్వాత వస్తావుకదూ?" అన్నట్టు చూసింది.

గాఢంగా హత్తుకున్నాను. "ఎంత మాటన్నావ్? నిన్ను విడిచి నేను బ్రతకగలనా! తప్పక మళ్ళీ నిన్ను కలుస్తాను సరేనా"

"మళ్ళీ కలుస్తానని నువ్వు హామీ యిస్తున్నా ఎందుకో దిగులుగా వుంది" అన్నట్టు చూసింది డియర్!

పిచ్చిదానా! ఏమిటా కన్నీళ్ళు! వస్తానన్నాను గా? ఆరోగ్యంగా వచ్చి నిన్ను చూపించకుండా నా ముద్దులలో ముంచెత్తనూ!

కిల కిల నవ్వింది డియర్!

"మరి వెళ్ళిరానా?"

దిగులుగా చూసింది.

"అదిగో అలా అయితే నే నసలు వెళ్ళను."

"ఫర్వాలేదు వెళ్ళండి! కాని వీలయినంత త్వరలో నన్ను చేరుకోవాలి సరేనా" అన్నట్టు చూసింది.

"తప్పకుండా!" మనస్ఫూర్తిగా అన్నాను.

చివరిసారిగా గాఢంగా చుంబించి వదిలేశాను.

దీనంగా చూస్తూ టా! టా! చెప్తున్న నా "సిగరెట్ డియర్"కు కళ్ళ నీళ్ళ మధ్య టా! టా! చెప్పి. వడివడిగా హాస్పిటల్‌వైపు నడిచాను

❋

జ్యోతి

పగపట్టిన పక్షులు

ఐర్లాండ్‌లో సముద్రతీరంలో వెలసిన మహానగరం డూబ్లిన్

సంవత్సరం పొడవునా అనుకూలమైన వాతావరణానికీ, కనులకింపైన సముద్ర దృశ్యాలకీ డూబ్లిన్ నగరం పెట్టింది పేరు


అది 1922 వ సంవత్సరం. వేసవి కాలపు రోజులు. ఎప్పుడూ లేనంతగా ఆ సంవత్సరం ఎండలు మండిపోతున్నాయి. వాటికి భయపడి కాస్తో కూస్తో వున్నవాళ్లు 'ల'కార అధిపతులు సముద్రపు ఒడ్డున వున్న భవనాలని అద్దెకు తీసుకొని అందులో దిగడం ఎప్పుడూ జరుగుతూండేదే.

జాన్‌క్లయినీ అనువతను ఒక గొప్ప పారిశ్రామికవేత్త, కోటీశ్వరుడు. అతనికి 35 ఏళ్లుంటాయి. మనిషి బలంగా, గంభీరంగా వుంటాడు. ధనమదంతో అందరి మీదా అధికారం చెలాయిస్తుంటాడు. మహా కోపిష్టి.

అతనికో తల్లి. అరవై ఏళ్ళు పైబడ్డ ఆమె కేన్సర్ వ్యాధితో బాధ పడుతోంది. అతని భార్య పేరు రేజా. వారికో అబ్బాయి పేరు రిచర్డ్; భార్యా, బిడ్డలిద్దరూ కూడా జాన్ గుణాన్ని పుణికి పుచ్చుకున్నవారే.

ఆ వేసవి సందర్భంగా జాన్‌క్లయినీకి కూడా సముద్రానికి దగ్గరగా తీరప్రాంతంలో ఒక భవనాన్ని అద్దెకు తీసుకోవాలనే ఆలోచన వచ్చింది

అనుకొన్నదే తడవుగా క్లెయినీ తనకు సరిపడే భవనం కోసం ఏజెంట్స్‌ని కలుసుకున్నాడు అయితే 'బ్యూటీ స్పాట్స్'గా ఎన్నదగ్గ ప్రాంతాల్లోని అన్ని భవనాలూ ఆపాటికే భర్తీ అయిపోయాయి 'సారీ సర్' అంటూ ఏజెంట్లు పెదవులు విరిచారు.



వెనక్కి తిరిగిన జాన్ కళ్ళకి కిటికీలో నుండి దూరంగా—ఓ రెండు మైళ్ళ అవతల ఎత్తుగా వున్న ఒక చిన్న కొండమీద వున్న భవనం కనిపించింది.

"అబ్బ, ఎంత అందంగా వుంది. ఆ భవనంలో ఎవరుంటున్నారో?" అన్నాడు జాన్, ఆ భవనాన్ని ఏజెంటుకి చూపించి.

అది చూడగానే ఏజెంట్ మొహం పాలిపోయింది. తత్తరపాటుతో "అది మీకు పనికిరాదండీ. అద్దెకిచ్చేది కాదు" అన్నాడు ఏజెంట్

"ఏం, ఎందుకు?" అడిగాడు జాన్.

"అసలా దెయ్యాల భవనమని పేరు పడిపోయింది. ఎప్పుడో వందఏళ్ళ క్రితం వేల్స్‌రాజు తన ప్రియురాలు మారాకోసం దాన్ని కట్టించాడు ఆమె ఒక వేశ్య అనీ, వేశ్య మైకంలోపడి రాజు ప్రజల్ని నిర్లక్ష్యంచేస్తున్నారనీ కొంతమంది రౌడీలు కత్తులు, కటార్లతో ఒక అర్ధరాత్రి ఆ భవనం మీద దాడిచేసి ఆ ప్రియురాల్ని అతి ఘోరంగా పొడిచి చంపేశారు. దరిమిలా ఆ రాజు పిచ్చివాడై పోయాడు. ఆ భవనంలోనే వుంటూ — నిద్రాహారాలు మాని, ప్రియురాలి పేరు జపిస్తూ—మరో సంవత్సరానికి అక్కడే ప్రాణాలు వదిలాడు. అప్పటినుండి అటు ఘోరంగానూ, ఇటు విరహంతోనూ తనువులు చాలించిన వారిద్దరూ దెయ్యాలై ఆ భవనంలో తిరుగుతుంటారనీ, ఆ భవనం ప్రాంతాల్లోకి వచ్చిన వారెవరూ మళ్ళీ ప్రాణాలతో తిరిగి వెళ్ళరనీ వదంతి ప్రబలిపోయింది. అది నిజం కూడా!" అని చెప్పడం ముగించాడు ఏజెంటు.

తేలికగా ఒక నవ్వు నవ్వి, "గాలివార్తలకు జడుసుకునే రకం మన మనుష్యులు."

"నాకా భవనం చూడాలని వుంది. నన్నక్కడికి తీసుకెళ్ళండి" అన్నాడు జాన్.

అయితే ఏజెంట్ అందుకు ఒప్పుకోలేదు. "కావాలంటే మీరే వెళ్ళి చూసి రండి. దానికి తాళాలు కూడా వేయలేదు" అన్నాడు తప్పించుకోడానికి ప్రయత్నిస్తూ.

జాన్ అధైర్యపడకుండా వెళ్ళి భవనంలోకి ప్రవేశించాడు. ఎక్కడ చూసినా బూజు పట్టిపోయి వుంది. సాలెపురుగులు గబ్బిలాలు కూడా వున్నాయి. లోపల హాలంతా పక్షుల ఈకలు, వాటి మలంతో చారలు కట్టి వున్నాయి. ఒక రకమైన దుర్వాసన గుప్పుమని అతని ముక్కుపుటాలని తాకింది.

అంతా చూసుకొని జాన్, ఏజెంట్ దగ్గరకు తిరిగొచ్చాడు. తనకా ప్రదేశం చాలా నచ్చిందనీ, పని మనుష్యులతో బాగు చేయించాక—నివాసం ఏర్పరుచుకుంటాననీ చెప్పి - కొంత డబ్బు అడ్వాన్సుగా ఇచ్చి ఇంటికి తిరిగి వచ్చాడు.

భవనం మొత్తం శుభ్రం చేయించడానికి నాలుగు రోజులు పట్టాయి. ఒక డజను గబ్బిలాలను, నాలుగు పాముల్ని,

లెక్కలేనన్ని సాలెపురుగుల్ని చంపి తోసేశారు. భవనం నిండుగా పేరుకుపోయిన పక్షిగూళ్ళనీ, గుడ్లనీ పెకిలించి పారేశారు. అలవాటు కొద్దీ లోనికి రాజూచిన పక్షుల్ని తరిమి తరిమి కొట్టారు. మెండికెక్కిన అరడజను పావురాళ్ళనీ, రెండు కాకుల్నీ, నాలుగు సీగల్స్ అని పిలవబడే సముద్ర పక్షుల్నీ క్రూరంగా బాది చావగొట్టారు. కాగడాలు వెలిగించి, సెగను పక్షులకు చూపించి బయటకు వెళ్ళగొట్టారు.

చివరకు ఎలాగైతేనేం మరో వారం రోజులకి అన్నింటి బాధ తప్పి, భవనం కొత్తగా తళ తళ లాడిపోయింది. జాన్ క్లెయినీ, తన కుటుంబంతోసహా వచ్చి చేరాడు. మొదటి మూడు రోజులూ - సాయంత్రాలలో ఒకటి రెండు పక్షుల ఆర్భాటం తప్పితే- ఎలాంటి గొడవా లేకుండా గడిచిపోయాయి.

అంతే! నాల్గవరోజు నుండి జాన్‌కి గానీ, అతని కుటుంబ సభ్యులకిగాని ఆ భవనంలో ప్రశాంతత కరువైంది. సాయంత్రమైతే చాలు—గుంపులు గుంపులుగా రకరకాల పక్షులు అక్కడికి వచ్చిచేరేవి. వాటి అరుపులతో, రెక్కల విదిలింపులతో ఆ ప్రాంతం అంతా మారుమ్రోగిపోయేది. అంతా ఒకటే కలకలం, 'మాచోటు మాకు వదిలిపెట్టండి' అన్నట్టుగా వుండేవి ఆ పక్షుల అరుపులు.

జాన్ బయటికి వచ్చి 'ఉష్, ఉష్' అంటే చాలు. అంతా గప్‌చుప్! ఒక్కోసారి అన్నీ కట్టకట్టుకుని, కూడ బలుక్కున్నట్టుగా ఎగిరిపోయేవి. జాన్ అలా లోపలికి కనుమరుగైతే చాలు, మళ్లీ రివ్వుమంటూ క్రిందకు ఊగి వచ్చేవి!

ఇక రాత్రిళ్లు సరేసరి.

ఎప్పుడో ఒక అర్ధరాత్రి పూట, ఏ కిటికీ రెక్కో భళ్లుమని తెరుచుకునేది. తలుపులు దబదబ బాదుతున్నట్టుగా వినిపించేవి. గుడ్లగూబ అరుపులు చెవులకి చిల్లులు పెట్టేవి. యింట్లోని వాళ్లు ఎవరైనా లేచి లైటు వెలిగిస్తే చాలు. టక్కుమని అన్నీ ఆగిపోయేవి! ఒక్కోసారి ఏ పక్షో యింట్లోకి జొరబడి, నానా హంగామాచేసి తుర్రుమని పారిపోయేది. పైగా ఏ మారుమూలనుండో 'టక్ టక్'మని ఎవరో నడుస్తున్నట్టుగా పాదాల సవ్వడి 'మై డార్లింగ్' అన్నట్టు లీలగా వినిపించే గుసగుసలు, సన్నని ఏడుపు.

వీటన్నింటితోనూ అక్కడి వాళ్ళు హడలిపోయారు. జాన్‌తో అతని తల్లి, "ఈ దెయ్యాల కొంప మనకెందుకురా, వెంటనే వెళ్ళిపోదాం పద' అంది గుండెలు అరచేతుల్లో పెట్టుకొని.

'ఏం, ఆ పక్షులని చూసే కాదు మీరు భయపడుతున్నది. ఈ సాయంత్రానికి వాటిఅంతు తేలుస్తాను, చూడు" అన్నాడు

ఆ సాయంత్రం ఫ్యాక్టరీ నుండి వస్తూ వస్తూ జాన్ రెండు తుపాకులు, నాలుగు డబ్బాల నిండుగా తూటాలు వెంట తెచ్చుకున్నాడు. వచ్చిందే తడవుగా జాన్, అతని భార్య రేజా యిద్దరూ చెరో కుర్చీ వరం

తాలో వేసుకుని పక్షుల కోసం కాపు కాయడం ప్రారంభించారు.

ఎప్పటిలాగే పక్షులు మళ్లీ అక్కడికి వచ్చాయి, వరండాలో వున్న వాళ్ళను చూసి బెదిరి చెట్లమీద వాలాయి. "బ్లడీ డర్టీ బర్డ్స్! లెట్ దెమ్ కమ్" అవి అంటూనే జాన్ తుపాకిని గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కాడు.

అంతే; రెక్కలు గిలగిలమని కొట్టుకుంటూ ఒక పెద్ద పక్షి నేల కూలింది. రేజా చేతిలోని తుపాకీ కూడా పేలింది. ఒక తెల్లని పావురం గుండెల్లో దిగబడిందా తూటా.

అలా అలా వారిద్దరి చేతుల్లోని తుపాకీలు నిర్దయగా, కర్కశంగా పేలుతూనే వున్నాయి. ఎండుటాకుల్లా పక్షులు నేల రాలుతూనే వున్నాయి. సుమారు ఒక గంట కాలం గడిచిపోయింది. బయట తోటలో రకరకాల పక్షులు రక్తపు మడుగులో పడి దొర్లుతున్నాయి. మిగిలిన పక్షులన్నీ మళ్ళీ కనిపించకుండా పారిపోయాయి. ఆకాశం అంతా నిర్మలంగా తళతళలాడిపోయింది.

వీటన్నింటిని చూస్తూన్న జాన్ తల్లి కొడుకు దగ్గరకు పరిగెత్తుకు వచ్చింది. "ఛీ! దుర్మార్గుడా! ఆ నోరులేని జీవాల మీదనా మీ ప్రతాపం, సిగ్గులేకపోతే సరి. మీ ఆటలు యిక చాలు, లేవండి!" అంది బాధపడిపోతూ.

అందరూ లోపలికి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఆ రాత్రి మళ్ళీ పక్షులవల్ల ఎలాంటి బెడదా లేకపోయింది. "వెధవ పక్షులు, మళ్ళీ ఈ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో అవి కనిపిస్తే నామీద ఒట్టు" అన్నాడు జాన్ గర్వంగా. రేజా గలగలా నవ్వి భర్తను పెనవేసుకుంది. ఆ రాత్రి అందరూ ప్రశాంతంగా నిద్రపోయారు.

తెల్లవారింది రేజా లేచి ఒళ్ళు విరుచుకొని కిటికీలు తెరిచింది. దూరంగా సముద్రం సీరెండలో తళతళలాడుతోంది. శూన్యంలోకి చూస్తూ ఏదో ఆలోచిస్తున్న ఆమె దృష్టి దూరంగా ఒక ఎండు చెట్టుమీద కూర్చునివున్న నాలుగు గరుడపక్షులమీద పడింది. "ఈగెల్స్" అని గొణుక్కుంటూ ఆమె దృష్టిని ప్రక్కకు మరల్చింది. అంతే ఆమె గుండెలు ఝల్లుమన్నాయి.

తోటలోని ప్రతిచెట్టుమీదా, ప్రతికొమ్మమీదా పక్షులు గుంపులు గుంపులుగా కూర్చునివున్నాయి గరుడపక్షులు, గుడ్లగూబలు, రెండుమూడు రాబందులు, లెక్కకట్టలేనన్ని సీగెల్స్, పావురాళ్లు, పెద్దపెద్ద కాకులు, యింకా పలురకాలైన పెంగుయిన్స్, రంగులపక్షులు, పారెట్స్, క్లొండస్, పిట్టలు,— ఒకటేమిటి సమస్త రకాలైన పక్షిజాతులన్నీ అక్కడ మృత్యుదేవతల్లా కదలక మెదలక కూర్చుని — గుడ్లప్పగించి ఆ భవనంవైపే చూస్తున్నాయి.

"జాన్ డియర్" అని గొంతు పెగల్చుకొని రేజా భర్తను లేపింది జాన్ లేచి

కిటికీ దగ్గరకు వచ్చాడు. రెండు నిమిషాలు అతని గుండెలు దడదడమని కొట్టు కున్నాయి. చివరకు ధైర్యం తెచ్చుకొని, తలపంకించి, తుపాకీని అందుకొని, గది తలుపులు తెరుచుకొని వరండాలో కొచ్చాడు.

పక్షుల కన్నిటికి రారాజులా, దర్పంగా ఒంటరిగా కూర్చునివున్న ఒక రాబందు మీదికి తుపాకిని గురిపెట్టి కాల్చాడు. దెబ్బతగలకముందే రాబందు ఎగిరి పోయింది. దాని రెక్కలు టపటపమని బలంగా కొట్టుకున్నాయి.

అంతే రాజాజ్ఞ దొరికిన సైన్యంలా పక్షులన్నీ ఒక్కసారిగా పైకిలేచాయి. అల్లంత దూరానికి పైకి ఎగిరి రెక్కలు ఆడించుకుంటూ గిర్రున వెనుదిరిగి — ఆకాశంలో నుండి విరిగిపడ్డ రేచుక్కల్లా అమితమైన వేగంతో గుండెలు ఆగి పోయే అరుపులతో—గుంపులు గుంపు లుగా వచ్చి జాన్‌మీద పడ్డాయి రెక్కలు ధనీల్‌మని అతని మొహాన్ని తాకాయి. ఒక పక్షి నోరు తెరిచి అతని బుగ్గల్ని కసుక్కున కొరికి విడిచి పెట్టింది. జాన్ చేతిలోని తుపాకీ ఎగిరి ఆవతలపడింది మరిపివెళ్ళి గోడకు కొట్టుకున్నాడు కీర్ కీర్‌మన్నాయి పక్షులు నోటికి అందిన ట్టుగా కొన్ని అతని మొహంలోని కండ రాల్చి పిక్కు తింటూంటే మరికొన్ని తమ పదునైన కత్తుల్లాంటి కాలిగోళ్ళతో అతని శరీరాన్ని తొలచడం ప్రారంభించాయి.

మరో పక్షులగుంపు తెరిచివున్న తలు పులగుండా హాల్లోకి దూరాయి. మరికొన్ని రేజావున్న పడకగదిలోకి ప్రవేశించాయి. మిగిలినవి జాన్ కొడుకు రిచార్డ్‌వున్న గదిలోకి దూరాయి. భవనం అంతటా ఒకటే అల్లకల్లోలం! పక్షులు కలకలా రావం! వాటన్నింటికీ మధ్య ఎవరో గల గలమని విరగబడి నవ్వుతున్నట్టుగా శబ్దాలు! "వెళ్ళండి, నా రాణిని చంపేం దుకు వచ్చిన ఆ నీచుల్ని తుదముట్టిం చండి!" అన్నట్టుగా అరుపులు!

జాన్ ఎలాగో లేచి నిలబడి, పక్షుల తాకిడిని మోచేతులతో రక్షించుకుంటూ, భార్యవున్న గదిలోకి పరిగెత్తాడు. అప్పుడే రిచార్డ్‌కూడా అక్కడకు వచ్చిచేరాడు. వెంటనే అందరూ కలసి తలుపులు ధన్‌ల మని మూసి, గొళ్ళెం పెట్టేశారు, కిటికీలు మూసేశారు.

అయినా ఆనకట్టకే గండిపడితే ఎంత సేపని బంకమట్టితో ఆపడం సాధ్యపడు తుంది?

మూసి వున్న తలుపుల మీదకే పక్షులు దాడి ప్రారంభించాయి. గునపాలు తెచ్చి బాదుతున్నట్టుగా కొంతసేపటికి తలు పుల మీద పగుళ్ళు పడ్డాయ్. కిటికీ తలు పులు చెక్కపేడుల్లా విరిగిపోయాయి.

అంతే! పక్షులకి ఆవేశం పెచ్చేగి పోతూంటే ఒక్కుమ్మడిగా అన్నీ వాళ్ళ ముగ్గురి మీనా పడ్డాయి. యిన్నాళ్ళూ తమని నిర్దయతో కాల్చి కాల్చి చంపిన వాళ్ళ

మీదకి అతి భయంకరంగా దాడి చేశాయి.

మరో అయిదు నిముషాలు!

అంతే! ఆ గదిలోన ముగ్గురు నిర్జీవంగా నేలకూలారు. మొహాలు గుర్తుపట్టను వీలులేకుండా రక్కాలు! మాంసకండరాలు బయటికి లాగబడ్డాయి. బట్టలన్నీ పీలికలయిపోయాయి! శరీరమంతా దారుణంగా రక్తపు చారలు!

వచ్చిన పని అయిపోగానే అన్నీ కూడబల్కుకున్నట్టుగా వచ్చిన దారినే తిరిగి వెళ్లిపోయాయి. అన్నీ అలా వెళ్ళగానే మెడమీద గదిలోనుండి జాన్ తల్లీ క్రిందకు పరిగెత్తుకు వచ్చింది? ఆమె మీద కూడా పక్షులు దాడి చేసి భయపెట్టాయిగాని - అంతకంటే ఎక్కువగా హాని చేయలేదు.

లోపలి దృశ్యం చూడగానే ఆమె స్పృహ తప్పి పడిపోయింది. గంట తర్వాత లేచి — చుట్టుప్రక్కల ఆమెకు సహాయం చేసేవారెవరూ లేకపోవడంతో తన కొడుకు కారులో బయలుదేరి పోలీస్ స్టేషన్‌కు చేరుకొంది తరువాత పోలీసులు హడావుడిగా హత్యాస్థలానికి వచ్చి చేరారు. ఘోరం జరిగిన ఆ గది అంతా వర్ణించనలవికాలంత భీభత్సంగా వుంది! శవాలు పీక్కు తినబడ్డాయి. ఓ నాలుగు పక్షులు చనిపోయి పడి వున్నాయి. గది అంతా ఈకలు ఈకలుగా ఈకలు! గోడల మీద రక్తపు మరకలు!

ఆ విచిత్రమయిన, భయంకర మరణాలు ఐర్లెండ్ దేశం మొత్తంలో పెద్ద సంచనాలన్ని సృష్టించాయి.

అంతవరకూ ఏ కొద్ది మందికో తెలిసి వున్న ఆ దెయ్యాల భవనం గురించిన విశేషాలు అలా అందరికి తెలిసివచ్చాయి ఆ భవనంలోని దెయ్యాలే - పక్షుల్ని పురికొల్పి వారిని చంపించి వుంటాయని అందరూ నిర్ధారణకొచ్చారు.

అప్పటినుండీ మరెవ్వరూ కూడా అటు ప్రక్క ప్రాంతాలకి రావడానికి సాహసించలేకపోయారు. ఆ తర్వాత ఆ భవనం శాశ్వతంగా పక్షులకే వశమయ్యింది. వివిధరకాలైన పక్షులకు స్థావరమైపోయింది.

చీకటైతేచాలు — రకరకాల పక్షులు, కోకొల్లలుగా ఎక్కడెక్కడినుండో వచ్చి అక్కడికి చేరుకుంటాయి. మానవజాతి మొత్తానికే సవాల్ సవాల్ అన్నట్టుగా అవి చేసే సందడి అంతాయింతాకాదు వాటి అరుపులతో కేకలతో ఆ ప్రదేశం అంతా మారుమ్రోగిపోతుంది.

తెల్లవారితేచాలు—అన్నీ మంత్రం వేసినట్టుగా మాయమవుతున్నాయ్!

యిలా ప్రతిరోజూ జరుగుతూనేవుంది

ఆ సంఘటన జరిగి యాభై ఏళ్లు పైబడ్డా —యిప్పటికీ రాత్రిళ్ళల్లో ఆ ప్రాంతాల్లో పక్షుల కలకలం విన్పిస్తూనే వుంటుంది.

ఎవరైనా దారితప్పి అటు ఆ భవనం ప్రాంతాల్లోకి వెళ్ళటం జరిగితే అక్కడ వారికి "సీక్ ది హవుస్ ఆఫ్ మారా, దిషి డెవిల్! ప్లీజ్ డోంట్ ఎంటర్!" అని వ్రాసివున్న బోర్డు దర్శనమిస్తుంది.

*

విశేషవార్తలు!

వేమూరి సత్యనారాయణ

ఈ నెల "విశేషవార్తలు"లో విశేషంగా విశేషమైన వార్తలు లభ్యంకావడానికి కారణభూతులైన గౌరవనీయులు భారత ప్రభుత్వంవారికీ, ఈజిప్టు ఇజ్రాయెల్ ప్రభుత్వాలకూ శీర్షిక నిర్వాహకుడి కృతజ్ఞతలుంటాయి.

అమ్మయ్య! పెట్రోలు ధర పెరిగింది!

పెట్రోలు, దానికి అనుబంధమైన ఇతర ఇంధనాల ధర పెరగడంతో ప్రజలలో ఎనలేని చైతన్యం పెల్లుబికి పోయింది.

అమ్మయ్య పెట్రోలు ధర పెరిగింది! అని ఎంతో సంబరపడాడో మధ్యతరగతి కోమెట్టు పైస్థాయిలో జీవిస్తున్న ఓ ఆఫీసరుగారు! ఇన్నాళ్లు డిగ్నిటీ కోసం టాక్సీలో వెళ్ళేవాడిని— యీ దెబ్బతో నేనూ! ఎంచక్కా మధ్యతరగతికో చేరిపోయి సిటీ బస్సుల్లో తిరిగే అవకాశం దొరికింది. కాస్త ఖర్చు కలిసొచ్చింది" అంటూ మహాపొంగిపోయాడట ఆయన.

శాస్త్రజ్ఞులూ, సిద్ధంకండి!

పెట్రోలు ధరలు పెరగటాన్ని విశేషంగా విమర్శించిన రాజకీయ పక్షం జనసంఘం—ఇంకా ఎంతకాలం ఇలా పెట్రోలు ఉత్పత్తి చేసే దేశాలపై ఆధారపడి ధర పెరిగినప్పుడల్లా నడుము వంగిపోయేంత భారం మీద వేసుకోవాలి (మోటారు) బండ్లు యీడుస్తాం. అర్జంటుగా భారతదేశ శాస్త్రిజ్ఞులు బుర్రలు పదును పెట్టి పెట్రోలుకు ప్రత్యామ్నాయంగా "కృత్రిమమైన పెట్రోలు" (సింథటిక్ పెట్రోలు—నూలుబట్టల స్థానే టెరిలీన్ లాగా) తయారుచేసే ప్రయత్నం మొదలెట్టకపోతే లాభంలేదని హెచ్చరించేసింది

పాతబంగారం!

ఓల్డ్ యీజ్ గోల్డ్ అంటారు విజ్ఞులు అది గొప్పగా ఋజువయిందిప్పుడు కిరో


సిన్ ధర పెరగటంతో. చాలామంది గృహిణులు కష్టైల పొయ్యి దుమ్ము దులిపి బయటపెట్టారు. తన పాత ఇంటికి ఎంతకీ సరైన బేరం రాని ఓ అసామి యీ దెబ్బతో ఇల్లు పడగొట్టి కట్టెలక్రింద అమ్మేసి తను అనుకున్నదానికంటే ఎక్కువ ఖరీదే రాబట్టాడట!

విజయం మనదే!

పోయినసారి (లేటెస్టుకాదు, అంతకు ముందు) జరిగిన పోరాటంలో కేవలం ఆరు రోజుల్లో ఇజ్రాయిల్ యీజిప్టుని ఊదరగొట్టేసింది. ఆ యుద్ధం అయిదో రోజు ఓటమి చవి చూసిన యీగులతో ఓ టాంకును నడిపే యీజిప్టు సైనికుడు మత్తుగా నల్లమందు కొట్టేసి స్పృహతప్పి తన టాంకులోనే పడి నిదపోయాడట. ఇజ్రాయిల్ సైనికులు యీ టాంకుని పట్టుకొని భద్రంగా వాళ్ల రాజధానికి తీసుకుపోయారు. ఆరో రోజు సాయంత్రానికి మత్తుదిగి మెలకువలో కొచ్చిన యీజిప్టు సైనికుడు బద్ధకంగా లేచి 'నేనెక్కడు న్నాను' అన్నాడట పక్కవాళ్ళను చూసి 'ఇజ్రాయిల్ రాజధానిలో' అన్న వాళ్ళ సమాధానం పూర్తి కమునుపే విజయం మనదే! యుద్ధంలో గెలిచేశాం' అంటూ గెంతుకుంటూ లేచాడట (పాపం! యుద్ధంలో యిజ్రాయిల్ని చితుకొట్టి వాళ్ల రాజధాని నాక్రమించేసానని భ్రమపడ్డాడీ వీరుడు)

పరస్పర సహకారం

మొన్నటి యుద్ధం మాట! ఓ ఇజ్రాయిల్ సైనికుడు తన ప్రియురాలిని కలుసుకొనేందుకు ఆఫీసరుని అడిగాడు - ఓ మూడు రోజులు సెలవు కావాలని. ఆఫీసరు కళ్ళెర్రజేసి 'యీ యుద్ధ సమయంలో వీరుడిగా నువ్వు చెయ్యవలసింది వీరోచిత కార్యమయ్యా ప్రేమ గొడవలు కాదు. అయినా నీకుసెలవుకావాలంటే ఒకసాహస్యకార్యం చేసిచూపించు'అన్నాడట.మర్నాడుప్రొద్దునే ఆఫీసర్ని పిలిచి తను జయించి తీసుకొచ్చానని చెప్పి ఓ ఈజిప్టు విమానాన్ని చూపించాడు. ఆ ఫీసరు సంతోషించి సెభాష్ వీరుడా నీకు మూడురోజులు సెలవు మంజూరు' అన్నాడు. మర్నాడు మరో విమానాన్ని తెచ్చి మరో మూడు రోజులు సెలవు సంపాయించేశాడు. ఆఫీసరు యీ సైనికుని విజయానికి అబ్బురపడి 'నాయనా ఏమిటి నీ విజయ రహస్యము' అని ప్రశ్నించాడట. సైనికుడు 'సార్ ఎవరితోను చెప్పకండి' అని మాట తీసుకొని తన విజయ రహస్యం చెప్పేశాడు. తాను ప్లేన్లో వెళ్లి ఎదురుగా వచ్చే శత్రు విమానాన్ని కొట్టకుండా తెల్లజెండా చూపించేసి లొంగిపోయాడు. అవతలి వైమానికుడు ఇతన్ని బంధించబోతుండగా 'నీకు మూడు రోజులు సెలవుదొరికి నీ ప్రియురాల్ని కలుసుకోవాలని ఉందా?' అన్నాడు. ఆను మరి ఎవరికి మాత్రం ప్రియురాల్ని కలుసుకోవాలని ఉండదూ! అలాగే అతనికీ ఉంది ఇంకేం మరి ఇతని విమానం అతనూ అతని విమానం ఇతనూ పట్టుకొని టింగురంగా అంటూ ఎగిరి తమ తమ ఆఫీసర్లముందూ తర్వాత తమ తమ ప్రేయసిల వళ్లోనూ వాలారు(ట).



గణేష్ పాత్రో

(గత సంచిక తరువాయి)

"మోహన్, సరోజిని రెట్టించిన ప్రశ్నే నేనుకూడా వేస్తున్నాను! మీ అమ్మగారు ఒప్పుకోరు. ఒప్పుకోక పోతే ఏంచేస్తావ్?" శ్యామలరావడిగాడు రేడియో ట్యూన్ చేస్తూ.

'అదేవిటి శ్యామూ? సరోజని ఊరడించడానికి అలా అన్నాను గానీ నువ్వు సూచించే పరిష్కారంకూడా ఇదేనా?" నివ్వెరపాటుతో మోహన్ అన్నాను.

"ఔను అదే. ఇంకో పరిష్కారం లేదు. ఇది చాలా క్షేమదాయకమైన పరిష్కారం. చూడూ, నీకొకమారు ఉత్తరం రాస్తూ—నా కిష్టమైన పిల్లనైతే చేసుకుంటున్నా గాని ఇంకో చిన్న జంఝాటంలోకూడా పడ్డాను వివరంగా ముఖాముఖి చెప్తానన్నాను. వింటావా?"

"ఏమిటది?"

కుముదిని సంగతంతా మోహన్ కి చెప్పాడు.

"తెలిసి నా ప్రమేయం లేకుండా, ఆవిడ నామీద ఏవో ఆశలు పెట్టుకుందట. నాకు పెళ్ళయిన తర్వాత కూడా ఇంకా నన్ను ఆరాధిస్తోందట. వ్యవహారాలు చాలా గమ్మత్తుగా వున్నాయి కదూ?

సీరియల్

అదంతా ఆరోగ్యకరమైన మార్పు మోహన్, మంచి సంకలనం! ప్రపంచానికి రెండువందలేళ్ళు వెనుకబడ్డ మనదేశంలో కొత్తగా ఇవి తలెత్తుతూంటే కొంచెం కంగారు పడుతున్నాం మనం! కానీ ఏదైనా సరోజనీ, కుముదినీ మరీ ఏభై సంవత్సరాల తరవాతితరం, ఇప్పుడే పుట్టేసి పొరపాటు చేశారు"

శ్యామలరావు చెప్పిన మాటలు వింటూ కూర్చున్నాడు మోహన్.

"నువ్వు సరోజనిని పెళ్ళిచేసుకుంటే, నేను నిరాక్షేపంగా కుముదినిని చేసుకుంటాను. అన్ని సమస్యలూ ఒకతోవ కొచ్చి, కొత్త సమస్యలకు తోవ ఏర్పడుతుంది." శ్యామలరావు చెప్పాడు. మోహన్ మాటాడకపోవడంతో, "కాస్త కాఫీ తాగుదాం రా!" అని అడిగాడు

"అక్కర్లేదు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] మోహన్. [illegible] [illegible] అమ్మ [illegible] [illegible] [illegible] [illegible] కూడా [illegible] [illegible] [illegible] ఆడదానికి [illegible] [illegible] చేసుకోవడం [illegible] [illegible] మచ్ [illegible] [illegible]! [illegible] లాంటి [illegible] అమెరికాలోనో, బ్రిటన్ లోనో పుట్టాలిగాని మనదేశంలో కాదు" [illegible].

శ్యామలరావు ఫక్కుమని నవ్వాడు. "నీ లాంటి పిరికి వెధవలు కూడా ఇండియాలోనే గానీ మరెక్కడా పుట్టకూడదు. ఇది ఇండియా కావడమే నీకు సమస్య అయితేపోనీ ఒక పని చెయ్యి. సరోజినిని తీసుకుని అమెరికా వలసవెళ్ళిపో! అక్కడ జీవితాంతం పోషణ భారం నాది. ఏమంటావ్? అమెరికా దూరమేం కాదు. చంద్రమండలం కూడా మనకి చాలా దగ్గిరైపోయింది. నాలుగు జీవితాలు చక్కదేయడానికి ఈ పాటి దూరం పోలేవూ నువ్వు?" అడిగాడు.

మోహన్ మౌనమే వహించాడు.

"పిరికిపడకు మోహన్!" శ్యామలరావు బ్రతిమాలాడు. ఆదర్శంలేని జీవితం ఏం జీవితం? పరిస్థితులకి వ్యక్తి దాసుడైపోయి బ్రతకడం నీకు [illegible]. కొంచెం [illegible] [illegible] [illegible]

"[illegible] మరోటి, మరోటి! ఇలా బ్రతుకంతా పరిస్థితులతో పోరాటం [illegible] గడిచిపోతే ఇక జీవించడానికి వ్యవధి మిగలదు."

జరిగిన కథ

శ్యామలరావు, కృష్ణమోహన్ స్నేహితులు. మానసికంగా బాధపడే అమ్మాయిని మాత్రమే పెళ్ళి చేసుకోవాలని శ్యామలరావు ఆశయం. కృష్ణమోహన్ ప్రేమించిన సరోజనికి ఫిట్స్ జబ్బు వుండటంతో వారి పెళ్ళికి అతని తల్లి ఒప్పుకోదు. శ్యామలరావు ఫిట్సుజబ్బు వున్న సరోజను చేసుకోవాలని నిశ్చయించుకుంటాడు. కృష్ణమోహన్ తల్లి ఆడిన నాటకంతో శ్యామలరావు, సరోజల పెళ్ళి జరిగిపోతుంది. సరోజ నెమ్మదిగా కృష్ణమోహన్‌ని మరచిపోయి శ్యామలరావుని హృదయపూర్వకంగా ప్రేమించసాగింది. కృష్ణమోహన్ తన భర్త స్నేహితుడనీ, తమకి తెలియకుండా ఏవో నాటకాలాడి తన పెళ్ళి జరిపించారని తెలిసిన సరోజని కృంగిపోతుంది. సుజాత తన [illegible] కృష్ణమోహన్‌ని ఆకట్టుకోసాగింది. శ్యామలరావు హైదరాబాదు కాపురం పెట్టాడు. అతనితో పాటు సాహు అతని చెల్లెలుకూడా వెళ్ళారు. శ్యామలరావుకి సరోజనికీ మధ్య కృష్ణమోహన్ విషయమై ఘర్షణ వచ్చింది. [illegible] శ్యామలరావుకీ సంబంధం ఆరోపించింది సరోజని. సరోజనికి తనపై ఇష్టం లేకుండా కాపురం చెయ్యడం కష్టంగా భావించిన శ్యామలరావు [illegible] విడాకులిస్తానని, సరోజనిని చేసుకోమనీ, తాను [illegible] విడాకులిస్తానని [illegible] వున్న సరోజని సంతృప్తికోసం సరోజనిని చేసుకుంటానని మాట ఇచ్చాడు కృష్ణమోహన్.

మోహన్ [illegible] శ్యామలరావు [illegible]

"[illegible] నేను విడాకులిచ్చి [illegible] ఏం [illegible]? నా అవసరం లేదు [illegible] మొత్తు కుంటూన్న ఆడదాని సమస్యలు పట్టించుకోవలసిన పనేముంది నాకు? విడాకులిచ్చేస్తే?"

"ఆ పని నువ్వు చెయ్యవు." నమ్మకంగా అన్నాడు మోహన్.

"నేను చెప్పను సరే! నాకి నా చోట నువ్వే చేస్తావ్. ఎక్కడైనా చెప్తాడు అలా చేస్తే ఏమైపోతుందో చెప్పు? సరోజని బ్రతుకెక్కా [illegible] నేనలా విసిరిపారేసిన ఆడది, గతిలేక రోడ్డుమీదపడి కుళ్ళిపోయిందనే అనుకో! ఎవరు బాధ్యులు?"

మాటాడలేకపోయాడు మోహన్.

ఆలా యిద్దరూ చాలాసేపు మౌనంగా కూర్చున్నారు.

రేడియో వాల్యూమ్ సర్దుతూ, ఎడం చేత్తో టేబిలుమీద తాళం కూడా కొడుతూ, శ్యామలరావు "వయొలిన్ చాలా బావుంది కదూ? ఆ మృదంగం వాయించేది వేలురామభద్రన్. భలే వాయిస్తాడులే! కాఫీ తాగుదామా?"

"అలాగే!"

"పద బయటికి."

ఇద్దరూ హోటలువైపు దారి తీశారు.

"మరింకేం ఆలోచించకు మోహన్. ఇదొక్కటే పరిష్కారం. మీ అమ్మగారితో చెప్పు. ఒప్పించు. ఒప్పుకోకపోతే పాపం ఆవిడ ఖర్మ. పది రోజులు ఏడుస్తుంది. తర్వాత సర్దుకుంటుంది. దేవుడేర్పరచిన సంబంధాలెప్పుడూ చెల్ల తినవు. ఆ భయం నీకు లేదు. గానీ మనం ఏర్పరచుకొనేవి మాత్రం మనమే కాపాడుకోక తప్పదు. రెండు నిండు జీవితాలు నీ చేతిలో పతనం కానీయకు. సరోజిని మొగుడిగా కాదు. నీ స్నేహితుడు శ్యామలరావుగా నీకీ సమయంలో ఇస్తున్న సలహా ఇది. ఇంతకంటే గత్యంతరం లేదు."

ఇద్దరూ కాఫీలు తాగారు.

ఆ రోజు మధ్యాహ్నం నుంచి సినిమా చూశారు.

ఆ సాయంకాలానికి సరోజని కూడా కాస్త కోలుకుంది.

రవీంద్ర భారతిలో జయశ్రీ భరతనాట్యం చూశారు.

"రేపు నేనింటికెళతాను," డాన్సు నుండి తిరిగొస్తూ దారిలో చెప్పాడు మోహన్.

"అదేంవిటి! రేపే?" శ్యామలరావు ఆశ్చర్యపోయాడు.

"అవును." అని మోహన్ శ్యామలరావుతో 'శాంతి సమితి' కార్యక్రమాల్ని గూర్చి చెప్పాడు.

"చాలా బావుంది, అన్నీ బ్రహ్మాండాలయాలే! గానీ మోహన్, ఏమనుకోక. మంచి వుద్దేశంతోనే మొదలైన మీ శాంతి సమితిలో పాపం మనుషులందరూ నీలాంటి వాళ్ళయితే మాత్రం, వారం తిరక్కుండా మట్టి గొట్టుకుపోతుంది, సమితి. ఏమంటావ్?"

మోహన్ చిన్నబుచ్చుకున్నాడు ఆ మాటకి, గాని శ్యామలరావు వుద్దేశం తనకి తెలుసు. మాటలతో నొప్పించైనా తనని ఒప్పించాలని చూస్తున్నాడు. అంతే!

"టేకిట్ ఈజీ బ్రదర్. తమాషాకన్నాను" అని మోహన్ భుజంతట్టి శ్యామలరావు సరోజవైపు తిరిగాడు. 'సరోజా! మేమిద్దరం ఎంత మంచి స్నేహితులం తెలుసా? అబ్బో, భోజనం కూడా కలిసే చేసేవాళ్ళం. గానీ ఎంత సన్నిహితులైన మిత్రులైనా, కొంత కాల వ్యవధిలో ఇద్దరి మధ్య అదో రకమైన తటస్థ భావం ఏర్పడిపోతుందను



ఉంటాను." అని చెప్పాడు.

సరోజని తలూపింది. నిజమే! అంత కలిసిమెలిసి గడిపిన స్నేహితులమధ్యనే ఆ ప్రభావం ఉన్నప్పుడు – మరి ప్రేమికులపట్ల కూడా అదే నిజం కావాలి! నమ్మకంతో ఎదురుచూసే కాలం ఎంత కాలమైనా భయం లేదుగానీ కొట్టుమిట్టాడుతూ కాలవిలంబనం చెయ్యడం ఘోరమైన ప్రమాదం. బావ తనకోసం ఏదో ఒకటి చెయ్యాలి త్వరగా.

ఆ మర్నాడుదయమే బండెక్కాడు కృష్ణమోహన్!!

26

కాఫీ యిచ్చి తిరగబోతున్న సుజాతని ఆపాడు కృష్ణమోహన్

"అలా కూర్చో!"

"ఎలా?" పెంకిగా అడిగింది.

"అహాఁ!? ఇలా!" భుజాలమీద చేతులు వేసి కూర్చోబెట్టాడు.

"ఏమిటి సంగతి?" నవ్వుతూ కూర్చుంది సుజాత.

"ఏం లేదు. పుల్లారెడ్డి స్వీట్స్ ఎలా వున్నాయ్?" యథాలాపంగా అడిగాడు.

"నా మొహంలా వున్నాయి."

"నీ మొహం చాలా బావుంది."

"ఔను. స్వీట్లు కూడా చాలా బాగానే వున్నాయ్," కిలకిల నవ్వింది. ఇద్దరూ కాసేపు మౌనంగానే కూర్చున్నారు.

"ఇవాళ కాలేజీ సెలవా?" మోహన్ అడిగాడు.

"మైడియర్ మిస్టర్ కృష్ణమోహన్" లేచి నిలుచుంది సుజాత. సూటిగా అతని వైపు చూస్తూ "నిన్ను ఇండియన్ పీనల్ కోడ్ త్రీ ఫోర్ సెవెన్ ప్రకారం అరెస్టు చెయ్యించొచ్చు. తెలుసా?"

"త్రీ ఫోర్ సెవెనా? అంటేమిటి?"

"ఏమిటో? నువ్వసలు లా పరీక్షకేనా చదువుతుంది? అందుకే ఫెయిలయ్యావ్. 'డిటెన్షన్ విత్ ఎ ప్యూటు గెయినింగ్ సమ్ అడ్వాంటేజ్!' తెలిసిందా? ఆ కబురూ ఈ కబురూ చెప్పి నన్నిక్కడ ఎందుకు ఆపుదల చేసున్నావు? ఏ దురుద్దేశంతో? ఏ ప్రయోజనం కోరి? మాట్లాడు మరి...?" దబాయించింది సుజాత.

మోహన్ పకపక నవ్వాడు.

"అదా? నిన్నొక చిన్న ప్రశ్న వెయ్యాలని," జవాబు చెప్పాడు.

"ఇప్పటికి రెండు చాలా పెద్ద ప్రశ్నలే వేసేశావు. క్లాసు పీరియడ్ గడిచి పోయింది, గంట కొట్టేసింది అత్తయ్యా, నేను పోతున్నాను." లేచి వెళ్ళబోయింది.

"ఆగు సుజీ...!"

అబ్బ! ఎంత ముద్దుగా పిలిచాడు! సుజాతకు సిగ్గేసింది. ఆగింది.

"మరేం లేదు, చూడు—నేను చాలా అర్జంటుగా పెళ్ళి చేసుకోవలసిన అవసరం ఒకటి ఏర్పడింది. చేసుకుందామనుకుంటున్నాను."

సుజాత తలెత్తి మోహన్ వైపు చూసింది.

"నిన్ను చేసుకుందామనుకుంటున్నాను."

చూపు పక్కకి తిప్పుకుంది సూటిగా చూడలేక.

"మన పెద్ద వాళ్ళుకూడా ఆ వుద్దేశంతోనే కనిపిస్తున్నారు."

తల వంచుకుని, వడి కాలి బొటన వేలితో నేలమీద పెళ్ళి ముగ్గులు గీస్తూ నిలుచుంది.

"నీ మనసు కూడా కనుక్కుందామని..."

ఉలికిపడి మోహన్ వైపు చూసింది. సంబరంతో సుజాతకు ఒళ్ళు పులకరించి పోయింది. జవాబేం చెప్పడానికీ తోచలేదు. అంత పెంకి సుజాత, మామూలు ఆడపిల్ల అయిపోయి, సిగ్గుపడుతూ కిందికి పరుగుతీసింది.


"సుజీ..! ఆగు — చెప్పాలి మరి..."

అప్పటికే కిందికి తుర్రుమంది.

ఆ సాయంత్రం మోహన్ బల్లమీద చిన్న కాగితం ముక్క కనబడింది. తీసి చదువుతున్నాడు.

అడిగినప్పుడు సిగ్గుపడిన అమ్మాయి సుజాత, ఆ గడియ గడిచిపోగానే మళ్ళీ పెంకిపిల్ల సుజాతగానే చీటీ రాసింది.

"బావా! నా మనసు నీకు కావాలి, గానీ సారీ ... అసలేం జరిగిందంటే — బ్రహ్మదేవుడు నన్ను సృష్టించి నా అందానికి మురిసిపోయి, ఒళ్ళు మరిచిపోయి ప్రాణం పోసేశాడు. పొయ్యేడంతే తడవు, మన సంగతి నీకు తెలుసునుగా? బయటికి తుర్రుమనబోయాను. ఇంతలో నా కాలికి తగిలింది నా మనస్సు! ముసలి ముండాకొడుకు నా మోహం చూస్తూ మురిసి పోతూ లేడో — ఆ



మనసు కాస్తా అతికించడం మరిచి పోయాడు. చాలా ముద్దుగా వుండి నా మనస్సుని, అది కాస్తా చేత పుచ్చుకొని పరిగెత్తుకొచ్చేశాను నేను, వెనకనుంచి తాతగారు కేకలేస్తూనే వున్నారు, వెర్రి ముండా, వెనక్కి రావే మనసు అతికించేస్తానని. నాకు చిన్నప్పట్నుండీ ముక్కు మీద కోపం గదా? ముండ అన్నాడని కోపం వచ్చి నా చేతులో మనసు ముక్కని అతని మొహాన్నేసి కొట్టాను! తీరా భూమ్మీద కొచ్చేసేక జనమంతా అన్నారు, నాకు మనసు లేదని! అప్పుడు బ్రహ్మదేవుడు గూర్చి తపస్సు చేశాను. అతను కనిపించి ఆ మనసు నా కళ్ళలో అతికేశాడు. ఇందాక నువ్వు నన్ను సూటిగా చూస్తూ వుంటే ఆ చూపుల మీద నా మనసు భ్రమపడి, ఎంచక్కా నిన్ను చేరుకుంది. ఇంక నేనేం చెప్పను నా మనస్సు. ఇప్పుడు నీకే తెలియాలి — నీ సుజాత."

సుజాత వెర్రి వెధవ కవిత్వానికి మోహన్ నవ్వుకున్నాడు. కిందికి వెళ్ళాడు.

సరోజని తలచుకొని బాధపడ్డాడు; గాని సరోజని కోసమే ఈ పని చెయ్యాలని నిశ్చయించుకున్నాడు.

పనిలో వున్న తల్లిని బయటికి పిల్చి చెప్పాడు, తను చాలా త్వరగా పెళ్ళి చేసుకోవడానికి నిశ్చయించుకున్నట్లు. "సుజాతను చేసుకుంటాను. సుజాత నడిగానమ్మా. ఒప్పుకుంది. చాలా త్వరగా పెళ్ళి జరగాలి. వీలైతే వారం రోజుల్లో జరిగిపోయినా మంచిది కాదు' ఈ వేళ ముహూర్తం వుందన్నా సిద్ధం."

నోరావిరించి కొడుకు మాటలు వింటూ నిలబడిపోయింది కామాక్షి.

"ఔనమ్మా! ఎందుకనడగొద్దు. నేనిప్పుడేం చెప్పలేను. గాని చాలా

త్వరగా మాత్రం ముహూర్తం పెట్టించు. మరో చిన్నమాట. నా పెళ్ళి సంగతి ఎక్కడికైనా తెలియజేయండి. గానీ హైదరాబాదు మాత్రం రాయకండి. పెళ్ళి కేవలగా చేసే వాళ్ళకి టెలిగ్రాం ఇస్తాను. అంతవరకూ వాళ్ళకు నా పెళ్ళి విషయం తెలియకూడదు. సీతాపతి మావయ్యతో కూడా చెప్పు. పార్వతీశంగారికి వుత్తరం రాసి రప్పించు ''

ఏదో వాడావుడి పడుతున్నాడు మోహన్! గానీ ఏదైతే తనకెందుకు? పెళ్ళికి ఒప్పుకున్నాడు తన కొడుకు! తనకంతే చాలు.

''ఏంవండీ...'' అంటూ రాజశేఖరం వున్న గదిలోనికి పరుగుతీసింది కామాక్షి.

ఇదొక్కటే సరోజని సమస్యకు పరిష్కారమనిపించింది మోహన్ కు. ఇంతకంటే తను చెయ్యగలిగింది మరేం కనిపించలేదు. గప్ చుప్ గా తను పెళ్ళి చేసుకుంటే సమస్య పరిష్కారమై పోతుంది, ముందుగా తెలిస్తే సరోజని గొడవ పెట్టొచ్చును.

భారంగా నడిచాడు బయటికి

గుమ్మంలో కాలు పెడుతూంటే, అప్పటికే తోటలో ముద్దబంతి పువ్వులాగ ముడుచుకు కూర్చుని ఏవో మధురపెళ్ళుటూహలతో తూలిపోతూ, చిరునవ్వు తెప్పల్లో తేలిపోతూన్న సుజాత కనిపించింది.


బ్రతుకు విచిత్రమైనదనిపించింది మోహన్ కి

27

శ్యామలరావు సాహు ఇంటికెళ్ళాడు చాలా రోజులయిందని. గానీ అదేం పాపమో తానెప్పు డెళ్ళినా ఏదో గందరగోళం జరుగుతూనే వుంటుంది. ఈ మారుకూడా ఆ కుర్రాడెవరో అల్లరి చేశాడట. కుముదినిని పైకి తొంగి చూడనియ్యకుండా వెంబడిస్తున్నాడట. ఈలలు వెయ్యడం, సైగలు చెయ్యడం చాలా భరించరానంత ఇబ్బందిగా వుంటుందని కుముదిని సాహూతో మొరపెట్టుకుంది.

''లాభం లేదు శ్యామల్రావ్! కిందటిమారు కుముదినిని తప్పు పట్టాను గానీ అసలు విషయం కళ్ళారా చూశానిప్పుడు. ఆ లుచ్ఛా నా కొడుకు, వాడే అల్లరి చేస్తున్నాడు. పాపం! కుముదినిని బతకనియ్యడం లేదు। ఒక్క గడియ ఒంటరిదైతే ఆడదాని బ్రతుకు ఇంత కష్టమా? భగవాన్. ఏం చెయ్యాలి? అన్సుపీడ్ నాకు దొరకడం లేదు. పట్టుబడ్డాడా నరికేస్తాను, నలిపేస్తాను. రాస్కెల్ ని పాతేస్తాను. వాడి రక్తం నా కళ్ళ జూస్తాను. ఇది మాత్రం ఖాయం.' ఆవేశపడుతూ సాహూ అన్నాడు.

శ్యామలరావుకి చాలా బాధ వేసింది. అసలు సాహూ ఉంటున్న పరిసరాలు అలాంటివి. చుట్టూ అంతా జులాయి కుర్రాళ్ళు. మస్తుగా డబ్బు కొనకేసుకొని జీవితాల్ని మజా చేసుకునే



బేవార్సుగాళ్ళంతా అటువైపున్నారు. చవగ్గా అద్దెకు కొంప దొరకాలంటే ఈ లొకాలిటీకంటే గతిలేకపోయింది మరి.

"సాహూ! పోనీ ఒక పని చెయ్యి. మీరిద్దరూ మా యింటికొచ్చెయ్యండి. కనీసం కొంతకాలం దాకా మా యింట్లో వుండండి. భోజనాలు వేరే వండుకోండి కావాలంటే ఆ చుట్టుపట్ల ఏదైనా ఇల్లు చూసుకుని వెళ్ళిపోదురుగాని!"

"నేను రాను. నాకీ యిల్లు విడిచి రావడం యిష్టంలేదు. బాగా కలిసొచ్చింది నాకీ యిల్లే! కడుపునిండా ఈ వూర్లో తిండితింటున్నదికాక, ఇంటికి నెలకొక యాభైరూపాయలు పంపగలగడం అంటే మాటలా. ఇలు ఖాళీ చేసెయ్యడం నాకు ఇష్టంలేదు. కాకపోతే ఆ కుర్రాడికి నేను గట్టిగా బుద్ధిచెప్పేదాకా కుముదినిని తీసుకెళ్ళి మీ యింట్లో వుంచు."

"బుద్ధి చెప్పడమంటే ఏంచేస్తావు?"

"దేహశుద్ధి జేస్తాను, మరో రకంగా వీళ్ళకు బుద్ధులొస్తాయేమిటి?"

"నోర్ముయ్!" వారించాడు శ్యామల రావు. "అలాంటి పిచ్చి పన్లు నువ్వేం చెయ్యక, ఈ లొకాలిటీ మంచిది కాదు. లేనిపోని గొడవలు నెత్తిన వేసుకోకు మా యింట్లో వుండడం నీకిష్టం లేకపోతే మరో యిల్లు దొరికేదాకా ఇక్కడే నువ్వుండు. దొరగ్గానే ఖాళీ చెయ్యి. అప్పుడొచ్చి కుముదినిని తీసుకెళ్ళు. అందాకా మా యింట్లోనే వుంటుంది.

సాహు జవాబు చెప్పలేదు. ఆలో

చిస్తూ కూర్చున్నాడు.

"కుముదినీ! నువ్వు నీ బట్టలు తీసుకుని బయల్దేరు" అన్నాడు శ్యామలరావు.

కుముదిని అన్నవైపు చూసింది.

సాహు క్షణం ఆలోచించి జవాబు చెప్పాడు, "సరే! నువ్వెళ్ళు కుముదినీ! మరో యిల్లు చూసుకుని తీసుకొస్తాను నిన్ను" అన్నాడు

కుముదిని, శ్యామలరావు బయల్దేరి ఇంటికొచ్చారు.

సామాన్లు పట్టుకొస్తున్న కుముదినిని చూడగానే సరోజనికి ఆశ్చర్యం వేసింది. కోపం వచ్చింది. ఈర్ష్యకూడా కలిగింది.

అంటే తన పట్ల శ్యామలరావుకి ఇంత నిర్లక్ష్యమా?

తన విషయమేదీ తేలకుండానే కుముదినిని ఇంటికే తీసుకొస్తున్నాడు. ఇంతకంటే మరేం దృష్టాంతం కావాలి, శ్యామలరావుకి తనపట్ల కల నిరసనకి?

చిరునవ్వు నవ్వింది కుముదిని.

సూటిగా చూస్తూ ఎదురుగా వెళ్ళింది సరోజని.

"ఏం మీ ఇల్లు కాలిపోయిందా? ఇలా వచ్చేస్తున్నావేం?" అడిగింది.

ఆ ప్రశ్నకు కుముదిని బెంబేలుపడింది, శ్యామలరావు వైపు చూసింది.

"నీకు తర్వాత చెప్తాలే! నువ్వు లోపలకెళ్ళు కుమూనీ..." కుముదిని లోనికి వెళ్ళింది.

"ఏవిటి చెప్తారు?" అడిగింది.

ఇలా అటకాయించడం శ్యామలరావుకు ఆశ్చర్యం వేసింది.


"అక్కడ ఒక్కతే వుంటోందిగదా? సాహూ పగలంతా బైటికి పోతాడు. ఇంటి చుట్టూ పోకిరీ వ్రాళ్లు..." పరిస్థితి వివరించాడు.

"ఓహో! ఈ యిల్లాలి పాతివ్రత్యం ఎక్కడ చెడిపోతుందోనని పాపం ఇంటికి తీసుకొచ్చారన్నమాట! కాస్త ఓపికపడితే సరిపోయేది కదండీ? ఎన్నాళ్ళు? మరో వారం పదిరోజుల్లో నేను ఎలాగా పోతాను కదా? ఈ లోపునే మీ మంచితనానికి ఈ మచ్చ తెచ్చుకున్నారేం మీరు?"

సరోజని మాటల్లో వ్యంగ్యం స్ఫురించింది శ్యామలరావుకి. దుర్భరమనిపించింది. తను చేసే ప్రతి పనికీ విపరీతార్థాలు వస్తుండడం సహించలేకపోయాడు.

"నోర్ముయ్. కొంచెం తెలివిగా మాట్లాడు, ఆపదలో ఇంటికొచ్చినదాన్ని పట్టుకొని ఆలాంటి మాటలంటావేం?" చిరాకుపడ్డాడు.

"గబుక్కున ఉలికిపాటొస్తే మీ తప్పు మరింత బుజువైపోతుంది." తన మాటనే సాగదీసింది సరోజని, "మీ ఎత్తుగడ నాకు తెలుసును. ఇలా కుముదిని తీసుకొస్తే నేను ఈర్ష్యపడిపోతానని, బాధపడిపోతానని, లొంగిపోతాననీ? అంతేనా? పోకిరీ వ్రాళ్ళ సాకెందుకండీ? భయమెందుకూ? దర్జాగా మజా చెయ్యడానికే మీ పాత ప్రియురాల్ని పట్టుకొచ్చినట్టు చెప్పకో



లేరు మీకు?'.

"సరోజనీ!" శ్యామలరావు గర్జించాడు. గద్దించాడు.

"పిచ్చి పిచ్చిగా వాగకు. నువ్విలా కాట్లకుక్కలాగ మీద పడతావని తెలిస్తే చచ్చినా రానియ్యకపోదును కుముదినిని. సాహూ చిందులు తొక్కుతున్నాడు. 'చంపుతాడో చస్తాడో' అన్నంత భయంకరంగా వున్నాడు. విడిచి, కుముదినిని తీసుకొస్తే పరిస్థితి చక్కబడుతుందని చేశాను! మరే దురుద్దేశంతోనూ తీసుకురాలేదు."

అని లోపలికి వెళ్ళాడు.

సరోజనికి నమ్మడమే శ్రేయస్సనిపించింది.

కాకపోయినా తనకేం!

ఎలాగా కాబోయే దంపతులు వాళ్ళు. లోపలికెళ్ళి కుముదినికి కావలసిన సదుపాయాలు చూసింది. భోజనానికి వేరే ఏర్పాటు చెయ్యబోతే అక్కర్లేదంది కుముదిని. వాళ్ళతో భోజనం చెయ్యడానికి తనకు అభ్యంతరం లేదంది.

నాలుగు రోజులు చాలా బరువుగా గడిచాయి.

కుముదిని మనసిక తనకేం పట్టనట్టు ప్రవర్తించబోయినా, సరోజనికి సాధ్యపడలేదు. ఏదో ఆరాటం

శ్యామలరావు కుముదిని గదిలో కావలసిన దానికంటే అరనిముషం ఎక్కువ గడిపినా భరించలేకపోతుంది సరోజని.

ఒక్కర్తీ ఏకాంతంగా గడపడం నేర్చుకోబోయింది. ఎవరితోనూ సరిగా మాటాడక, సఖ్యంగా మెసలక – దేని కోసమో ఎదురు చూస్తున్నట్టు గడు-

పుతూ రోజులు వెళ్ళబుచ్చసాగింది.


"ఏం అలాగున్నావు?" ఒకమారు శ్యామలరావడిగాడు.

"ఏం ఎలా వున్నాను?"

"అదిగో ... అలా వున్నావు మరి...." అన్నాడు నవ్వబోతూ. గానీ సరోజని విరాగ్గా లేచి అక్కడినుండి వెళ్ళిపోబోయింది.

"అదేఁవిటి? పిలుస్తూంటే వెళ్ళి పోతావేం?"

"నన్నెందుకండీ పిలవడం? అదిగో కుముదిని! వెళ్ళండి. కబుర్లు చెప్పండి. పాపఁ! దిగులు పడిపోతుంది కదూ? అనాథ కదా? నాకేం? నాకేం తెగులు? నా కోసం మీరేం కంగారు పడి



పోకండి!" అనేసి రుస రుస వెళ్ళి పోయింది.

ఆ రోజు సాయంత్రఁవే కుముదినిని బయల్దేరదీసి సాహూ వుంటున్న ఇంటికి పంపేశాడు శ్యామలరావు.

తీరా కుముదిని వెళ్ళిపోయాక సరోజనికి జాలివేసింది.

"ఏం, పంపించేశారేం? వాళ్ళకి ఇల్లు దొరికిందా?"

శ్యామలరావు మాట్లాడలేదు.

"ఎక్కడ దొరికిందండీ?" కుతూహలంగా అడిగింది.

"మాటాడకు సరోజనీ!" అసహ్యించుకుంటూ పక్కకి జరిగాడు. "ఉన్నన్నాళ్ళూ కొంపలు మునిగిపోయినట్లు గొడవ చేసి ప్రయాణం కట్టించావు. తీరా వెళ్ళాక ఏదో మహాపాపని రొదుకు? పోయింది. పాత కొంపకే పోయింది. ఎవడో ఎప్పుడో అఘాయిత్యం చేస్తే ఎందులోనో పడిచస్తుంది. నీకు పీడ విరగడైపోతుంది. లేదా ఈ లోగా ఆ సాహూగాడే తన్నులు తిని చస్తే, పాపం ఎక్కణ్ణుండి వొచ్చిందో అక్కడికే పోతుంది. దాని కర్మ," అన్నాడు తనలో తను అనుకున్నట్టు.

కుముదిని పరిస్థితికి జాలివేసినా, ఆ మిషతో శ్యామలరావు తనమీద చిరాకు పడడంకల్లా - ఉక్రోషం వచ్చింది సరోజనికి.

పోస్టుమేన్ కోసం గుమ్మంలోకెళ్ళి నిల్చుంది.

శ్యామలరావు తలపట్టుకుని కూర్చున్నాడు.

పోస్టుమేన్ తమ ఇల్లు దాటుకుని వెళ్ళిపోయాడు. (సశేషం)

కబుర్లు — చలసాని ప్రసాదరావు

"మనం ఓ పత్రిక పెట్టాలి!" అన్నాడు అప్పారావు ఓ ఆదివారం ప్రొద్దున్నే వచ్చి కూర్చుని.

"ఏం నీ కిరసనాయిల్ బిజినెస్ బాగా నడవటంలేదా?" అనడిగాను. మా వాడు అందులో హోల్ సేల్ డీలర్. కరువు కాలంలో ఓ బంగళానూ, స్కూటర్‌నూ ప్రసాదించి పెట్టిన కామధేనువులాంటి వ్యాపారమది.

"నీజోకులు కట్టిపెట్టు! జీవితం ఇంత చండాలంగా ఇంకెప్పుడన్నా వున్నదా? మనం చూస్తూ కూర్చోవలసిందేనా?" అన్నాడు అప్పారావు.

చూస్తూ కూర్చోవటం దేనికీ. ఆ ఛండాలాన్ని నీ కిరసనాయిల్తో శుభ్రంగా ఉతికి ఆరెయ్!" అన్నాన్నేను.

"అందుకే పత్రిక పెడదామంటున్నాను!"

"అయితే, ప్రజా జీవిత మురికిని మన పత్రికా చాకలి చేత ఉతికిద్దామంటావు! అంతేనా?"

"కాదనుకో! కానీ, ఉతుక్కోవటం ఎలాగో మన పత్రికద్వారా ప్రబోధించొచ్చుగా! అది మాత్రం ప్రజాసేవగాదా!

"మన్లోమాట! నీకు ఎమ్మెల్యేగానీ అవ్వాలనే ఆశకానీ పుట్టలేదుగదా!"

"మరీ అంత అన్యాయంగా మాట్లాడకు! నేనేం రాజకీయ వారపత్రిక పెడదామనుకోవటంలేదు. ఏదో ప్రజలకు కాస్త ప్రబోధాత్మకంగా ఉండే రచనల్తో ఓ సచిత్ర పత్రిక తెద్దామనుకుంటున్నాను. నీవుకూడా ఖాళీగానే ఉన్నావుగదా! ఓ ప్లాను తయారు చెయ్!" అన్నాడు అప్పారావు.

"సరే! ముందు నా ఫీజు క్రింద ప్రస్తుతానికి కిరసనాయిలు అక్కర్లేదుగానీ, ఓ నూటపదహార్లిలా పారేయ్! ఆ మాత్రం పెట్టుబడిపెట్టలేనివాడు పత్రిక నాలుగో సంచికను తీయగలుగుతాడంటే నేన్నమ్మను." అని పట్టుబట్టేన్నేను.

ఏమనుకున్నాడోగానీ పర్సుతీసి ఓ పచ్చ కాగితం టేబుల్‌మీదుంచాడు అప్పారావు.

వీడేం కాలక్షేపానికి కబుర్లుకొట్టటం లేదని నాకప్పుడు నమ్మకం కలిగింది.

"అయితే మన పత్రిక పాలసీ ఏమిటి?

లక్ష్యమేమిటి? ఇది తేలితేగానీ మనది గుర్రంగా ఉండేదీ, గాడిదలా ఉండేదీ తేల్చటం కుదరదు" అన్నాన్నేను.

"గుర్రం పత్రికలకి, గాడిద పత్రికలకి తేడా ఏమిటి? అసలవి ఎలా వస్తుంది?" అని గద్దించాడు వాడు.

"గుర్రంపత్రికలకు ప్రసిద్ధి జాస్తి, అమ్మకాలెక్కువ. పేవ్‌మెంటు దుకాణాల్లో తోరణాలుగా వేలాడుతూ రంగుల్లో మెరిసిపోతూంటాయ్ చూశావా? అవి గుర్రం పత్రికలు. పంచకళ్యాణిలా అవి వెలిగిపోతూంటాయ్. వాటికి ఏ చీకూ చింతా లేదు, కాస్త పచ్చగడ్డిని కడుపులో నింపుకుని ప్రజల మధ్యకు పరుగెడుతూంటాయ్. ఇహ గాడిద పత్రికలంటావా? వాటికి కొన్ని ఆదర్శాలంటూ [illegible]. ఇందాక అనుకున్నామే! [illegible] జీవన మురికిని ఉతికి ఇస్త్రీ చేయడమే తమ లక్ష్యం [illegible] మురికి మూటలమోత [illegible] కాదంటావా? [illegible] వాడా? ముందు [illegible]."

"ఏదయితే బాగుం[illegible]?"

"గుర్రం పత్రికల్ని [illegible]క్కువ. కాని చదివే[illegible]క్కువ. [illegible] పత్రికల్ని పొగిడే వాళ్లెక్కువ ఫ్రీగా ఇచ్చినా చదివే వాళ్లు తక్కువ."

"ఎడిటర్‌వి నువ్వేగదా? నువ్వే తేల్చు గుర్రాన్నెక్కుదామో? గాడిద నెక్కుదామో? నా మట్టుకు నాకు నేను పెట్టే డబ్బు తిరిగి వస్తేచాలు."

"ప్రజాసేవ అన్నతర్వాత నీ పెట్టుబడి మళ్లీ నీ జేబులోకే భద్రంగా తిరిగి రావాలంటే కుదరదు."

"అయితే మనం యువ రచయితలను, కళాకారుల్ని పైకి తీసుకురావటం పాలసీగా పెట్టుకుందాం. వాళ్ళ రచనలకు హెచ్చు ప్రాధాన్యత నిద్దాం."

"అవునవును. అలాగయితే చాలా ఖర్చులు కలిసొస్తాయి. వాళ్ళకు రెమ్యూనరేషన్లేగాదు, కాంప్లిమెంటరీ కాపీలు పంపకున్నా కోపగించుకోరు."


"అబ్బే! నా ఉద్దేశ్యం అదిగాదు. మనం పేరున్న రచయితలవీ వేసుకోవాల్సిందే. సీరియల్ శ్రీ నవల ఒకటి మన పత్రికలో తప్పనిసరిగా వుండాల్సిందే! అలాగే కార్టూన్స్లు, జోకులూ [illegible] వేద్దాం."

"ఏదిఏమైనా మన పత్రికే ఒక జోక్‌లా [illegible] ఉండటం ముఖ్యం. సీరియల్ శ్రీల నవలలకూ, క్షుద్ర శ్రీల కథలకూ [illegible] కష్టం. [illegible] నచ్చని [illegible], అవి నచ్చని వాళ్లూ [illegible] అసలు పత్రిక జోలికిరావటం మానేస్తే మన పత్రిక్కి మనమే శీఘ్రంగా మునిగిపోతాం."

"ఆ ప్రమాదం రాకుండా చూసేందుక్కాకపోతే నువ్వెందుకు ఎడిటర్‌గా? జీతం దండుగ!"

"అన్నట్లు నాకేమాత్రం జీతం ఇస్తావు?"

"ఓ ఆర్నెల్లపాటు నీవు జీతం సంగతి



ఎత్తగూడదు! ఇది మన పత్రిక! ప్రజా సేవ ఫలించాక నీ జీతం సంగతి ఆలోచిద్దాం! ఈలోగా నీకావాల్సినప్పుడల్లా ఓ డబ్బా కిరసనాయిల్ ఫ్రీగా పట్టుకుపో!"

"రచయితలకూ అంతేనా? కథకెన్ని లీటర్లిద్దామంటావు?"

"పత్రశ్రీలకు ప్రస్తుతానికి ఏమీలేము! సీరియల్ శ్రీలకు తప్పదు గనుక ఏదో ఇచ్చేద్దాం. అన్నట్టు వాళ్ళు కిరసనాయిల్ పుచ్చుకుంటారా?"

"ఏమో ఫారిన్ లిక్కర్స్ పుచ్చుకుంటారేమో!"

"అవి సప్లయ్ చేయాలంటే నా బంగ్లా అమ్ముకోవాల్సిందే! పోనీ, మా పేట లైబ్రరీలో పాత పత్రికల బైండ్లు చాలా ఉన్నాయ్! వాటిల్లో మంచి సరుకుంటుంది!"

"ఏమిటి? ఫారిన్ లిక్కరా?"

"జోకులెయ్యకు! ఈ తరంవాళ్ళు చదవని మంచి కథలు వాటిల్లో చాలా ఉంటాయ్! వాటితో మన పత్రికను నింపేస్తే?"

"అద్భుతం, నీ అయిడియా! పైగా రెమ్యూనరేషన్ల బెడదకూడా తప్పుతుంది."

"మన నూరు పేజీల్లో సగం ఈ పాత కథాఖండాల్తో నింపేద్దాం, మరో పాతిక పేజీలు కుర్రశ్రీ, సీరియల్ శ్రీల కళాఖండాలతో నింపుదాం. మరి మిగిలిన పాతిక పేజీల్లో....?"

"మనం పత్రిక పెట్టేది ప్రజాసేవకోసం గదా! ఆ పాతిక పేజీల్లో అప్పారావు దుకాణంలో కిరసనాయిల్ ఎందుకు దొరకటంలేదు? లాంటి పరిశోధనా రచనలు వేద్దాం!"

"ఏడ్చినట్టుంటుంది!"

"భయపడకు! ఆ వ్యాసం నేనే రాస్తానుగా! నీమీద ఈగ వాలనివ్వను. మీ కంపెనీ వాళ్ళు నీకు కోటా ప్రకారం

సప్లయిచేయక పోవటమే కొరతకు కారణం అని దబాయిద్దాం!"

"బాగానే ఉందిగానీ, కంపెనీవాళ్ళు మన పత్రిక్కి ప్రతి నెలా ఓ అడ్వర్టయిజుమెంటిస్తామని ప్రామిస్ చేశారు! మరి నువ్వలా రాస్తే ఆ ఛాన్సు ఎగిరిపోగా, నాడీలర్ షిప్ కూడా.........!"

"అదీ పాయింటే! అయితే ఈకొరతకు కారణం వాళ్ళు కాదు, నీవూ కాదు రైల్వే వాళ్ళు వాగన్స్ సరిగ్గా సప్లయిచేయక పోవటం కారణం! కనుక ఈ దుర్మార్గ ప్రభుత్వం నశించాలి! ఈ బూర్జువా రైల్వేలను అప్పారావుగారి కిర్సనాయిల్తో తగలెట్టాలి అని ఓ ఘాటు ఘాటు వ్యాసం రాసిప్రజాసేవ చేసేద్దాం."

"ఆ రైల్వే ఆఫీసరు నాక్లోజ్ ఫ్రెండు. వాడు నాక్కావాల్సినన్ని వాగన్లు ఇస్తూనే వున్నాడు, అదీగాక మనపత్రిక్కి 'రైల్వేలు ప్రజల ఆస్తి' అంటూ ప్రతి నెలా జ్ఞాపకం చేస్తూ ఓ అడ్వర్టయిజుమెంటు ఇప్పిస్తానన్నాడే!"

"అయితే, రైల్వేవాళ్ళనుకూడా పతివ్రతల జాబితాలో చేర్చేయాల్సిందే! పోనీ, కిరసనాయిల్ కొరతకు కారణం రైల్వేనుండి నీగోడౌన్కు సకాలంలోరవాణా చెయ్యని మీ లారీ కంట్రాక్టర్లేనని రాసేద్దాం!"

"అదెలా కుదురుతుంది. ఆ లారీ కంపెనీ మా బామ్మర్ది దగ్గర బంధువుది. వాళ్ళు ప్రతి నెలా మన పత్రిక్కి "ప్రగతి పథంలో మా లారీలు" అంటూ ఓ అడ్వర్టయిజుమెంటిస్తామని ప్రామిస్ చేశారు కూడా."

"అయితే మనం ప్రజాసేవ చేయటం కష్టమే పోనీ, సినిమాల్నే పత్రికా తిట్టటం లేదుగదా! మన పాఠకులకి తిట్టు కవిత్వం చాలా ఇష్టం. ఆ పాతిక పేజీలూ తాజా సినిమాల్ని తిడుతూ హాట్ హాట్గా రాసి పారేద్దాం."

"అదేం కుదరదు. అలాగయితే నా బంగ్లానే కాక స్కూటర్నికూడా అమ్ముకోవాల్సిందే. సినిమావాళ్ళంతా నాకు తెలిసిన వాళ్ళే. వాళ్ళ అడ్వర్టయిజుమెంట్లులేకుండా మన పత్రిక బ్రతుకుతుందనే నీఉద్దేశ్యం!"

"ప్రజాసేవ చాలా కష్టంలా కనపడుతోందే! ఇంత ఖర్చు ఎందుక్కానీ, బజార్లో ఓ గుర్రం పత్రిక తెచ్చి అదెలా ఉంటే అలా తయారుచేసేద్దాం మన పత్రికని, సినిమా వాళ్ళు అలాగే చేస్తుంటారు."

"బాగుంది, నీ అయిడియా. ఇదిగో! ఈ పదహార్లుకూడా ఉంచుకో! మంచి సలహా ఇచ్చావ్!" అంటూ లేచాడు అప్పారావు!

"మరి నా జీతం సంగతి ఏంచేశావ్?"

"ఏమనుకోకు, ఈ మాత్రానికి ఓ ఎడిటరూ, వాడికి జీతమూకూడా ఎందుకు దండుగ! ఆమాత్రం మా అమ్మాయి చూసుకోగలదు. బియ్యే ప్యాసయి ఊరికే కూర్చుంది. పత్రికలూ గట్రాబాగా చదువుతూంది లే. ఆపైన నువ్వున్నావుగా సలహాలిచ్చేందుకు. నీరుణం ఉంచుకోనులే. అవసరం వచ్చినప్పుడల్లా కంట్రోల్ రేటుకే కిర్సనాయిల్ ఇస్తూంటానుగా."



ఆశయం

అరుంధతీసుబ్రహ్మణ్యం

ఆల్లనల్లన గాలికి కొబ్బరి ఆకులు కదలాడుతున్నాయి. చల్లని గాలి శరీరానికి తగిలి పులకింపచేస్తోంది వాతావరణం, ఇంతలోనే విసురుగా వీచిన గాలికి పైట చెంగు ఎగిరి ఆమె ముఖాన్ని కప్పి దోబూచులాడింది.

చెదిరిన ముంగురులను సవరించుకొంది. పమిటను బిగించి, నడుం చుట్టూ చుట్టింది. ఇంతసేపూ తానేం చేస్తోంది? ఎక్కడుంది? ఎందుకీ ఆలోచన? అన్నిటికీ సమాధానం నిట్టూర్పే కనిపించిందామెకు.

అవును! నిట్టూర్పుగాక మరేం మిగులుతుంది? కన్నె వయసులో కోరికలు చెల

కోరటం తప్పా? ఆ కోరికల అల్లిబిల్లి లోకంలో విహరించటం తప్పా? ఏది తప్పో? ఏది ఒప్పో? తెలియక కొట్టు మిట్టాడుతోంది మనసు. తన యీడు వారప్పుడే యిల్లాండ్రుగా, తల్లులుగా స్థిర పడిపోయేరు. హుః తనకే!

తనకేం తక్కువయిందని? నలుగు రున్న యింట్లో పుట్టింది! తనకే లోటు లేకుండా తల్లిదండ్రులు పెంచేరు. వయసు, వయసుతోపాటు కోరికలు పెరగసాగాయి. దీనికి తోడు అందం జోడైంది. కాని - కావి కావలసిందే తక్కువ!

* * *

రామనాధంగారి మూడో కూతురు జ్యోతి. పెద్ద అందగత్తె కాకపోయినా అందమైన పిల్లనే అంటారంతా! స్కూలు ఫైనల్ పూర్తయినప్పటినుండి తల్లి పెళ్లి చేయాలని భర్తను పోరు పెడుతూనే వుండేది.

"తొందరెందుకే! మన అమ్మాయికేం తక్కువ, అంటూనే కాలేజీలో చేర్పిం చారు. బుద్ధిగా కాలేజీకి వెడుతూ ఒక్కొ క్కమెట్టే గట్టెక్కింది. బి. ఎ. పూర్తి చేసింది. 'హమ్మయ్య' అనుకుంది తను. అనుకున్న పని పూర్తి చేసినందుకు ఆనందం వెల్లివిరిసింది తండ్రి ముఖంలో. ఇప్పటికేనా పెళ్ళి ప్రయ త్నాలు చేస్తారా? లేదా? అంటూ నిలదీసి అడగసాగింది తల్లి. వీరందరినీ చూసి వింతగా నవ్వుకుంటూ, కాలెండరు కాగి తాలు గల గల తిరగసాగాయి.

ఆ రోజు రామనాధం బంధువైన జగన్నాధంగారు వస్తూనే 'రామం! నువ్వింక పెళ్ళి మాటేదైనా తలపెట్టున్నావా? లేదా?' అంటూ, వచ్చి వరండాలోనే వున్న వాలు కుర్చీలో కూర్చుంటూ, ముక్కు పొడుం డబ్బా లాల్చీ జేబులోనుండి తీస్తూ అన్నారు.


ఆయనగారి మాటకు ముందు విస్తు పోవటమయినా, ఆ తరువాత సర్దు కున్నారు రామనాధంగారు!

"అలా నలుగురు అడిగితేనే ఆ మనిషి బుఱ్ఱకెక్కదు, అంటున్నట్లుగా చూస్తు న్నాయి రామనాధంగారి అర్ధాంగి సుమిత్రమ్మ చూపులు. అందరి మాటెలా వున్నా, యింట్లో పెళ్లి జరగాలి, లడ్డూ లన్నా తినాలని నోరూరించుకొంటున్నారు చిన్నపిల్లలు.

"ఛా! పొండర్రా! వెఱ్ఱి చూపులూ మీరూనూ," అంటూ గదమాయించి వారి సపతలకు పంపి, వారి సంభాషణలను వినటానికై పిల్లిలా తలుపునాటున నక్కింది జ్యోతి.

"అన్నగారూ! మంచి సంబంధం వుంటే చెప్పుమరూ!" అంటూ అసలు రంగంలోకి దిగింది సుమిత్రమ్మ.

"సుమిత్రమ్మా! మన వాళ్ళే! పిల్లాడు బుద్ధిమంతుడు. యోగ్యుడు. చదువుకున్న వాడు! మన పిల్లంటావా, జ్యోతి జ్యోతే! ఈ సంబంధం కుదిరితేనా అదృష్టవంతు



లమే!" అంటూ ఆగారు. భర్త ముఖం కేసైనా చూడకుండా వెంటనేఅందుకుంటూ "మీరే అన్ని ఏర్పాట్లు చెయ్యండన్నయ్యగారు! ఆయనకేం శ్రద్ధలేదు." అంటూ అప్పుడే పెళ్లి నిశ్చయమయినంత సంబర పడిపోతూ అంది సుమిత్రమ్మ.

"మనవాడు సరేనంటే ఎంతసేపూ? రేపే ఏర్పాట్లన్నీ చేసేస్తాను,' అన్నారు పెద్దమనిషిగా.

"మీరంతగా చెప్తుంటే ఎలా కాదన గలను? మీరు, మీ చెల్లెలు ఒకటయినాక, నాదేం వుంది?"

"అదేమిటోయ్! ఇది నీ పిల్ల వ్యవహారమని గుర్తుంచుకో!" అంటూ ముక్కు-పొడుం పీల్చుకున్న చేతిని తుండుగుడ్డకు తుడుచుకుంటూ అన్నారు.

ముగ్గురూ సరేనంటే, సరేననుకోవటం విని, జ్యోతి తుర్రున గదిలోకి జారుకుంది.

• • •

ఇల్లంతా హడా విడిగా వుంది. అగరు వత్తుల వాసన గుబాళిస్తోంది. అటూ, యిటూ అర్థం కాని కంగారుగా తిరుగుతున్నారంతా!

జ్యోతి కళ్ళెదుట సుందరాకారుడు నిలబడ్డాడు. సిరిని చూపించే ఆ విగ్రహం, చెదిరే ముంగురులు. చిలిపిగా నవ్వే ఆ కళ్ళు—ఓహ్! 'అమ్మాయ్! జ్యోతీ లే, అవతల పెద్ద మనుషులొచ్చారు,' అంటూ తల్లి భుజం తట్టి లేపేదాకా ఆ సుందర మూర్తిని కనులనిండా ప్రతిష్ఠించుకుని తన్మయురాలైయింది.

"పిల్లకు యింటి పనంతా వచ్చునండి. బి. ఎ. చదివింది," అంటూ యింకా చెప్ప బోతున్న సుమిత్రమ్మకు అడ్డువస్తూ, మధ్య వర్తిగారైన, జగన్నాధంగారు "జ్యోతీ: ఒక్కసారి పిల్లాడిని నువ్వూ చూడమ్మా:" అంటూ దగ్గరగా వచ్చి అన్నారు. ఆ మాటలకు సిగ్గుపడుతూ చిరు భయంతో తలెత్తి, కళ్ళను పైకి లేపి, తనూహించిన సుందరాకారుణ్ని చూడ ప్రయత్నించింది. ఇద్దరి కళ్ళు కలుసుకున్నాయి. మనసు లేవేవో మూగగా మాట్లాడుకున్నాయి. అందరి ముఖాల్లో సంతృప్తి కనిపించింది. అన్నీ పూర్తి చేసుకుని పెళ్లి పెద్దలు లేచారు.

"ఇంటికెళ్లి విషయం వ్రాస్తామండి" అంటూ యిల్లు వదిలారు వారు.

జగన్నాధంగారి ద్వారా, పిల్ల వారికి నచ్చిందని తెలుసుకొని అందరి మనసులు ఒకింత తేలికపడ్డాయి.

* * *

వారం రోజులు గడిచాయి. పోస్టు మేన్ కోసం ఎదురు చూడటం అలవాటు అయిన పనులలో ఒకటయింది. ఓ మధ్యాహ్నంవేళ, ఎండలు విపరీతంగా కాచే వేళలో, గాడుపు వీచే సమయంలో, ఓ కవరందుకుంది జ్యోతి.

మిస్ జ్యోతిగార్కి,

మిమ్మల్ని చూడటంతోనే నాకెంతో ఆనందం కలిగింది. నాకు ఎంతో బాగా నచ్చారు. మా వాళ్ళకు కూడా అంతే! ఇంత చొరవగా నేనెందుకు వ్రాస్తున్నానో మీ రూహించలేరు. నా కెప్పుడూ ఎదుటి వారితో ఫ్రీగా మాట్లాడటం అలవాటు. మనం కాబోయే .... అందుకనే చెప్తున్నా మీరు ఎం. ఎ. పూర్తి చేయండి. వివాహ మయితే చదువుమీద శ్రద్ధ తగ్గిపోతుంది. నాకూ విదేశాలకు వెళ్ళేఅవకాశాలున్నాయి. అప్పటికేమో మీ చదువు పూర్తవుతుంది. అప్పుడు .... అంతవరకూ నేను మీకై ఆగగలను. ఈ విషయం తెల్పటానికే ఈ చొరవ తీసుకున్నాను. ఇంతే

ఇట్లు

ప్రసాద్.

ఉత్తరం సాంతం చదివిన జ్యోతికి ఆనందం, విచారం రెండూ కలగాపు లగంగా వచ్చి ఉక్కిరి బిక్కిరయింది. నచ్చినందుకు, తనకోసం అంతవరకు వేచి వుంటానన్నందుకు ఆనందంకాక మరేమిటి?

కాని....తను పై చదువు ఎలా చద వాలి? ఆ ప్రశ్నే ఆమెను క్రుంగదీసింది. ఆ ఉత్తరాన్ని తండ్రికి అందించింది.

"చాల్లెండి: ఈ మాత్రం సంబంధం యింకరాకపోదు. నచ్చితే చేసుకోవాలి గాని యిదేం కోరిక, మరీ చోద్యంగా వుంది.' అంటూసుమిత్రమ్మ సాగదీసింది.

'ఇందులో అంతగా అనుకోవలసిం దేముందే! అతనికి మనసులో వుంది వ్రాసేడు. అయినా కాదని అతనూ అనటం లేదుగా! విదేశాలకు వెళ్లే కుర్రాడు ఎం.ఏ

అయిన పిల్లను కావాలనటం తప్పా?' అంటూ భార్యను మందలించాడు.

'అబ్బే! వారు కోరటం తప్పు లేదు, మనం కాదనటం కూడా తప్పులేదు....'

'చాల్లే....' అన్నాడు భార్య సుద్దేశిస్తూ.

అప్పటికే జ్యోతిలో అనేక ఆలోచనలు తరంగాలుగా వచ్చి ఎగిసి, ఎగిసి పడ్తున్నాయి. ఎటూ తాను నిలబడలేక పోతోంది. రెండు రోజులు తీవ్రంగా యోచించి, 'నాన్నా. నేను ఎం. ఏ. చదవదలచుకున్నాను,' అంది. ఆయన ఆశ్చర్యానికి అంతులేదు. 'అమ్మా జ్యోతి. నువ్వా' అని మాత్రం అనగలిగేరు. 'అవునని' మాత్రం అని లేచి వెళ్ళిపోయింది.

* * *

రామనాథంగారిది చెప్పుకునేంతటి విశేషమున్న కుటుంబం కాదు. సంతానం ఆరుగురు. పెద్ద పిల్లలిద్దరికీ కావలిసిన వారితోనే సంబంధం కలుపుకున్నారు. పెద్దగా ఖర్చు కాలేదు. మూడోది జ్యోతి మిగతా ముగ్గురిలో ఎవరూ చేతికి అంది వచ్చిన వారు కారు. ప్రతినెలా ఆటూ పోటూ పడుతూనే సంసారాన్ని నెట్టుకుంటూ వస్తున్నారు. అలాగే జ్యోతిని బి. ఏ దాకా చదివించ గలిగారు. ఇంకా యీ చిన్న పిల్లలనెంతదాకా చదివించ గలరో ఆయనకే తెలియదు. ఇలాంటి వ్యక్తి పెళ్ళిలా చేయగలడు? అదీ సమస్య ఆయనలాంటి మధ్య తరగతి మనిషికి కాని ఆశను చంపుకోలేరుగా!

* * *

తల్లి పోరు పెట్టున్నా వినక, తండ్రి పరిస్థితి తెలిసికూడా, జ్యోతి ప్రయివేటుగా పరీక్షకు కట్టింది.

తెలిసిన నలుగురి పిల్లలకు ప్రయివేట్లు చెప్తూ, స్నేహితులవద్ద పుస్తకాలు తెచ్చుకుని కాలంతో పోరాడుతూ జ్యోతి ఎం. ఎ. పట్టభద్రురాలయింది. రామనాథం గారి ఆనందానికి అవధుల్లేవు. ఇంతకాలం పడిన శ్రమంతా మరిచిపోయి. ఊహా జగత్తులో తేలిపోయింది జ్యోతి!

* * *

అదే ముఖం, అదే నడక ఆమెకు చేరువగా వచ్చి నిలబడింది. వీచే గాలికి చెదిరిన క్రాపింగును సరిచేసుకుంటూ.

'జ్యోతీ!' తియ్యగా, మెత్తగా వినబడింది.

'ఊఁ!' మందంగా అంది.

'నా కోరిక తీర్చి, నా ఆశల శిఖరాల నందుకుంటున్న నిన్ను ...' ఆగిన అతని వైపు రెప్పలెత్తి చూస్తూ,

'ప్రసాద్!'

'ఊఁ....'

'నాకై యింతకాలం ఆగిన నిన్ను ఎలా పొగడాలో—'

'ఉష్! నా కంతా తెలుసులే! అంతలా నన్ను ఎత్తితే, తిరిగి నిన్ను నిజంగానే ఎత్తవలసి వస్తుంది.'

'ఉష్! నలుగురూ వింటారు!' అంటూ చూపుడు వేలును నోటికి, ముక్కుకు తగిలించి అంది.

'వచ్చే నెల స్టేట్సుకు వెడదాం. ఈ లోపుగా హనీమూన్ ట్రిప్పు ఎక్కడికెళ్లాలో చెప్పు!' అంటూ ఆమె బుగ్గలపై వ్రేలితో రాస్తూ అన్నాడు.

'ఇప్పటికే నా మనసు ఆనందంతో నిండిపోతోంది. ఇంక నేనేమీ చెప్పలేను ప్రసాద్.' అంటూ అతని విశాలమైన ఛాతీమీద వాలిపోయింది.

'జ్యోతీ!' మెల్లగా అంటూ ఆమెను హృదయానికి అద్దుకుంటూంటే, ఆమె శరీరం గాలిలో తేలిపోతోంది.

'అక్కా! అక్కా!' అంటూ పిలిచే తమ్ముడి కేకతో ఉలిక్కిపడి తలెత్తింది. తనున్నది ఎక్కడ? ఇంతసేపూ తనెక్కడ విహరించిందో గుర్తుకు తెచ్చుకుని,

ఓహో! ఇదంతా కలా? ఈ స్వప్నం లోనా తాను తిరిగింది? ఈ ఆనందమంతా ఊహా లోకంలో పొందినదా? వెంటనే సిగ్గు దొంతరలు ముంచుకు రాగా, ఎరుపెక్కిన బుగ్గలతో తమ్ముని వైపు చూస్తూ 'ఏరా! అంత గట్టిగా పిలిచావ్' ఆమె స్వప్నం చెదిరినందుకు విసుగ్గా ముఖం పెట్టి అడిగింది.

'మరేమోనే! నీకు ఉత్తరం వచ్చిందే' అంటూ అందించి, తుర్రున వెళ్లిపోయాడు. తన కోరిక తీరే శుభసమయం ఆసన్నమవుతోందా? అనిపించింది. అడ్రసు రామనాథంగారి పేర వుంది. తనకని ఎలా చెప్పాడబ్బా? అనుకుంటూనే తల్లి పంపించిందేమో అనుకుంటూనే కవరు చింపింది.

రామం!

నువ్వు నీ పిల్ల పెళ్లి విషయంలో అలస్యం చేసేవు. ఎంత చెప్పినా నిర్లక్ష్యం చేసేవు. ప్రసాద్ పెండ్లి పత్రిక యిందులో పంపుతున్నాను. అతను రెండు నెలల క్రితమే వివాహం చేసుకుని విదేశాలకు వెళ్లిపోయాడు. అతనే వస్తాడనుకున్నావే గాని, అతని చుట్టూ తిరిగే మనుషుల గురించి నువ్వు ఆలోచించలేకపోయావు. అయిందేదో అయింది. ఇందులో యింకో



జాతకం పంపుతున్నా. చూసి చెప్తే ప్రయత్నిస్తా.

ఇట్లు
జగన్నాథం.

చేతిలోని ఉత్తరం జారి క్రిందపడింది. తల గిర్రున తిరిగింది. కళ్ళు బైర్లు కమ్ముతున్నాయి.

అవును! తానెందుకుగాను అతనికోసం వేచి చూచింది? నిజంగా అతని కోసమే తానీ చదువు చదివిందా? అతన్ని తన వానిగా నిశ్చయించుకునే కలలు గనిందా? ఏది ఎందుకుగాను చేసింది? ఎవరి కోసం చేసుకుంది? ఏ ప్రశ్నకు జవాబు దొరకక నేలమీద పడుకొని వలవలా కన్నీరు కార్చింది. ప్రసాద్ యీ మోసానికి ఎలా దిగాడు. అయినా తన పిచ్చిగాని ముక్కూ-ముఖం తెలియని వ్యక్తి రాసిన మాటల కంత విలువ తనివ్వటం ఏమిటి? పై చదువు చదవాలని, లేని తలంపు ఆతనా కోరిక తెల్పటంతో చిగిర్చి, శాఖలై, ఎంతో ఎత్తు ఎదిగిపోవటం దేనికి? తనకు జరగవలసిన శాస్తే జరిగిందనుకుంటూ విలవిల్లాడే మనస్సును అదుపులోకి తెచ్చుకోసాగింది.

* * *

తల్లి తిట్లు, తండ్రి నీరసం ఆమెను క్రుంగదీయసాగాయి. నెల రోజులు నిద్రాహారాలు మాని ఆలోచించింది. వివాహం చేసుకోనిదే స్త్రీ బ్రతకలేదా? ఆ భర్త అడుగు జాడల్లో నడవందే స్త్రీగా జీవితం

నెట్టుకురాలేదా? తోడులేనిదే ఒంటరిగా ప్రయాణం చేయలేదా? తోడు ఎవరెంత కాలం రాగలరు? ఆ తరువాత గతి? ఏమీ లేని వారి గతేం కావాలి?

పిచ్చి పిచ్చి ఆలోచనలతో గడిపి, చివరకు తాను బ్రతకాలి. తనవారి కోసం, తనకోసం, తోడు లేకుండా యీ నావని నడిపించి తీరం చేర్చే బాధ్యత తాను స్వీకరించి, ఆ ప్రసాద్‌లాంటి వాళ్ళ కళ్ళు తెరిపించాలి. స్త్రీ ప్రళయ స్వరూపిణి; శాంతమే ఆమె సొత్తు కాదు. ఉగ్ర రూపిణియై జగాన్నంతా వణికించే రుద్ర మూర్తి.

డాక్టరుగా ఒక కోణం లాయరుగా మరో దిక్కు, వారనారిగా మరోవైపు, పరిపాలనా దక్షురాలిగా, యోగినిగా సాత్వికురాలిగా, ఓహ్ ఒకటేమిటి, అన్ని దిక్కులనుండి కదిలించివేసింది స్త్రీ రూపం.

ఇంకగా పురోభివృద్ధి చెందిన స్త్రీ ఒంటరిగా జీవించలేదా! తనలోనే ప్రశ్నించుకుంది!

* * *

తండ్రి రామనాథంగారి కృషి వల్ల, జ్యోతి శ్రమపడి పి.హెచ్.డి. కానిచ్చింది ఇంటి చాకిరీచేస్తూ, తన విద్యలో ఆశక్తి కనబరుస్తూ ఆమె స్వయంకృషితో పైకి వచ్చింది.

* * *

ఆ రోజు విమానాశ్రయం చేరుకుంది. తల్లిదండ్రులు ఆనందబాష్పాలతో వీడ్కోలిస్తున్నారు.

"అమ్మా! నీ కూతురు ఒంటరి కాదమ్మా! మీరింతా వుండగా, యింతమంది స్నేహితులుండగా, నాకేం దిగులులేదు వెంటనే వచ్చేస్తాగా!" అంటూ తల్లి చేతిని గట్టిగా నొక్కి విడిచింది.

"జ్యోతీ! ఉత్తరాలు వ్రాస్తూవుండూ; అంటున్న తండ్రికి టా, టా, చెప్తూ, విమానంవైపు నడకసాగించింది. మెల్లగా గాలిలోకిపోతున్న ఆ విమానంతోపాటు ఆమె మనసుకూడా ముందుకు పరుగులు తీసింది.

* * *

హాలులోకి అడుగెడ్తున్న జ్యోతిని ఒక వ్యక్తి గుర్తుపట్టించి చూడసాగాడు.

"హల్లో! ప్రసాద్! అంటూ జ్యోతి పలుకరించింది.

అతను రెప్పలు టపటపలాడిస్తూ "జ్యోతీ", అన్నాడు.

"ఇక్కడికెలా వచ్చావనికదూ! అంటూ అన్నట్లుగా చూసిందతనివైపు.


"అదే—యిక్కడికి!"

"అదేం పెద్ద ప్రశ్నకాదులే ప్రసాద్! ఆనాడు నువ్వు చూపించిన తిరస్కారమే నన్నింతదానిగాచేసింది ఇంతకూ మీ శ్రీమతి————!

అతని ముఖం పేలవంగా మారిపోయింది. తలవంచుకుంటూ

"లేదు...."

ఆమె ఆశ్చర్యంగా చూస్తూ—



"అంతే;

"లేచి వెళ్ళిపోయింది జ్యోతీ;' నుదురు పట్టుకుంటూ అన్నాడు.

"ప్రసాద్! ఆమెకిష్టంలేదా;"

"జ్యోతీ! ఇటురా, అక్కడ కూర్చుని మాట్లాడుకుందాం!" అంటూ నడుస్తున్న అతన్ని అనుసరించింది.

తిరిగి మనసు అతని వైపు లాగుతోంది! ఏ ఆకర్షణకో తాను లోబడిపోతోంది. తానిక్కడకి వచ్చిన ఆశయం వేరు! ఇప్పుడు జరగబోయేది వేరు! తొందర పడితే—;

'పరధ్యానంగా వున్నావ్;' అంటూ ఒక కుర్చీలో కూర్చున్నాడు. చాలా నిశ్శబ్దంగా ఎవరి పనులు వారు చేసుకునిపోతున్న వారిని చూస్తూ, ఇంత నియమాన్ని పాటించేవారిలో, నీతికి కట్టుబడే స్వభావం చాలా తక్కువెందుకు?; అనిపించిందామెకి

అందమైన ఆ ముఖం, చిరునవ్వు చిందే ఆ లేత పెదవులు! తామరకాడ లాంటి, ఆ వేళ్లు, ప్రసాద్‌ను పరవశింప చేశాయి.

"జ్యోతీ!;

ఇదే పిలుపు ఆ రోజు తన స్వప్నంలో వినిపించి, తన నెక్కడికో తీసుకుని వెళ్ళిపోయింది. తిరిగి అదే—;

"జ్యోతీ! నిన్ను కాదని నేను వేరొక వివాహం చేసుకున్నందుకు మన్నించు!"

"ఇప్పుడిదంతా దేనికిలే!;

"నా మనసులో నీ రూపం ఇంకా నిలిచేవుంది." గుండెలపై చేతులుంచు కుంటూ అన్నాడు.

"అంతటివాడివి, నన్ను దగా చేయటంలో అర్థం?"



"అక్కడే బోల్తా పడ్డాను. ధనానికి ఆశించాను. పెద్ద చదువు చదవాలంటే డబ్బు! అందుకే—"

"మరి నేనెలా చదివానో తెలుసా?"

'ఆ' అన్నాడు. తిరిగి అందుకుంటూ,

"ఆమె ఆంగ్లోయిండియన్‌ది. స్నేహం మారి ప్రణయంలో దిగింది. నా డబ్బుపైనే ఆమె కన్నుందని నేను తెలుసుకోలేక పోయాను.

"అదంతా యెందుకులే;—

"ఒక మాట....:

"చెప్పు,"

"నీకభ్యంతరం లేకపోతే—;

"పెళ్ళిచేసుకుంటారు. అంతేనా?;

అవునన్నట్లుగా వున్నాయి అతని చూపులు.

ఆమె అతన్ని పరిశీలించి చూసింది ఏదీ మార్పు కనిపించలేదు. మనసు వశం తప్పకుండా గట్టిగా నొక్కుకుంటూ, యీ బంధంలో ఇరుక్కుని, తను ఆశయ విరుద్ధంగా బ్రతకటానికి మనసంగీకరింపలేదు జ్యోతికి

"ప్రసాద్! లాభంలేదు. ఆరోజే నువ్వు వచ్చివుంటే నాకోరిక తీరేది. కాని సమయం మించిపోయింది. నీ మాటలు నమ్మి, తిరిగి ఊబిలోకి దిగను. ముందే ఏ ఆలోచన లేని పెళ్ళితో కలకాలం నిలవడం దుర్లభం.

ఈ జీవితం యింకొకరికి అర్పించేది కాదు. నా వల్ల నలుగురికి ఉపయోగించేవిధంగా నడుచుకో దలచాను.

ఒంటరిగా పయనించే తీరం చేర దలచేను.ఇందులోఎంతవరకూ గెలుపొందగలనో చెప్పలేను.

నా ఆశయం, ఒంటరిగా మా సంసార భారాన్ని మోస్తూ, తోడులేకుండానే నావను ఒడ్డుకు చేర్చాలనే నా కోరిక. ఇంతకన్న వివరంగానే చెప్పవలసిందేమీలేదు. వస్తా' అంటూ జ్యోతి లేచింది. అతనిపై జాలిపడటం కన్నా, అలాంటి వ్యక్తులకు తగినట్లు పాఠం చెప్పగలశక్తి ప్రసాదించు భగవంతుడా! నేను ఒంటరిదాన్ని కాదు! నీ సహాయంతో కాలాన్ని వేగంగా దాటేయగలను.; అని మనసులోనే ఆ దైవానికి నమస్కరించుకుని చక, చకా వెళ్ళిపోయింది తన గదిలోకి.

*

అసమర్థుని ఆత్మాభిమానం



సురగిరి రాఘవరావు

మహాలింగేశ్వర ఫైనాన్స్ కార్పొరేషన్ వాళ్ళు గుడినీ, గుళ్ళో లింగాన్నీ మింగేసి గుట్టు చప్పుడు కాకుండా పరారయ్యారు. ముందుగా ఏర్పాటు చేసుకున్న పథకం ప్రకారం మూటా ముల్లే సర్దేశారు.

మొదట్లో ప్రజల్లో భలే విశ్వాసం కలిగించారు. ఆకర్షణీయమైన వడ్డీ రేట్లు ఆఫర్ చేసారు. సభ్యుడిగా చేరిన ప్రతి పదిహేనో మనిషికీ ఓ 'బిగ్‌బెన్' గడియారం అని గంట కొట్టి చెప్పారు. పట్టి చెప్పటమేమిటి, మా ఊళ్లోనే నెలాఖర్న ఓ మంచి రోజు చూసి ఇరవై నాలుగు గడియారాలు పంచి పెట్టారు. వెయ్యి మంది మెంబర్లు కాగానే లాటరీ ఎత్తి 'లాండ్ మాస్టర్' బహూకరిస్తామన్నారు. అదేకాక మరో పది 'విక్కీ మోపెడ్ స్కూటర్లు, ఇరవై 'సూయింగ్ మెషీన్లు, పాతిక 'ప్రెజర్ కుక్కర్లు' ముప్పై 'ఆటోమాటిక్ ఇస్త్రీపెట్టెలు, నలభై

'ఎవర్ స్టీల్ రేజర్ సెట్లూ' ఇస్తామన్నారు.

దిక్కూ మొక్కూలేని సూరమ్మగారు, 'సూయింగ్ మెషీన్' కోసం, చాకలి చన్నప్ప 'ఎలక్ట్రిక్ ఇస్త్రీపెట్టెకోసం, కాలేజీస్టూడెంటుకామేశం'స్కూటర్'కోసం చకచకా నలుగురితోపాటూ డబ్బు కట్టేశారు. ఖర్మకాలి సూరమ్మగారికి రేజరు సెట్టూ, చాకలి చన్నప్పకు సూయింగ్ మెషీనూ, కాలేజీ స్టూడెంటు కామేశానికి ప్రెజర్ కుక్కరూ వస్తే ఏం చేస్తారో మనకు తెలియదుగాని అన్ని తరహాల వ్యక్తులను ఆకర్షించగల నేర్పు మేనేజరుకున్న మాట అక్షరాలా నిజం.

ఇన్ని బహుమతులున్నా, మీ జాతకంలో ఏదో ఇంట శని వుండి మూడో ఇంట్లోని శుక్రుణ్ని ఓ కంటితోను, పదో ఇంట్లోని బుధుణ్ని ఇంకో కంటితోనూ వీక్షించడంవల్ల ఒక్కటీ తగలకపోతే చివర్న మీ డబ్బు వడ్డీతోసహా రాజశ్రీ ఫోటో గల ఓ టేబుల్ క్యాలెండర్ కూడా ఇస్తామన్నారు! మరి ప్రజలు ఎగబడి డబ్బు కట్టారంటే వాళ్ల తప్పేముంది, చెప్పండి సార్.

ఓ శుభోదయాన అన్ని బ్రాంచీల మానేజర్లూ పలుచటి గాల్లోకి మాయమయ్యారు. డబ్బు పోగొట్టుకున్న ప్రజలు, ఆఫీసులో మిగిలిన టేబులు కుర్చీలను, తలోముక్కా ఏ నిష్పత్తిలో పంచుకున్నారనిగాని, మొగుళ్ళకు తెలీకుండా మంగళ సూత్రాలు కుదువబెట్టి డబ్బు కట్టిన మహిళలు ఓ చోట చేరి రెండో చెవికి వినరాకుండా ఏడవటంవల్ల మా వూళ్ళో మురికి కాలువలు ఎంత పొంగి పొరాయనిగాని నేను చెప్పబోవడంలేదు. సదరు 'మహాలింగేశ్వర ఫైనాన్స్ కార్పొరేషన్'లో ఇంటింటా తిరిగి రోజా చందాలు వసూలు చేసే 'శంకర్రావ్'. గురించి.

ముసలి తల్లీ, పడుచు భార్యా మాత్రమే కాక రెండు'మైగాడ్‌లూ' ఉన్న తండ్రిశంకర్రావ్. (మా వూరి కుటుంబ నియంత్రణ డాక్టరుగారు నాలుగో సంతానమంటేనే మైగాడ్ అంటారు. ఆలెక్కన శంకర్రావుకు మొత్తం సంతానం అయిదన్నమాట.)

అతడి ఉద్యోగం మాట అటుంచి అప్పుకూడ పుట్టకుండా పోయింది. ఫైనాన్స్ కార్పొరేషన్ వాళ్ళమీదున్న 'కసి' మాజీ వసూలు దారుడైన శంకర్రావు మీద తీర్చుకుంటున్నారు.

ఎవరి దగ్గరికేనా అప్పుకోసం వెళితే ఎండలో నిలేసి మంచి నీళ్లివ్వకుండా (ఇంతకు ముందయితే నీడను కుర్చీలో కూర్చోబెట్టి కాఫీ ఇచ్చేవారు) 'నాకేం తెలీదు బాబోయ్' అన్నా వినకుండా ఫైనాన్స్ కార్పొరేషను వాళ్ళ పత్తా అడిగి తీస్తున్నారు. తన పురుష లక్షణాన్ని లేకుండా చేయడమే కాక అప్పుకూడ పుట్టకుండా చేసిన బ్రాంచి మేనేజరు గనక కనిపిస్తే చెయ్యబోయే చిత్రహింసలు శంకర్రావు బుర్రలో ఎలాంటి వున్నా

యంటే, చిత్రగుప్తుడికి సదరు థీసిస్ సబ్మిట్ చేస్తే పి. హెచ్. డి. డిగ్రీ పేచీ పెట్టకుండా ఇచ్చేస్తాడు.

*   *   *

ఉదయాన్నే లేచి ఉసూరుమంటూ భీమయ్య కిళ్లీ కొట్టు దగ్గరకు దారి తీశాడు పేపర్‌లో వాంటెడ్ కాలమ్స్ చూడ్డానికని. ఎందువల్లో భీమయ్య ఫైనాన్స్ కార్పొరేషన్‌లో మెంబరుగా చేరలేదు. రెండు మంచి మాటలు చెప్తే పేపరు చూడనిస్తాడు.

తన కందుబాటులో ఉన్న ఉద్యోగా లేవీ లేవు. తాను చేయదగిన రెంటికీ కనీసం ఆర్నెల్ల అనుభవం కావాలి. అను భవం ఉంటేగాని ఉద్యోగమివ్వరు. ఉద్యోగ మిస్తేగాని అనుభవం రాదు. 'గుడ్డా - కోడా?' లాంటి సమస్య ఇది అనుకున్నాడు భారంగా.

ఇంతలో కొట్టుకు కరెంటు ఆఫీసులో పనిచేసే కన్నయ్య వడివడిగా వచ్చాడు. వచ్చీ రావటంతోనే 'వాణీ పద పతురి వచ్చిందా?' అని అడిగాడు.

'ఇందాకే వచ్చింది బాబూ' భీమయ్య వసుప్పచ్చటి, పొడుగాటి పేపరొకటి బొత్తులోనుండి తీసిచ్చాడు.

'ఏమిటిది?' ఉత్సాహంగా అడిగాడు శంకర్రావు. పసుపుపచ్చ అతనికి అచ్చి వచ్చిన రంగే కాకుండా కంటికి ఎంతో నచ్చేది కూడాను. ('గవర్నమెంటువారి గోధుమ రంగు పేపర్లమీద పసుప్పచ్చ ఇంకు వాడడం' అన్న విషయంమీద దిన పత్రికలో ఎడిటర్‌కు ఉత్తరం వ్రాద్దామను కుంటున్నాడు).

'క్రాస్ వర్డ్ పజిల్ లాంటిది' అతి తొందరగా అనేసి కన్నయ్య ప్రశ్నా పత్రం చేతికందుకోగానే ఆత్రంగా చూసే విద్యార్థిలా చెక్కపెట్టెమీద ఆనీ ఆనకుండా కూర్చొని సీరియస్‌గా చూస్తున్నాడు. శంకర్రావు అతని వెనుక నుంచొని నిశ్శ బ్దంగా గమనించసాగాడు. పన్నెండు వాక్యాలు వరుసగా ఉన్నాయి. వాటి ప్రక్కనే రెండు గళ్లల్లో ఒకదాన్ని మించి

ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు సుబ్బారాయుడు, పెళ్ళయాక ఓ రెండు సంవత్సరాలకు మిత్రులతో ముచ్చటిస్తూ ఇలా చెప్పాడు___

'పెళ్ళి కాకముందు మేము ప్రేమించుకునేప్పుడు క్రీగంట చూపులు విసిరేది మా ఆవిడ. తర్వాత పెళ్ళిపీటలమీద చిరు చిరునవ్వులెన్నో విసిరింది, పెళ్ళయిన కొత్తలో సంసార సుఖామృతాన్ని విసిరేసింది నా పైకి.'

'మరి ఇప్పుడో' అన్నాడో శ్రోత

'సోపు డబ్బాలు, పచ్చడి జాడీలూ విసురుతోంది.'

మరోటి సరిపోయేట్టున్న రెండు పదాలున్నాయి. తను సరైనదనుకున్న పదాన్నుంచి మరో దాన్ని కొట్టేస్తున్నాడు. అయిదో వాక్యం దగ్గర ఆగి, తోచక తల గోక్కుంటున్నాడు.

'పంచవర్ష ప్రణాళికలు సాధించవలసినది' —ప్రగతి/పరిణతి 'ప్రగతి'యన్నది చెప్పాడు శంకర్రావ్.

'భలే చెప్పారు మాష్టారూ' రెండో ముక్క కొట్టేశాడు. అలాగే పదకొండో వాక్యం పూర్తి చేయడానికి సాయం చేశాడు శంకర్రావ్. ప్రసన్నుడైన కన్నయ్య దేవ రహస్యం ఒకటి శంకర్రావ్ ఎడమ చెవికూడా వినకుండా కుడి చెవిని వేశాడు. కాని వాయుదేవుడు వినలేని చోటకూడ వ్రాతగాడు వినగలడు గదా!

'కన్నయ్య పనిచేసే ఆఫీసులో బిల్ కలెక్టరు ఉద్యోగ మొకటి ఖాళీగా ఉం'దన్నదే ఆ దేవ రహస్యం. 'మా ఆఫీసర్ 'ఉత్తరం దక్షిణం' అనే రెండు దిక్కుల్నే ఎరిగిన బాపతు' అన్న కన్నయ్య మాటలు కూడ చెవినేసుకోకుండా పరుగెత్తాడు. మరో పది నిముషాల తర్వాత ఆఫీసరు ముందు వినయంగా నుంచుని తాను ఫలానా అని, ఫలానా ఉద్యోగమిస్తే, ఫలానా విధంగా (తను) సేవ చేసుకోగలననీ విన్నవించాడు.

శ్రద్ధగా హియరింగ్ ఎయిడ్‌తో విన్న ఆఫీసరు ముందుగా ఎడమచెయ్యి చాచాడు "ఉత్తరం" అంటూ, అప్రయత్నంగా తనూ ఎడమ చెయ్యి చాచి "ఇటు" అన్నాడు శంకర్రావు. అతడు చూపిన వైపున్న "గుడి గోపురం" చూసి ఆఫీసర్ "ఇదేదో చెవిటి మేళంలా ఉంది" అని గొణుక్కుని "ఉత్తరమయ్యా, రెకమెండేషను ఉత్తరమేమైనా తెచ్చావా?" సీలింగ్ ఫ్యాన్ గాలిలో ఎగిరిపోయేలా అరిచాడు.


"ఓహో! ఇదన్నమాట కన్నయ్య చెప్పింది! ఇంకెవడైనా తన్నుకుపోతాడేమోనని ఆదరాబాదరాగా పరుగెత్తుకు రావడంతో ఉన్న మతే పోయింది. "నాకెవ్వరిస్తారు సార్?" వినయంగా అన్నాడు.

ఈసారి ఆఫీసరు కుడిచెయ్యి చాచి 'దక్షిణ' మనగానే (డబ్బు ఎడంచేత్తో తీసుకోకూడదట) ఏమిటో తెలిసిపోయింది.

"ఆయనే ఉంటే మంగలాయనెందు"కన్నట్టుంది. నీరసంగా చెప్పులీడ్చుకుంటూ బైటకు నడిచాడు. వెనుకనుండి ఆఫీసర్ ఇయర్ ప్లగ్ వేసేస్తూ "చెవిటి మా లోకం చెవిటి మా లోకం" అన్న గొణుగుడు చెవినేసుకోకుండా

* * *

ఓ పదిరోజుల తర్వాత కూరగాయల మార్కెట్టు కూలిన గోడకు చేరబడి తెగిన చెప్పు ముంగిలం రెండోసారి అరువుగా మాదిగ మల్లయ్య కుడతాడా? అని ఆలోచిస్తున్నాడు శంకర్రావు.



"నమస్కారం గురూగారూ", ఇటు నుంచి ఎవరో పిలిచారు. వెనుదిరిగి చూచాడు. కరెంటు ఆఫీసు కన్నయ్య. మొహం ఆనందంతో మెర్క్యురీ వేపర్ లాంపులా వెలుగుతోంది. ఆత్రుతతో పెదిమలు వెలుగబోయే బార్ లైటులా వణుకుతున్నాయి.

అడక్కుండానే గడగడా చెప్పేశాడు. "ఆ రోజు మనం పూర్తిచేసిన పజిల్ జ్ఞాపకం లేదూ? అది ఒక్క తప్పుతో ఆల్ కరెక్టుగా వచ్చింది గురూగారూ. నా వాటా నూటపాతిక రూపాయలూ దెబ్బకు పైసా లొచ్చింది. మీరా రెండుపదాలు చెప్పి ఉండకపోతే పోయుండేది. రండి, రండి. మీకీరోజు బ్రహ్మాండమైన విందు ఇవ్వాలని ఓమాటే వెతుకుతున్నాను", చెయ్యి పట్టుకొని హోటలువైపు లాక్కుపోయాడు.

కడుపునిండా 'వెరైటీ' భోజనంతో నోటినిండా 'వనజాక్షి' కిళ్ళీతో, తలనిండా 'వాణీ పద చతురి' ఆలోచనలతో భీమయ్య కొట్టుకి చేరిన శంకర్రావ్ కన్నయ్య దగ్గర కొట్టుకొచ్చిన అప్పుతో పసుప్పచ్చటి కాగితాన్ని కొనేశాడు.

అలా మొదలయింది. అతడి జీవితంలో మరో మలుపు,

* * *

ఆ వారం కాదుగదా మరో ఏడేడు

పద్నాలుగు వారాలదాకా అడపాదడపా ఒహటీ అరా తప్ప పెద్ద మొత్తాలేవీ రాలేదు. ఇల్లు జరగడంకోసం (అంటే రోజుకొక పాతిక సెంటీమీటర్ల చొప్పున కదుల్తుందనుకునేరు) ఇల్లాలు చాటుగా గిన్నెలూ, చెంబులూ అమ్మగా వచ్చిన డబ్బులో తన వాటాకోసం పేచీ పెడు తున్నాడు. చేతి వాటు తనానికి అలవాటు పడ్డాడు. "అవసరమన్నది మానవజీవితంలో అణుబాంబుకంటే ప్రమాదకరమైనది సుమా!"

ఎంత భారతనారి అయినా ఎన్ని రోజులు సయిస్తుంది? ఓరోజు ఉండబట్ట లేక అడగనే అడిగేసింది "వచ్చేదా పాడా దానికోసం ఎందుకండీ డబ్బులిలా తగ లేస్తారు. బిందె అమ్మి బియ్యంకోసం అట్టేపెట్టిన రెండ్రూపాయలు మాయం చేశారు. రాత్రి పిల్లలకు గుప్పెడు మెతు కులు కూడ కరువైనాయి" అన్నపూర్ణ తన పేరును తల్చుకునో, పిల్లల మొహాలు జ్ఞప్తికివచ్చో ఏడుస్తోంది.

అతడిలోని తండ్రి మేల్కొన్నాడు. కాని తన దొంగతనం దొరికిపోవడం చిన్నతనంగా ఉంది. అంతకంటే చిన్న తనంగాఉంది భార్య కప్పిపెట్టుకోకుండా నిలేసి అడగడం. అవును. అవసరంకొద్దీ తీసుకొన్నాడు. అయితే మాత్రం. తాళి గట్టించుకున్నది. (విదేశాల్లోనైతే ఉంగ రాలతో ఒకర్నొకరు కట్టేసుకుంటారు) ఇన్నిమాటలనాలా? మరి కోపం రమ్మంటే రాదూ? అందుకనే "నీకేం తెలుసులేవే దాని సంగతి, ఆకలేస్తోంది, అన్నంపెట్టు" అని అరవనూ అరిచాడు.

"అన్నమట, అన్నం. సంపాయించా ల్సిన మీరు ఇంటి సంగతే పట్టించుకోరు. నేనెక్కణ్ణుంచితేను? ఏదీ అనలా పేపర్లిలా ఇవ్వండి నేనుచూస్తాను."

"ఈవిడ చూసేదీను, నేను చూపించే వాడినీనా? మహాతనే నాకంటె ఎక్కువ చదివిందని గర్వం." "ఇటివ్వండి నేను చూస్తాను" అని పెద్ద ఆ ఫీ స ర్ లా అంటుంది,

"నీ మొ హ ం నీ కర్థంకాదులేవే" అందామనుకున్నాడు. 'ఏం ఎందుక్కాదు?' అని యెదురు ప్రశ్న వేస్తుందని మారు మాటాడకుండా విసురుగా బైటకు నడి చాడు ఆడదాని ఆధిక్యతను సహించలేని సగటు భారతీయుడు.

డబ్బులు సంపాయించడానికీమధ్య ఇంకో పద్ధతి కనిపెట్టాడు. ఉద్యోగానికి అప్లికేషన్లనేవాడు రిజిస్ట్రేషను ఫీజులనే వాడు. కాని నిజానికి వాంటెడ్ కాలమ్సు చూడ్డంకూడలేదు. ఇంవైనాలుగ్గంటలూ తన గది తలుపు వేసుకొని పసుప్పచ్చని పేపరు ముందేసుకొని తీవ్రంగా ఆలోచి స్తుంటాడు. ఫలితాలు చూసి గొణుక్కుం టాడు. తనకు అవసరమైతే తప్ప ఇంటా బైటా ఎవ్వరితోనూ మాట్లాడ్డంలేదు.

* * *

నూతన సం వ త్స ర సందర్భంగా



వాణీ వద చతురి' రెండు లక్షల ప్రత్యేక బహుమతి ప్రకటించారు. ఓ రెండు ఆధారాలు మాత్రం తననీ ఇబ్బంది పెడుతున్నాయి. 'ఓనలుగుకూపన్లు' గనక పంపించగలిగితే రెండు లక్షలు! పోనీలే, తానేమంత ఆశపడుడుకాడు. బహుమతి మొత్తాన్ని ఓనలుగురు పంచుకున్నా యాభై వేలు ఈ ఒక్కసారి ప్రయత్నిస్తే? ఎపును, ఇదివరలాకాకుండా ఇదే చివరి సారి. బజార్లో నడుస్తుంటే పరిచయస్థుల తీక్షణ వీక్షణాలకూ తట్టుకోవడం కష్టమవుతూంది. అందరికీ ఏం చెబుతోందో అన్నపూర్ణ. తనజాగ్రత్తే డి పెళ్లికాగానే బి. ఎ. మాన్పించెయ్యటట్టె సరిపోయింది గాని లేకపోతే "మీరింట్లో కూర్చోండి, నేనుద్యోగంచేస్తా" ననేదీపాటికి. (తనతో పాటుకాలీచేసే'స్త్రీ'కి దాదాపు సమాన హక్కులిచ్చేంత పెదవాడూకాదు, అధునా తనం పేరుతో సర్దుకుపోగలిగినంత గొప్ప వాడూ కాదు; పాపం, పక్కా మధ్య తరగతి (ప్రతినిధి.) ఈ యాభైవేలురానీ, నాతడాఖాచూపిస్తాను. అసలీపూట ఏమైనా తగలేస్తుందో లేదో?

"అన్నపూర్ణా"- గట్టిగా అరవబోయి అంతలో ఐదు రూపాయల ఉక్కర జ్ఞప్తికివచ్చి అనునయంగా పిలిచాడు.

"పిలిచారా?" తడిచేతులు కొంగుతో తుడుచుకుంటూ వచ్చింది.

"ఓ అయిదు రూపాయలున్నాయా?" అన్న భర్త ప్రశ్నకు "ఎందుకు?" అంది విర్లిప్తంగా.

ఈ మధ్య చాలా రోజులుగా ఈవిడ గారి లానే ఉంటున్నారు. తన భార్య కొత్త ఇంకెవరో పరాయివ్యక్తిలా అనిపిస్తోంది. స్తూలతోనే ఆమడ దూరాన నిలబెడుతోంది. బహుశా డబ్బివ్వకుండా ఉండడానికిదో కొత్త ఎత్తు కాబోలు.

"అధిక ప్రసంగం చెయ్యక, డబ్బివ్వు" వయమే ఇలా అనలేదు. అవసరం మనది. (పైగా ఆవిడ అధికంగా ప్రసంగించిం దెక్కడ? రెండు ముక్కలే కదా మాట్లాడింది) అనవసరంగా రసాభాస చేస్తే లాభంలేక పోగా పక్కింటివాళ్ళు ఉద్ధరించేవాళ్ళలా వచ్చి ఉచిత సలహాలు ఉప్పు గిన్నెనిండా ఇస్తారు. షేక్సుపియర్ ఏమన్నాడు "అడుగు, అప్పు తీసుకో లేకపోతే దొంగిలించు" అనికదా. దీన్నే ఆడగాలి. ఇంకెక్కడా అయిదు రూపాయలు కావు గదా గాలికెగిరిపోయే పైసలు కూడా అప్పు పుట్టదు. మళ్ళీ ఈ అవకాశం రాదు. యూ భైవేలు.

"యూ భైవేలు అన్నపూర్ణా! ఈదెబ్బతో నున కొంచ్చి నట్టేసనుకో. పిల్లల పెళ్ళిళ్ళు, ముసజరుగుబాటు అన్న బాధలే ఇక ఉండవు. ఎంతసులువుగా వున్నాయో చూడు".

పెళ్ళిళ్ళ 'ఎట' పని చేసినట్టేడుంది. తనువ్వచ్చ పేపరు ముందేసుకొని తీక్షణంగా చూస్తోంది. ఒకొక్క వక్యంతో ఆమె ముఖకవళికలు ఒక్కోలా మారిపోతు న్నాయి. సినిమాల్లో హఠాత్తుగా 'సౌండ్ బాక్స్' చెడిపోతే తెరమీద హీరోయిన్ ఏంమాట్లాడుతుందో అర్థం చేసుకోవల్సిన పరిస్థితిలా వుంది.

"ఇదేమిటండీ, ఇలా వ్రాసారు? పిరికి వాడుకోరుకునేది 'తాడు'. 'తోడు' కాదు," విస్మయంగా నామొహాన్నీ పేపర్నీ మార్చి మార్చి చూస్తోంది.

ఇదిగో, ఇదే దీంతోవచ్చిన చిక్కు. జీవితాలన్నీ చదివేసిన దానిలా 'తాడ'ట తాడు. "కాదు తోడే" అసహనంగా అన్నాడు. కాని నామాటేం వింటున్నట్టులేదు. మళ్ళీ ఏకాగ్రతగా పేపరు చూస్తోంది.

"ఛీ ఛీ, 'పరాజితుడైన ఆత్మాభిమాని' ఎక్కడయినా 'సానుభూతి' ఆశిస్తాడా? 'మరణం' సరైనపదం".

ఇది డబ్బివ్వడం మాట అటుంచి, ఈ పోటీకిపంపడం శుద్ధనిష్ప్రయోజనం అని తేల్చి నా ఉత్సాహాన్ని కాస్తా ఊరేగించే టట్టుంది. ఇహలాభంలేదు. 'షేక్స్పియర్, షోమిది లైట్'. మళ్ళీ పేపర్లోతలదూర్చింది. ఇప్పుడే కదిలేలా లేదు. వంటింట్లో ప్రయ త్నిద్దాం.

ఈ మధ్య వంటింట్లో 'పిల్లిచ్చేవెలుకా భద్రం' ఆట చోటుచేసుకుంది. దాచిన చోట దాచకుండా దాస్తోంది. వరి ద్ర వ్య మొహంది.

'పనీ' కాముగానీ వంటింట్లో చప్పుడు కాకుండా వెతకటంలో 'మసి' మాత్రం అంటింది. తుడుచుకోటానికి మూలనున్న

ముసిగుద్దతీసాను. అందులోనుండి నాలుగు అయిదులు బయటపడ్డాయి. గూఢాచార్లు అతిముఖ్యమైన పేపర్లు చెత్తపేపర్ల బుట్టల్లో దాస్తారట. దీనితెలివి రోజు రోజుకు మితి మీరిపోతోంది. అయినా ఇన్నిడబ్బు లెక్కడివో? ఆలోచన్లు మరోవైపు దారి తీస్తున్నాయి. నిన్న ఇదీ, పక్కింటి రామూ 'రాగి బాయిలర్' బయటకి పడుతున్నారు. (మీఆలోచన్లు ఇంకోవైపు దారి తీసిఉంటే నేనేం చెయ్యను. ఆమె సాక్షాత్తూ అన్నపూర్ణేమరి.) ఇంకా నయం స్త్రీలు కోరుకునేది అన్న వాక్యానికి "సౌందర్యం" అని రాద్దామనుకుంటున్నాను. "సంతోషం" అన్నపదమే సరైనది. "శాంక్యూ అన్నపూర్ణా" ఓ అయిదు జేబులో పెట్టుకుని మిగిలింది వదిలేశాను. (ఆడదాని సొమ్ము అవసరంకంటె ఎక్కువెందుకు మరి?) ఇంకొకరి సొల్యూషన్ ముందు చేరకమునుపే త్వరగా పంపించెయ్యాలి. అదృష్టం బాగుంటే యాభై వేలేం ఖర్మ లక్షే రావచ్చు. త్వరగా వెళితే సరి.

* * *

మరో వారం రోజులవరకూ శంకరరావ్ కంటికి కునుకేలేదు. తప్పి జారి నిద్రపోయినా "టెక్నీ కలర్" కలలు కంటున్నాడు. రంగురంగులనోట్లు. మధ్య మధ్యన పసుపుపచ్చని కాగితం కనిపిస్తోంది. కాసేపటికి ఏదో బ్యాంక్ చెక్‌గా మారిపోతుంది. ఉండుండి "బ్లాక్ అండ్ వైట్"లో పిల్లలు "కోరస్"గా "ఆకలి

ఆకలి" అని అరుస్తున్నారు. అన్నపూర్ణ పక్కింటి రామూ సాయంతో బాయిలర్ బయటకు చేరవేస్తోంది. అదే నిర్లిప్తత. ఆ మొహం చూస్తేనే మెలకువ వస్తోంది.

• • •

ఈ రోజే ఫలితాలు ప్రకటించేది. ఆదరాబాదరా మొహం కడుక్కుని "రిజల్ట్స్ ఈ రోజేకదా వచ్చేది?" అన్న, భార్యామణి ప్రశ్నకు జవాబివ్వకుండా కాఫీకూడా తాగకుండా కొట్టుచేరాడు. తీరా చూస్తే ఏముంది? పోయింది. సర్వనాశనమయింది! ఒకటీ, రెండూకాదు. మూడు తప్పులలో పోయింది, కనీసం అయిదు రూపాయలుకూడా తిరిగిరావు.

"పిరికివాడు కోరుకునేది","తాడే" తోడు కాదు. పరాజితుడైన ఆత్మాభిమానిఆశించేది "మరణం" సానుభూతికాదు. అన్నపూర్ణ చెప్పిందే కరెక్టు. అన్నపూర్ణకు మళ్లీ మొహం చూపించడమా? ఉహూ. ఆమె చెప్పినవే కరెక్టు. కాళ్ళు నొచ్చేదాకా రైలు దారంట నడిచాడు. అబ్బ. ఇక నడవ లేను. విశ్రాంతి కావాలి. శాశ్వత విశ్రాంతి. ఒక బద్దీపై తల మరో బద్దీపై కాళ్లూఉంచి విశ్రాంతిగా పడుకున్నాడు. ఆత్మాభిమాని ఆశించేది "మరణం", సానుభూతికాదు.

అయిదునిమిషాలు తర్వాతే రావాల్సిన రైలు అరగంటైనా రాలేదు. ఒకనిముషం చాలదూ చపలమైన మనస్సు మారేందుకు మళ్లీ రైలు పట్టాలవెంట వెనక్కు నడిచాడు. స్టేషన్లో వసుష్ట పచ్చటి "జై ఆంధ్రా' పతాకాలెగురుతున్నాయి, రైలు గనుకవస్తే ఆపేయడానికి. కాని ముందు స్టేషన్లోని గుంపు వీళ్ళకా అదృష్టం కలగనిచ్చినట్టులేదు. మెల్లగా ఇంటిదారి పట్టాడు "సానుభూతి"కోసం.

• • •

వెళ్ళగానే అన్నపూర్ణకేం చెబితే బాగుంటుంది? "నాకు ఉద్యోగంవచ్చింది తెల్సా?" అని ఈ సంభాషణ దాటేస్తే? కానీ రేపెల్లా? "నువ్వు చెప్పిందే కరెక్టన్నపూర్ణా" అని పొగిడితే? ఉహూ, తన వల్లకాదు.

కాని ఇల్లుచేరిన శంకర్రావ్ ఏ సంభాషణా మొదలు పెట్టాల్సిన అవసరం రాలేదు. దేదీప్యమానంగా వెలిగిపోతున్న మొహంతో అన్నపూర్ణ ఎదురొచ్చింది. తనే సంభాషణ మొదలు పెట్టింది.


"మీకు టెలిగ్రాం వచ్చింది. లక్ష రూపాయలు బహుమానం.చెక్కు వెంటనే పంపుతున్నామన్నారు' టెలిగ్రాం చేతికిచ్చింది. ఆత్రంగా లాక్కొని చూశాడు. తన అడ్రసే, సందేహంలేదు. కాని, ఇదెలా సాధ్యం? తన నాలుగు ఫారాల్లోనూ శుభ్రంగా తప్పులున్నాయి. ఆ మాటే అన్నాడు అన్నపూర్ణతో.

మెల్లగా బయటపెట్టింది అన్నపూర్ణ.

"మీ పేర నేనే ఓఫారం పంపాను. మీరేమంటారోనని ఇన్నాళ్లూ చెప్పలేదు."

అన్నపూర్ణ సాధించింది. తానిన్నాళ్లుగా సాధించలేనిది తనకంటె ఎక్కువచదివిన

శేషం



తన భార్య సాధించింది. తను తప్పుగా రాసిన "సానుభూతి", "తోడు" అన్న పదాలు ఓ ఆడది సరిగా రాసింది. తన "తోడు" ఇస్తున్న ఆ "సానుభూతి"ని భరించలేడు.

"మళ్లీ ఎక్కడికండీ ఎండలో? పోనీ ఎలాగూ వెళ్తున్నారు. పిల్లలెవరూ ఇంట్లోలేరు. వెంకటేశ్వరస్వామికి ఒక టెంకాయ తెచ్చిపెట్టరూ? ఇంట్లో సరుకులు కూడా నిండుకున్నాయి. బియ్యం, బెల్లం" అన్నపూర్ణ లిస్ట్ ఇంకా పూర్తికాలేదు. "సంపాయించుకున్నావుగా లక్ష! తెప్పించుకో" కసిగా బయటకు నడిచాడు.

ఎటు పోవాలి? ఎటైనా పోవచ్చు లక్ష లక్ష మార్గాలు. అట్లా ఎంతమందున్నారో లక్షమందుంటారు. ఆకలేస్తుంది. "ఏయ్ సర్వర్! లక్ష ఇడ్లీ సాంబార్లు. తర్వాత వో ఆరు లక్ష వడా చట్నీ...."

అలా చూస్తావేం. లక్షసార్లు చెప్పాలా? ఛీ, మొద్దులా కదలడు. ఇదికాకపోతే ఇంకో లక్ష హోటళ్ళు.

ఒకటే 'బాయ్' 'బాయ్' లక్ష లారీ హారన్లు. నా ఇష్టమొచ్చినట్టు నడుస్తాను. లక్ష హారన్లల్లో ఇదొహటి. వాళ్ళే తప్పుకుపోతారు. లక్ష రోడ్లున్నాయి.

కాని ఉన్న ఒక్కరోడ్డుమీదే, రెండూ కలిపి 'ఒకలక్ష' చేసే కారూ లారీ, తాగినట్టు నడుస్తున్న శంకర్రావును గుద్దుకొన్నాయి. అతడి మెదడులో లక్ష మెరుపులు మెరిసాయి. బహుశా రాత్రి అయి ఉంటే, ఆకాశంలోని లక్ష నక్షత్రాలలో ఓ నక్షత్రం రాలడం మీరు గమనించిఉందురు

వస్తుగుణ విశేషములు

సుగుణ

వాము [ఓమము]

వాము సువాసనగనుండి కారముగ నుండును. వేడిచేయును. వాత, శ్లేష్మములను పోగొట్టును. వాము, మిరియాలు, ఉప్పు సమపాళ్ళు గలిపి పరగడుపున తినిన అజీర్ణము, కడుపునొప్పి తగ్గును. జీర్ణశక్తి వృద్ధియగును. కాక తత్వము గలవారు వాము ఎక్కువ తినిన తలనొప్పి పుట్టును.

చిన్న బిడ్డలకు కొత్తగా అన్నము పెట్టునపుడు చిటికెడు వాము వేయించి వారి అన్నముతో ఉడికించిపెట్టిన అన్న హితవు కలిగి, జీర్ణముజేయును.

వాము ఉప్పు కలిపి నూరి కడుపునొప్పి వచ్చినపుడు కొంచెం వేడినీటితో తీసికొనిన నొప్పితగ్గును.

గొంతులో కొట్టుగా నుండునపుడు వాము బుగ్గన పెట్టుకొని చప్పరించుచుండిన కొట్టు తగ్గును. శొంఠి, సైంధవలవణము, వాము మెత్తగా నూరి వేడి నీళ్ళతో గాని బెల్లపు నీళ్ళతోగాని కలిపి త్రాగిన అజీర్ణము, అజీర్ణవిరేచనములు తగ్గును. కడుపు ఉబ్బరము పోగొట్టును. వామురసము గుంటకలగరసము కలిపి పుచ్చుకొనిన ఉబ్బు రోగములు తగ్గును. వాము, మిరియాలుగాని, ప్రత్యేకము వాముగాని పెంకులోవేసి మాడ్చి అందులో నీళ్ళుపోసి మరగబెట్టి ఆ నీటిని వడగట్టి తీసుకొనిన నీళ్ళ విరేచనములు, కలరా విరేచనములు తగ్గించును. నులిపురుగులను పోగొట్టును. పొత్తి కడుపును శుభ్రపరచును. ఋతు బంధమునుగూడ పోగొట్టును. వాము దోరగా వేయించి ఒక సీసాలో వేసి పెట్టుకొని భోజనానంతరము వక్కపలుకు బదులు చిటికెడు వాము తీసికొనిన నోరు శుభ్రముగానుండును. ఆహారమును జీర్ణము గావించును.

కడుపు ఓగట్టుట, కడుపులో వికారము, అతిత్రేన్పులకు, వాముతో లవంగాలు గాని మిరియాలుగాని చేర్చి గరిటెలో వేసి మాడ్చి అందు 3 తులముల నీళ్లు పోసి వడకట్టి ఆ నీళ్ళు యిచ్చిన తగ్గును. మలదోషమును పోగొట్టి ఆకలిని పుట్టించును. కడుపు వుబ్బును, కడుపులోని జలుబును కూడ హరించును.

వాము నిప్పుమీదవేసి పొగపీల్చిన పడిశె భారము పళ్ళనొప్పులు తగ్గును. ఇలా వాము చిన్నచిన్న వైద్య విధానాల్లోనే కాక వంటలలోకూడ ఉపయోగించ తగును.

చక్కిలాలు, చగోడీలు మొదలైన పిండివంటలలో వాడినపుడు రుచి సువాసనయేగాక, అజీర్తినుండి కాపాడును.

జ్యోతి

తేదీ లేని డైరీ

కొడుకుల అనంతరావు

"ఎనిమిది గంటలైంది, మీ నాన్నను లేపు! ఒరే! బాబిగా!! మనం మహారాజుల మేంగాదు, వంది మాగదులు వచ్చి లేపడానికి! చేస్తూ వున్నది గుమాస్తాగిరీ, పది గంటలకు ఆఫీసుకు తగులడక పోతే ఈ వున్న ఆ ఒక్క ఉద్యోగానికి కూడ తిలోదకాలే!.... ఊ! మిమ్మలినే....లేస్తారా?"

* * *

"కాఫీ అలా గడగడ త్రాగేస్తున్నారు! బాగుందా?"

... ...

"ఊరుకుంటారేం? బెల్లం మొత్తిన రాయిలాగ! కాఫీ ఎలా వుంది?"

"........బాగుంది."

"బాగుందా? పంచదార వుందా?"

"పంచదార లేకుండానే బాగుంది!"

"ఏడిసినట్లే వుంది! .... అంటే మరి పంచదార కొనరన్నమాట!"

"మన 'కోటా' అంతా తెచ్చేసేను గదా!"

"వెధవ 'కోటాలు' 'లకోటాలు' ఎవడిక్కావాలండీ! నలుగురినీ చూచేనా నేర్చుకోవాలి. అందరూ మనమాదిరి 'బ్రాహ్మణాలు' కారు!"

"అయితే ఏం చేయమంటావు?"

"వెళ్లి పురెట్టుకోమంటాను! మొగుడు చాతకాని వాడయితే చేసేదేముంది! ఏ నుయ్యో గొయ్యో చూసి మమ్మల్ని తోసేసి మీరూ దూకండి!"

"చాతకాని వాడికి అంతటి చేవకూడా ఎక్కడిది?"

* * *

"ఒరేయ్ వెంకన్నా!"

....

"ఓయ్! వెంకన్నా!"

"(గుర్!....లేచి)....ఆ! బాబ్బాబు!"

"చూడు. ఇప్పటి నుంచి నిద్దరోతే, రాత్రంతా ఏంచేస్తావ్?"

"సినీమా చూస్తానండి.'

"ఆఫీసులో ప్రతిరోజూ సుషుప్తిలోనే వుంటావు, మరి రోజూ సినీమా చూస్తూ వుంటావేమిటి?'

"మరేమండి! నాకు మరో పనేముందండి?"

"డబ్బు లెక్కడిదోయ్?"

"అంతా మీ దలవేగదండి!"

"ఏడిసేవ్లే, చూడు ఆ ఏ. సి. ఫోన వచ్చేడా?"

"ఎవరండి బాబు?"

"అదేనోయ్ ఆ మూల కూర్చుంటాడే బిల్లు క్లార్కు."

"రావుగారా అండీ?"

"అవునోయ్! అబ్బ నీకు సంజాయిషీ ఇస్తూ కూచుని నా ఓపిక తీరిపోతోంది! మరి నువ్వు బంట్రోతువు నేను హెడ్డు గుమాస్తాని ఎందుకులే రా!.. వచ్చి ఇలా నా సీట్లో కూచో!"

"అంత అదృష్టం నాకెక్కడిది బాబు! అక్కడ కూకోవాలంటే ఎన్ని చదువులుండాలి! ఎన్ని సాధకాలుండాలి!!"

"సాధకాలేమిటయ్యా! నీ తలకాయ! ఇవేవి 'సరిగమ'లనుకున్నావేమిటి సాధకాలంటున్నావు."

"ఓయబ్బో! ఆ సంగీతంకంటె పెద్ద సాధకాలే గావాలి బాబు ఈ ఉద్యోగానికి."

"ఇదేదో పెద్ద తగున్నలానే వుందే! ఏమిటోయ్ ఈ సాధకాలు?'

"ఓ మూల కూచుని ఎవరితోను మాట్లాడకుండా సాధకం జేస్తే సంగీతం వచ్చేస్తుందండి. కాని పెద్ద ఉద్యోగాలు కావాలంటే మరో రకం సాధకం చెయ్యాలండి! క్రింది వాళ్లను తోటివాళ్ళను త్రొక్కేసి పెద్ద వాళ్ళను పట్టుకుంటేగాని పదవులు రావండి. ఇదో పెద్ద విద్య బాబు! చెప్పాలంటే చాలా పాయింట్లు! లటిగేషన్లు వున్నాయండి. అరుగో!! ఏ. సి. ఫోర్ వచ్చి కూచున్నారండి. పిలిచేదా బాబు?"


"..ఆ వద్దులే! నీపని చూసుకో."

"నా పనంతా మీపని చూడడమే గదండీ!"

"(అసహనించేవ్!) సరేలే! అలా పోయి నీ బెంచీమీద కూచుంటావా! నాయనా!!'

"చిత్తం బాబూ! చెప్పుడికండి! అలా పోయి ఓ బీడీ ముక్క ..'

"ఆ, వెళ్ళు! .... (నయం!! నన్ను డబ్బులడగలేదు!) వెధవలు! ఈమధ్య ఈ గ్రేడు ఫోర్ గాళ్ళకు పొగరెక్కువయి పోయింది! పూర్వం గుమాస్తాతో, అందు లోను హెడ్డు గుమాస్తాతో ఎదురుపడి మాట్లాడాలంటే ఎన్ని గుండెలుండాలి!! పదిసార్లు ముందు వెనుకలాలోచించి, గుండె దిటవుచేసుకుని వచ్చి వదడుగుల



ద్వారంలో నిలబడి చేతులు పిసుక్కుంటూ, బుర్ర గోక్కుంటూ మహా వినయ విధేయ తలతో. ..ప్చ్! అదంతా మరెక్కడ?! కలికాలం!!....ఆ! బి. సి. ఘోర్ గారు! .. ఇలా ఓమారొస్తావా?"

"యస్ సర్!....నా పేరు రామారావండి!"

"నాకు తెలుసునోయ్. కాని, ఆఫీసులో పేర్లు గిర్లు వుండవోయ్ నీ సీటు పేరే నీ పేరు ఆవాళ 'బి. సి. ఘోర్'వి, రేపు 'సి. సిక్సు'వి, ఎల్లుండి 'ఎ. త్రీ'వి, నువ్వే అవుతూ వుంటావు. తెలిసిందా?"

"ఆ సంగతి తెలియలేదండి!"

"అవును లే. ఎలా తెలుస్తుంది! నువ్వింకా కొత్తగా చేరావేగా! నాలా పదికాలాల పాటు పనిచేస్తే నీకూ తెలుస్తుందిలే!"

"ఏమోనండి!"

"ఏమోనేమిటోయ్! నీ వయస్సెంత?"

"అయిదేళ్ళండి.'

"ఓస్! ఇంతేనా! ఆ! పైసా సరకా ఏమైనా వేసుకున్నావా?"

"లేదండి."

"పెళ్లి నీకేగా!'

"అవునండి."

"అయితే, మరీ అంత అమాయకం పనికి రాదోయ్."

"అమాయకం గాదండి. భయమండి."

"భయమా?! ఎందుకూ?"

"ఠః ఉన్న ఒక్క ఉద్యోగము ఊడి పోతే!...."

"ఓయినీ....! పిరికి పందవన్నమాట! చూడు పెద్ద వాడివి చెబుతున్నాను. దేనికేనా గుండె ధైర్యం వుండాలి! మొన్న మా మూడో అల్లుడివి లంచం పుచ్చుకున్నాడని పనిలో నుండి తీసేసేరు. నా సలహా అడిగేడు. మందుల షాపు పెట్టు నాయనా అన్నాను, అంతే, షాపు పెట్టేసేడు. డాక్టర్లను మంచి చేసేసుకున్నాడు. ఆర్నెల్లవలేదు ఒక స్కూటరు, ఏడాది తిరిగిందో లేదో ఒక ఇల్లు, ఇప్పుడు పంచాయతీ బోర్డు మెంబరు! తెలిసిందా? మనిషి చిమ్మిరపకాయంటివాడు. దేనికేనా ధైర్యం. చొరవ వుండాలోయ్! గుమాస్తా గాడు పుచ్చుకోకపోతే ఆఫీసరెలా పుచ్చుకుంటాడోయ్? తనకు కాకపోయినా ఒకళ్ళ గురించేనా పుచ్చుకోవాలా? బ్రతుకు తెరవు ఎలాగా?

"ఏమోనండి....నావల్ల గాదండి!"

"నాన్‌సెన్స్! వట్టి....! బి. ఏ. పాస య్యేవటు! బి. ఏ.!! ఎందుకు? ఆ చదువు కాల్చనా! నాకే ఆ చదువుంటే ఈపాటికి కోటికి పడగలెత్తేద్దును!"

"ఇప్పుడు మాత్రం ఏం తక్కువైం దండి. లక్షలకు ఎదిగేరు గదా!"

"ఏదోలే! అయినా, ముష్టి లక్షలు ఎవడిక్కావాలయ్యా?... ఏదో గుంభనగా, పొదుపుగా, నివురుగప్పిన నిప్పులా, నిదానంగా బ్రతికితే ఇంతేనా అయింది. ఎందుకేనా మంచిది, పెద్దవాడివి చెబుతున్నాను, ఇప్పటికయినా తెలివి తెచ్చుకో!....చూడు! ఆ కంట్రాక్టరు రంగనాథం వచ్చి 'ఏదో యథాశక్తిగా తాంబూలం ఇచ్చుకుంటాను ఆ బిల్లు వేగం పాస్' చేయించమంటు న్నాడు. నీ దగ్గరకు పంపేను వచ్చేడా?"

'వచ్చేడండి. కాని బిల్లులో తప్పు లున్నాయి పాస్ అవదు అని చెప్పేనండి."

"ఏడిసేవ్! నీలాటి అసమర్థులవల్లే మనదేశం ఇలావుంది! నీలో 'టాక్టు లేదు. నిన్నా సీటునుంచి మార్చేయాలి!"

"చాలా థేంక్సండి!"

"ఎందుకు?"

"బ్రతుకుతానండి!"

"వాట్?!?"

"అ ఏం లేదండి!"

* * *

"ఏరా బాబీ! ఇలా వచ్చేవేం? క్లాసు లేదా?"

"మా స్కూలు స్ట్రైకు నాన్నా."

"ఎందుకురా?"

"మా హెడ్మాష్టర్‌ని బదిలీచేయ లేదని."

"ఏం చేసేడవి?"

"గొప్ప స్ట్రిక్టు నాన్నా!"

"మంచిదే గదురా?"

"మా కుర్రాళ్ళకు వచ్చలేదు, మా యూనియన్ లీడర్లకు ఆయనంటే పడదు."

"చాలా బాగుందిరా బాబూ!! మరయితే ఇక్కడకెందుకు వచ్చినట్లు?"

జ్యోతి


"సినిమాకు డబ్బులు కావాలి నాన్నా!"


* * *

సర్వోదయా నాయకులు వేంకట రామయ్యగారి షష్టిపూర్తి మహోత్సవం ఘనంగా జరుగుతోంది. మంత్రివర్యులు రామనాథంగారు ఉపన్యసిస్తున్నారు:—

"సోదర సోదరీమణులారా! ఈ శుభ సమయాన నన్ను పిలిచి ఓ నాలుగు ముక్కలు చెప్పనిస్తున్నందుకు ఈ సభ కార్యకర్తలకు నా అభినందనలు. వినడానికి వచ్చిన మీ అందరకు నా కృతజ్ఞతలు. ఏనాడో పెద్దలు చెప్పినట్లు ఈ మానవ జన్మ మహా దుర్లభం. అది దొరికాక బాలారిష్టాలు, చదువు సంధ్యలు, యవ్వనపు మగనాలి తగవులు, మధ్యలో వచ్చిన ఆస్తి తగవులు, వ్యవహారపు చిక్కులు దాటుకుంటూ ఓ పార్టీలో జేరి నాయకుడవడం ఏ ఒక్కరికోగాని అందరికీ వీలయ్యే పనిగాదు! (కరతాళధ్వనులు) అన్నిటినీ దాటి ఏదో ఇంత దేశసేవ చేయాలని తీవ్రంగా తలపు గలిగేసరికి మంత్రి నవక తప్పిందిగాదు. మంత్రి అవకపోతే దేశసేవ జేయడం అసాధ్యమని మీకు తెలుసుగదా! (కరతాళ ధ్వనులు!) కాని, పనిచేస్తేగాని లోతు తెలియదు. కడుపుకి తిండి, కంటికి నిద్ర కరవైపోయేయి! ఎప్పుడూ మీటింగులు, పార్టీ వ్యవహారాలు ప్రతినిధి వర్గాలు విధి విరామం లేకుండా ప్రాణం విసిగించేస్తాయి. కొంత విశ్రాంతి కోసమని ఒక సాంస్కృతిక రాయబారంలో ఓ నాలుగు దేశాలకు వెళ్ళి తిరిగి వచ్చినప్పుడు మా ఆపిడ పిల్లలు ముచ్చటపడ్డారని ఓ మోటారు కారు, రేడియోగ్రాముకొని తెచ్చుకుంటే అందరి కళ్లూ వాటిమీదే పడ్డాయి. ప్రధాని ఫర్మానాలు ముఖ్యమంత్రి ముక్తాయింపులు వచ్చిపడ్డాయి. అందరూ వాటికి హించుకుంటారేగాని, స్వార్జితంగా తృణమో పణమో చేసుకుంటే పడి ఏడుస్తారు (కరతాళ ధ్వనులు)...."

అమాత్యులు ఆక్రందనలు సభ్యుల





సానుభూతులు కరతాళధ్వనులు ఎలా వున్నా, షష్టిపూర్తి చేయించుకుంటూవున్న వేంకటరామయ్యగారు మాత్రం వేదిక మీద గుర్రుపెట్టి నిద్రపోతున్నారు! పాపం! కష్టజీవి!!!

* * *

'ఎందుకింత ఆలస్యం?''

''వస్తూ త్రోవలో మీటింగు కెళ్లేను.''

''మంత్రిగారేనా మాట్లాడేరు?''

''ఆ! ఇంకా మాట్లాడుతూనే వున్నారు.''

''పూర్తయే వరకూ వుండలేదా?''

''స్వంత డబ్బా కొడుతున్నాడు.''

' చాలు! మీకదీ చేతకాదు!''

* * *

''....వంటయిందా?''

''ఆ. వెళ్లి వడ్డించుకోండి, నాకు నిద్ర వస్తోంది.''

''నీ భోజనం అయింది గదా?''

''ఆ. ఏదో చేసేను.''

''అయితే మరి ఫరవాలేదు.''

* * *

ఓ దినం గడచింది. నిన్నటికి ఇవాళకు మధ్య మార్పులేదు. నేటికి రేపటికి వుండదు. మార్పు కావాలంటే నన్నే మారమంటుంది లోకం! అది ఎట్లా సాధ్యం? ఈ కాలానికి లోకానికి నేను ఒక అసమర్థుడినే!!....'సమర్థత' అనేది ఎందులో వుంది? లోకపు చూపుల్లోనా లేక 'నైతిక పతనం'లోనా?' 'నియతి', 'న ఇతి' లాంటి ప్రయోగాలతో 'నీతి' ఏర్పడిందంటారు. 'ఇది కాదు' అనేదే 'నీతి' అయితే 'సమర్థత' కూడ 'అసమర్థతే' అవుతుందా???

*



శిక్ష

కె.వి.యస్.యస్. సీతారామారావు

సుబ్బారావు యింట్లోకి అడుగు పెడుతూనే విస్తుపోయాడు. రోజూ తను ఆఫీసునుంచి యింటికివచ్చే వేళకు, తెల్లచీరతో, మల్లె పూలతో, చల్లని చిరునవ్వుతో గుమ్మందగ్గరికి ఎదురొచ్చే తనభార్య రాజ్యలక్ష్మి ఈ రోజు రాలేదు. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది రోజూ భార్యతోపాటు ఎదురువచ్చే పిల్లలు చడీచప్పుడూకూడాలేదే అనుకుంటూ లోపలికి వెళ్ళాడు సుబ్బారావు. బెడ్‌రూమ్‌లో కనిపించిన దృశ్యం సుబ్బారావుకు మరింత ఆశ్చర్యాన్ని కలుగజేసింది రోజూ యీపాటికి నానారభసచేసే పాప కిమ్మనకుండా మంచంమీద బోర్లా పడుకునిఉంది. రాజ్యలక్ష్మి బాబును పడుకోబెట్టి. బలవంతాన నిద్ర పుచ్చాలని కాబోలు విసురుగా బాదుతూ జోకొడుతున్నది,

ఇంకా నిద్రపట్టనట్లుంది. పాప తండ్రిని చూడగానే లేచికూర్చుంది.

"ఊఁ. పడుకో" గదమాయించింది రాజ్యలక్ష్మి.

"ఏమిటి వ్యవహారం హాట్ హాట్‌గా ఉంది. నామీద కోపం అంతా పిల్లసన్నాయి సులమీద చూపిస్తావేం." నవ్వుతూ మంచంమీద భార్యదగ్గరగా కూర్చోబోయాడు.

ఊహించలేనంత విసురుగా లేచి వంటింట్లోకి వెళ్లింది రాజ్యలక్ష్మి.

తల్లి దగ్గరలేదన్న ధైర్యం కాబోలు. పాప చిన్నగా తండ్రిదగ్గరకువచ్చింది.

"నాన్నగారూ! మరేమో అమ్మ నన్ను కొట్టింది." అంది గోముగా బుంగమూతి పెట్టి.

రాజ్యలక్ష్మి ప్రస్తుత విధానానికీ పాపని కొట్టడానికీ ఏమైనా సంబంధంఉందేమో అనిపించిందిగానీ అలా ఎందుకుఉంటాలో సరిగా అర్థంకాలేదు సుబ్బారావుకు.

"అలాగా! మరి నువ్వేమైనా అల్లరి చేశావేమో" లాలనగా అన్నాడు.

వెంటనే అందుకుంది పాప "లేదు నాన్నారూ! నేనేం అల్లరి చెయ్యలేదు. మరేమో పక్కింటి సుజాత అత్తయ్యగారు మనింటికివచ్చింది. అమ్మ అత్తయ్యగారు చాలాసేపు మాట్లాడుకున్నారు. అత్తయ్యగారు వెళ్లిన దగ్గర్నుంచి నన్ను ఊరికే కేకలేస్తున్నది కొట్టిందికూడా." నాలుగేళ్ల వయసులో తను అర్థంచేసుకోగలిగినదంతా చెప్పింది పాప.

గతుక్కుమన్నాడు సుబ్బారావు. అయితే ఆ సుజాతే దీనికి కారణం అయి ఉంటాలి, తనే ఏదో చెప్పిఉంటుంది. అందుకే ఈ రాద్ధాంతం అంతా. కొంప తీసి నిన్న తనుచేసిన పొరపాటుగాని బయటపడలేదుగదా! అయినా ఆ విషయం సుజాతకుమటుకు ఎట్లా తెలుస్తుందబ్బా! ఆలోచనలు తెగకుండా పరంపరలుగా వస్తున్నాయి.

సరేకానీ! ఏమిటో తెలియకపోదుకదా! అనుకుంటూ "పాపా! నువ్వు పడుకోమ్మా! నేను భోజనంచేసివస్తాను" అని దొడ్లోకి బయలుదేరాడు. బాబు అప్పటికే నిద్రపోయాడు. స్నానం ఆదీచేసి బట్టలు మార్చుకొని వచ్చేసరికి సుబ్బారావు ఒక్కడికి కంచంలో భోజనంపెట్టి కొంచెం దూరంగా కూర్చొని ఉంది రాజ్యలక్ష్మి.

"ఏమిటిది?" సుబ్బారావు స్వరం కొంచెం తీవ్రంగా వినిపించింది. "ఇవ్వాళ నుంచి క్రొత్త అలవాట్లు నేర్చుకుందా మనుకుంటున్నావా? నువ్వుకూడా పెట్టుకో" అధికారం ధ్వనించింది.

"నాకు ఆకలిలేదు క్రొత్త అలవాట్లు నేర్చుకుందామనుకునేది నేను కాదు." నేను కాదు అన్నమాట ఒత్తిపలుకుతూ ఉక్రోషంతో వచ్చింది సమాధానం.

తగ్గిపోయాడు సుబ్బారావు ఆ జవాబులో దాగివున్న భావం అర్థమయింది. తెలిసి పోయింది నిన్న తను చేసిన పొరపాటు ఎలాగో తెలిసిపోయింది రాజీకి అను



తున్నాడు. భగవాన్! నిన్న తనను ఏం పూనింది? తనెందుకు అంత బలహీనత ఆవరించింది?———

సినిమారీలులాగా 'నిన్న' కళ్ళముందు కదలసాగింది. అందులో మొదటిబొమ్మగా చాలాకాలం తర్వాత నిన్ననే కలిసిన తన చిన్ననాటి స్నేహితుడు రాంబాబు కనిపించాడు. ఒళ్ళు ఎక్కడో ఉంది సుబ్బారావుకు అవును నాకే వాడూనే తన ఉద్దేశం అంతా. ఎన్నో ఏళ్ళనుంచి కలుసుకోవాలి, నన్ను మటుకు ఎందుకు కలవాలి? తన కొంప ముంచటానికి కాకపోతే! కలిశాడే అనుకుందాం! వాడి ఇల్లరికం సంగతి, ఒళ్ళాం తరుపునుంచి వాడికి వచ్చిన ఆస్తి సంగతి పనీపాటాలేకుండా తిరిగేవాడి సంగతి చెప్పి వదిలిపెట్టవచ్చుగదా! అంతటితో వదలక, నాకు యింత గొప్ప అలవాట్లున్నాయి సుమా, చూపించటానికి కాబోలు.

'బార్'కు తీసుకువెళ్లాడు. తనసలు ససేమిరా రాననేఅన్నాడు. అయినా వాడు వింటేనా! రెక్కపట్టుకొని లోపలకి లాక్కెళ్లాడు. తనకుకూడా కలిపి రెండు బాటిల్స్ బీరు ఆర్డరిచ్చాడు. తనమర్యాద అంతా చూపటానికి మరొకఅవకాశం దొరకదనుకున్నాడోఏమో! ఒకటేగోల! కనీసం అరగ్లాసైనా పట్టాల్సిందేనని. తను ఎంతకూ వినలేదు. చివరి బాణం వేసిరాడు రాంబాబు.

"ఏరా మీ ఆవిడకు తెలుస్తుందని భయపడుతున్నావా! ఏమిటి? ఏంపర్వా

లేదు. తెలియదులేకానీ" నవ్వుతూ అన్నాడు.

అభిమానం బుస్సుమని పైకివచ్చింది తనకు నవ్వుతూనే సమాధానం యిచ్చాడు.

"అరేయ్ నేను యిల్లరికపు అల్లుణ్ని కాదురా! భార్యకు భయపడి బార్‌లో త్రాగడానికి. మరీ మాట్లాడావంటే ఈ రెండు సీసాలూ యింటికి పట్టుకెళ్ళి త్రాగుతాను చూడు. యింట్లో మనకు తిరుగు లేదురా! ఎంత అంటే అంత." ఆవేశంలో గ్లాసెడు గటగటా త్రాగేశాడు.

అంతే! జీవితంలో మొదటిసారిగా తనెప్పుడూ చేయనిపని, చేయకూడదు, చేయలేదు అనుకున్నంత పనిచేశాడు. ఏదో మహా అపరాధం చేసినట్లుగా ఫీల్ అయ్యాడు. నిన్న యింట్లోకూడా రాజీతో ఫ్రీగా మాట్లాడలేక పొయ్యాడు! ఎక్కువ మాట్లాడితే వాసన వస్తుందేమోనని, తల నొప్పిగా ఉందని నోరు మెదపకుండా పడుకునిఉంటే, పాపం నిజంగానే తల నొప్పి అనుకున్నట్లుంది.

తనను గురించి చాలా గొప్ప అభిప్రాయాలున్నై రాజీకి పాపం! "నా అదృష్టంకొద్దీ మావారికి దురలవాట్లు ఏమీలేవండీ! సిగరెట్లుకూడా కాల్చరు." అని యిరుగమ్మపొరుగమ్మలలో చెప్తుంటే చాలా సార్లు విన్నాడతను.

"రాజీ! ఈ రోజుల్లో సిగరెట్లు కాల్చనివాడు ఒట్టి వెధవక్రింద లెక్క. అటు వంటిది, నువ్వు దాన్నొక క్వాలిఫికేషను క్రింద చెప్పుకుంటే విన్నొక పాత చింత కాయ క్రింద జమకడ్తారు." అని ఎన్నో సార్లు చెప్పాడతను.

"అయినా సరే! అదే నాకు గొప్ప! సిగరెట్లు త్రాగని భర్తదగ్గర ఉండే సుఖం వాళ్ళకెలా తెలుస్తుంది." ముసి ముసి నవ్వులు నవ్వుతుంది తను.

అటువంటి రాజీని ఏదో మోసం చేశా నన్న బాధ మనసులో పీకుతోంది. ఏమైనా సరే! ఈ జీవితంలో అదే మొదటిసారి, అదే చివరిసారి కావాలని గట్టిగా నిర్ణ యించుకున్నాడు. సరమానవుడికికూడా ఈ విషయం చెప్పకూడదనుకున్నాడు.

మరి....మరి. ఈ విషయం రాజీ కెట్లా తెలిసిందో!

"ఎందుకంత ఆలోచిస్తారు? నేను ఏమన్నానని?" ఎత్తిపొడుపు స్పష్టంగా వినిపించింది.

కిమ్మనలేదు సుబ్బారావు. భోజనం చెయ్య బుద్ధికాలేదు. కంచంలో చెయ్యి కడుక్కొని లేస్తూ ఒక్కసారి రాజ్యలక్ష్మి ముఖంలోకి చూశాడు. ఆ చూపులో నిజంగా నేను తప్పు చేశాను అన్న బాధ వుంది! నే చేసిన తప్పుకోసం నీ వింత బాధ పడ్తున్నావే అన్న విచారం వుంది. నీ అంతటి ప్రేమ మూర్తి నాలాంటి బల హీనుడికి భార్య అయిందే అన్న జాలి వుంది. వీటన్నిటిని మించి, నీ ఆవేదన వెనకాల ఉన్నదంతా నా మీద ప్రేమే

కదా! అన్న ఆనందాతిశయం వుంది.

ఆ చూపులు భరించలేకపోయింది రాజ్యలక్ష్మి. మెల్లగా తనుకూడా లేచి వెళ్ళింది. సుబ్బారావు వెల్లకిలా మంచం మీద పడుకొని ఆలోచిస్తున్నాడు. రాజ్యలక్ష్మి ముఖం యిప్పుడు పూర్తిగా మారిపోయి వుంది. ఇందాకటి ఆవేశం లేదు, రోషం లేదు. "నిజా నిజాలు తెలుసుకోకుండా అనవసరంగా బాధపెడ్తున్నట్లున్నాను" అని ఆత్మ వివర్శన చేసుకుంటున్నట్లుగా వుంది.

"కూర్చో" అన్నట్లుగా ప్రక్కన చెయ్యి చూపించాడు సుబ్బారావు. నెమ్మదిగా మంచంమీద కూర్చుంది రాజ్యలక్ష్మి.

"ఏమిటి రాజీ? విషయం చెప్పు;" ప్రేమగా భుజంమీద చేయివేస్తూ నిశ్చలంగా అడిగాడు సుబ్బారావు.

పూర్తిగా కరిగిపోయింది రాజ్యలక్ష్మి. ఛీ! ఏమిటి యింతటి ప్రేమమూర్తినా తను బాధ పెడుతున్నది! కరస్పర్శతోనే అపూర్వమైన ప్రేమానుభూతిని అందిస్తున్న తన దైవంతోనా తను యిలా ప్రవర్తిస్తున్నది. కరిగిపోయిన హృదయమంతా కళ్ళల్లోంచి ధారలుగా ప్రవహిస్తున్నది. ఆపడం సాధ్యం కావడం లేదు.

"రాజీ! ఏమిటిది? విషయం చెప్పకుండా అంత యిదైపోతావేం?" యింకా దగ్గరకు తీసుకుంటూ అనునయంగా అన్నాడు సుబ్బారావు.

ఏడుపును దిగమింగుతూ జవాబు చెప్పింది రాజ్యలక్ష్మి. "మీరు నిన్న సాయంకాలం ఎవరితోనో కలసి బార్‌లోంచి బయటకు వస్తూంటే చూశానని ప్రక్కింటి సుజాత చెప్పింది! నా గుండెలు పగిలిపోతున్నాయి. ఒక్కమారు నా వంక చూసి, నామీద ఒట్టేసి చెప్పండి అదంతా శుద్ధ అబద్ధమని" భర్త ఒట్టు వేస్తాడన్న నమ్మకం బాగా కన్పడుతోంది మాటల్లో.

ఒక్క క్షణం ఆలోచించాడు సుబ్బారావు. రాజ్యలక్ష్మి ముఖంవంకే ప్రశాంతంగా చూస్తూ అన్నాడు. "నిజం రాజీ! నీ మీద ఒట్టు. అంతా వట్టి అబద్ధం. ఆ సుజాత ఎవరిని చూసి నన్నునుకున్నదో."

అమ్మయ్య, అని తేలికగా గాలిపీలుస్తూ భర్త వళ్ళో వాలిపోయింది రాజ్యలక్ష్మి.

ఒక మాట మనసులో మాటలు వినే శక్తి యింకో మనసుకే ఉంటే రాజ్యలక్ష్మి మనసుకు ఈ విధంగా వినిపించేది.

"ఎవరో చెప్పినదానికే యింతగా తల్లడిల్లిపోతున్న నీ సున్నితమయిన హృదయం. నా అంతట నేను ఒప్పుకొన్నా చేదు నిజం భరించగలదా ఈ తీయని మూర్తి. నా జీవితం యొక్క అర్థమే నీవు. నా ప్రాణానికే ప్రాణానివి నీవు. నీ మీద ఒట్టు నిన్ను ఎప్పుడో ఏదో చేస్తుందన్న అర్థంలేని భయంతో, ఇప్పటికిప్పుడే నీవు నా భావనమీద కట్టుకున్న సుందరహర్మ్యాలన్నీ, ఒక్కమాటుగా నా చేతులారా నేనే కూలద్రోసుకునేటంత మూర్ఖుణ్ణి కాను నేను. నాకు నీవు కావాలి. నీ ప్రేమ కావాలి. అందుకే నీకన్నా, నీ మీద ఒట్టుకు నేను యెక్కువ విలువ యివ్వను. నీకు అణుమాత్రమయినా కష్టం కలిగించే ఆ ఒట్టును నేను లెక్కచేయను. ఇది స్వార్థం కావచ్చు. కాని మోసం మాత్రం కాదు."

❋

ఈ నెల విడుదలలు

• "అందాల రాముడు" ఎల్. పి. వచ్చిందా? శత దినోత్సవం నాటికి విడుదల చేద్దామనుకొంటున్నారట ఆ కంపెనీ వాళ్ళు. ఇప్పుడే గాలి మోసుకొచ్చిన నీలి వార్త. మ్యావ్!

• బ్రహ్మాండమయిన ప్రకటనల భేరీ మ్రోతతో విడుదలైన పాలిడార్ రికార్డులు "బ్లాక్ మెయిల్" హిందీ చిత్రం లోనివి. (ఎల్. పి. 2392 043 ఇ. పి. 2221 095 ఎస్. పి.లు 2067 171, 172, 173) అతి చక్కని రంగుల కవర్లతో అలరారుతున్నవట. ఎల్. పి.లో ఒక ప్రక్క అయిదు పాటలూ రెండవ ప్రక్క అందులో నాలుగు వాద్యబృందం వాయించినవట (ఇన్‌స్ట్రుమెంటల్). ఏక్ (నంబరు దొరుకునా)

• విజయవాడ శ్రీ కనకదుర్గపై రెండు పాటలు గల ఇ. పి. SEDE 3762 జాతి కలిగిన కణ్వశ్రీ రచనతోనూ నీతి కలిగిన ఎస్. హనుమంతరావు వరుసలతోనూ ఎస్ జానకి 'వాంఛా స్వప్రగాన....' కంఠంతోనూ మురిపిస్తున్నదటకో!

* "స్వర విహంగాలు – వానవిల్లు" అన్న ఇ. పి. రికార్డు SEDE 3765లో వున్న పాటలు పి. బి శ్రీనివాస్ వ్రాసినవే గాక అతగాడే స్వరపరచినవీ కూడానట. అందులో ఒక పాట రచన తర్కానికి అందక రంధ్రాన్వేషకులను మకతిక పెడుతున్నదట. రెండవ పాట రచన రమ్యంగా తెలుగు భాష గొప్పను అలవల్లా (తమ స్వంత భాషను. తెలుగునను కొనేరు?) పొగిడేస్తుందట ముందు బొమ్మ ఏక్ (యీ సారి నంబరు కాదు) గా వుందట. వెనుక యీ పాటలను చక్కగా పాడిని వారి బొమ్మలతోపాటు (వాస్, ఎస్జానకి) మరొకరి బొమ్మ యెందుకు వేశారో ఎలా తెలుసుకోడం అని ఏలూర్లో జై ఆంధ్రా రెస్టారెంట్ ఉండే కూడలి దగ్గర అనుకొంటున్నారట. మియ్యా!

* ప్రతినెలా మళయాళ చిత్రాల రికార్డులు పొగుడుతూ వ్రాస్తాడే, రికార్డు బంధు మలయాళీయా, లేక మామ్యమ్యా బాపతా అని స్థానిక లాక్షా సంగీత చక్ర వితరణ సంస్థ ఆఫీసుతో తెలుగు పెద్దాధికారులు (ఖూలు కాదు అది శ్రీవారు మా వాకులో వెంకటేశ్ అద్భుతపాట) గుసగుసలాడేరట. (అయితే ఈ నెల వ్రాసిం చేరూ? అమ్మ దొంగా అప్పుడే చెప్పను అని గుస యిప్పుడే చూస్తే లేవిడీ!) క్రీం!

• 'అప్నాపన్' అనే హిందీ చిత్ర

లో సత్యం సంగీతానికి వాణీ జయరాం, మహేంద్రకపూర్ పాడిన పాటలేకాక ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం, బి. వసంత పాడిన పాటలు BOEC 8852, 8853 భలేగా వున్నవట. ఏస్కో నా రాజా (రికార్డు. మందూ కాదు. మాకూ కాదూ, ఆకూ వోకా కాదూ, పైన బెంగు వక్కా కాదు) యేస్కో!

• పాలిడార్ వారి భగవద్గీత ఎల్. పి. IRLP 909 చాలా ఉదాత్తమైన శ్రవణ సుఖం కలిగిస్తుందట. ఇందులో శ్లోకాలు సుహాసినీ ముల్గాంవ్కర్ పవిత్రంగా పఠించిందట. రికార్డు కవరుపై రాజాజీ ఉద్బోధ రికార్డులో ప్రఖ్యాత హిందీనటుడు డేవిడ్ ఆంగ్లములో చేసిన పరిచయమూ అలంకారాలట.

• ముఖ్యప్రశ్న. కోవెలలకు సంతలు వుండునా, ఉన్ననూ సదరు సంతలు పాడునా! అలా పాడినా అవి రాగ తాళ లయబద్ధములై వాద్యగోష్టిసమేతములై విఘ్నేశ్వరస్తుతులై ఒప్పునా! ఒప్పిన యెడల ఆ ఘనకార్యమునకు కారకులెవరు? తెలిపిన మొదటి పాఠకుని పోస్టు కార్డునకు నగదు 25 రూపాయలు లేక 48 రూపాయల రికార్డుగాని పుస్తకాలు గాని (యేవి కావాలో వ్రాయండి) తక్షణ బహుమతి. దా కార్డులు కేవలం జ్యోతి మాత్రమే.

ఇంతే సంగతులు
చిత్తగించవలెను
క్రింద చేవ్రాలు
పైకంకారిని పెరిడ్లు

జ్యోతి చదువరులకు యీనెల నుంచీ ప్రత్యేక సదుపాయం

ప్రవాసాంధ్రులకు కావలసిన రికార్డులు అక్కడ దొరకకపోతే క్రింది విలాసానికి పూర్తి పైకం పంపుతూ వివరాలు వ్రాస్తే పది రోజుల్లోగా రిజిస్టర్ పోస్టుద్వారా రికార్డులు పంపబడుతాయి, ఎస్. పి. లు 8 00లు ఇ. పి. 15-00 ఎల్. పి. 40-00. పాతిక రూపాయలకు తక్కువ ఆర్డరుకి రెండు రూపాయలు అదనంగా పంపాలి. తమ చందా నంబరు ఉదహరించు జ్యోతి చందాదారులకు యీ అదనపు ఛార్జీలు వుండవు. ఎల్. పిలు మూడు తక్కువ పంపబడవు, మీరు కోరిన రికార్డులు యిక్కడ డీలర్ల దగ్గర జాగ్రత్తగా చూచి, కొని, పాక్ చేయించి. దాని బిల్లుతోసహా పంపబడును.

OOHA ENTERPRISES
2, SIXTH MAINROAD
BHAKTAVATSALU Nagar
MADRAS 600020

జగమే మాయ పోటీ (11) విజేతలు
నగదు రూ 100-00 ముగ్గురు

1. కె. ఎస్. కృష్ణమూర్తి. అనంతపురం 2 కె. వి. వి. సత్యనారాయణ పిఠాపురం 3. ఎ. వి. సుబ్బారావు, కోట. తదుపరి బహుమతులు 1. వై. కనకరాజు కాకినాడ: 2. వై. లక్ష్మి, శ్రీకాకుళం 3. ఆంబాలాల్ జైన్. పిఠాపురం 4. జి. తమ్మిరాజు. పిఠాపురం 5. సంపత్ లాల్ సామర్లకోట 6 పి. నాగేశ్వరరావు సామర్లకోట 7. కె. సురేంద్ర బందరు 8. కె. సురేష్ పిఠాపురం 9. ఇ.టి. రామారావు శ్రీహరికోట 10. సతీష్‌చంద్రన్ కాకినాడ 11. ఎస్. కె. దత్తు పిఠాపురం 12. ఎన్. కైలాసయ్య, అలమేలు మంగాపురం 13 కె. సూరిబాబు సామర్లకోట, 14. కె. హరిప్రసాద్ తెనాలి 15. కె. సత్యనారాయణమూర్తి పిఠాపురం 16 టి. మల్లికార్జునరావు కాకినాడ 17 ఎమ్. రాజశేఖర్ కోట 18 బి. రామచంద్రరావు విజయవాడ 19 డి. వి. ఎస్ శర్మ విశాఖ 20 రామకృష్ణ బాపట్ల 21. పి. వి. చలపతి కడప 22 వి. వేణుగోపాలరావు బాపట్ల 23 కె. ఆర్. చారి హైదరబాదు 24 జి. మాణిక్యం చాకిపల్లి 25 పి. శ్యామలాదేవి పిఠాపురం 26 పి. మధుసూదనరావు విశాఖ 27 బి. చిన్న కేశవులు ఆలూరు 28 కె. ముత్యాలరావు విశాఖ 29 పి వి. సత్యనారాయణ తెనాలి 30 సి. వి ఎస్ శర్మ శ్రీకాకుళం 31 ఎల్ వాసుదేవమూర్తి రాజమండ్రి 32 ఆర్. వీరయ్య గుంటూరు 33 ఆర్. బి. కడాన్ బొంబాయి 34 ఎ. ఎ. నరసయ్య విజయనగరం 35 ఆర్. బి. పాదరి ఖరగ్‌పూర్ 36 మహావిష్ణు సోంపేట

జ్యోతి సరాగమాల పోటీ (12) పల్లెటూరి బావ

నగదు రూ 100 00లు కె బి.శ్యామలరావుపట్నాయక్ కాకినాడ రూ 50-00లు పి. వి. సుబ్బారావు గుంటూరు తదుపరి బహుమతులు 1 కె. వి. రమణరావు ఖమ్మం 2 కె యన్. మూర్తి సెబాదు 3 టి. మల్లికార్జునరావు కాకినాడ 4 ఆర్ జఫ్రుల్లా కాకినాడ 5 ఎమ్. సరోజాదేవి సామర్లకోట 6 బి. ఎన్. రెడ్డి నెల్లూరు 7 కె. వి. శ్రీనివాసాచార్యులు హైదరాబాదు 8 కె. పి. శ్రీనివాస్, హైదరాబాదు 9 సి. హెచ్. సుబ్బారావు కందుకూరు 10 ఎ. వి రమణ సామర్లకోట

గాంధీపుట్టిన దేశం

నగదు రూ 100-00లు ఎమ్. విజయలక్ష్మి సామర్లకోట రూ 50-00లు సి. పీటర్ కాకినాడ. తదుపరి బహుమతులు 1 ఎమ్ వెంకటలక్ష్మి సామర్లకోట 2 సి. బోజ్జారావు కాకినాడ 3 పి. రాజా పిఠాపురం 4 ఆర్. బ్రహ్మాజీరావు పిఠాపురం 5 వి సీతాకుమారి తెనాలి 6 ఎస్ సుబ్బారావు హైదరాబాదు 7. పి. సుబ్రహ్మణ్యం హైదరాబాదు 8. పి. శ్రీదేవి పర్లాకిమిడి 9 వి. భాస్కర్‌రావు బాపట్ల 10 సి. సత్యానందరావు ఏలూరు.

సరాగమా పోటీ 14

రూ 1890-00 ల బహుమతులు

అతి సులభమైన కొత్త నిబంధనలు

కృష్ణ చిత్రా వారి **నిజం చెప్పితే నమ్మరు**

పది బహుమతులు	480-00
నగదు బహుమతులు	150-00

సుభాషిణీ ఆర్ట్సు పిక్చర్స్ **ఇంటి దొంగలు**

పది బహుమతులు	480-00
నగదు బహుమతులు	150-00

రవీంద్ర ఆర్ట్సు పిక్చర్స్ **డాక్టర్ బాబు**

పది బహుమతులు	480-00
నగదు బహుమతులు	150-00

ప్రవేశ రుసుము లేదు. టిక్కెట్లుముక్కలు, కత్తిరించిన కూపన్లు పంపనవసరం లేదు

అతి సులభం, సినిమా సంగీతంపై మీ అమూల్యాభిప్రాయాలు నిర్మాతల దృష్టికి తీసుకువస్తూ చక్కని బహుమతులు గెల్చుకొనటానికి మరొక అవకాశం!!

మూడే నిబంధనలు

1 పాటలను ప్రత్యేకముగా గమనిస్తూ పై చిత్రాలను చూచి సంగీత సాహిత్య సన్నివేశాల దృష్ట్యా మీకు బాగా నచ్చిన పాటయేదో, ఏమీ నచ్చని పాటయేదో సకారణంగా నిరూపిస్తూ మీ విమర్శ ఇన్‌లాండ్ కవరులో ఒక ప్రక్కనే వ్రాయండి.

2 ఒక కవరులో ఒక సినిమా సంగీతం గురించి మాత్రమే వ్రాయాలి. కవరు

పైన సినిమా పేరు. దిగువ విలాసం ఇంగ్లీషు వ్రాసి గడువులోగా చేరేట్లు పంపాలి కవరు వెనుక మీ పూర్తిపేరు విలాసం వ్రాయాలి. (మీ పిన్‌కోడ్ సంఖ్యతోసహా)

3. ఇన్‌లాండ్ కవరు రెండవ పేజీలో (అంటే మీరు ఒంటి పొరను వంచాక వ్రాసే చోటికి ఎడమప్రక్క వుండే జాగాలో) మీరు యింతకు ముందు నేను నడిపిన ఏ యే పోటీలలో గెలుపొందారో ఆ చిత్రాల పేర్లు వ్రాయాలి. ఇలా వ్రాస్తే అందిన బహుమతులే తిరిగి అందకుండా చూడకోగలను.

పై వాటిలో ఏ ఒక్క నిబంధనా అతిక్రమించగూడదు.

ముగింపు తేదీ డిసెంబరుపదిహేను. ఆ నెల 25 వ తేదీకంతా నగదు మనియార్డరు ద్వారా చేర్చిన బహుమతులు (48 రూపాయల విలువచేయు పుస్తకాలు (కార్డులు) రిజిస్టర్ పోస్టుద్వారా విజేతల కందగలవు. జనవరి సంచికలో విజేతల జాబితా చూడవచ్చు.

V A K. RANGA RAO
2, SIXTH MAIN ROAD,
BHAKTAVATSALU NAGAR
MADRAS-600020.

"నూరు సినిమాలూ రావికొండలరావూ"

—రచన: రావికొండలరావు

నూరు సినిమాల్లో నటించిన వాళ్ళు చాలామంది వున్నారు — ఇంకా వుంటారు, సంవత్సరానికి 70-80 సినిమాలొస్తున్న ఈ రోజుల్లో నూరు సినిమాలు పూర్తిచేసుకోడం అన్నది గొప్ప విషయమేం కాదు. "అయితే, ఈ సంబరం ఎందుకూ-సంబడం! గొప్ప కానప్పుడు?" అని అనడానికి ఎవరికైనా ఆస్కారంవుంది. అంటే — ఇవాళ్టి రోజుల్లో సినిమాల్లో వేషం సంపాయించడమే గొప్ప! నూరు సినిమాల్లో వెయ్యడం అన్నదికూడా—ఆ లెక్కలో ఇంకా వేషం వెయ్యడం మరీ గొప్ప! గొప్ప! ఏది ఏమైనా — "నూరు" అన్నది గొప్ప అంకె. నూరు ఏళ్ళు బతకడం, నూరు కథలు రాయడంలేదా నూరు నాటకాలు రాయడం; క్రికెట్టులో నూరు పరుగులు తియ్యడం; ఒక సినిమా నూరు రోజులు ఆడడం ఇవన్నీ గొప్పే. నూరు గుంజీలు తియ్యడం-కనీసం నూరు అంకెలు లెక్కపెట్టడంకూడా గొప్ప కిందే భావించవచ్చును. కార్లో నూరు మైళ్లు ప్రయాణంచేసిన వెంటనే, కారు ఆపి కాఫీ త్రాగడంలో కూడా ఓ గొప్ప వుంది. అదొక ఎచీవ్‌మెంట్. ఈగొప్పతనం అన్నది ఆ "నూరు" అన్న సంఖ్యలో వుంది. ఆ "నూరు"ను గౌరవించడం



రావి కొండలరావు

కోసమే నేను ఈ మధ్య పత్రికల మిత్రుల్ని ఆహ్వానించి, నాకు నూరు సినిమాలు నిండాయని చెప్పదల్చుకున్నాను అంతేగాని, నన్ను ''శతచిత్ర సుందరుడు'' అనవచ్చా? అని ఒక మిత్రుడు అడిగారు నేను సుందరుడిని కాదు (అయితే హీరో వేషాలే వేసేవాణ్ని గా!) గనక నూరు చిత్రాలు తర్వాత జరిగిన ఈ సమావేశం చిన్న ''సంబరం''లాంటిదే గనక— ''శతచిత్ర సుందరుడు'' అని పిలవచ్చు మీరు పిలవదలచుకుంటే — అన్నారు, ఆయన అలా పిలవలేదు—నవ్వి వూరు కున్నారు—అలా పిలవడం ''ఏడిసినట్టుంది'' అని భావించివుంటారు!

నా మొట్టమొదటి సినిమా—''శోభ'' 1958లో విడుదలైంది. అంటే—58 నుంచి, 78వరకూ సినిమాల్లో వేస్తున్నా ''ఇంకా నూరేనా అయాయి?'' అని ఎవరైనా అనొచ్చు. కాని అప్పుడు నటించడం నా వృత్తి కాదు. ''శోభ'' సినిమాకి నేను అసిస్టెంటు డైరెక్టర్ గా, శ్రీ కమలాకర కామేశ్వరరావు గారి దగ్గర పని చేశాను, అంతకుముందు చాలా సంవత్సరాలనుంచి, నాకు నాటకాల్లో నటించడం అలవాటుంది. కథలూ, నాటికలూ రాయడం తెలుసు. ఈ రెండు అర్హతలూ ''దర్శకుడు'' అన్నవాడికి అవసరం అని, ఈ అర్హతలు గలవాళ్ళు దర్శకత్వ శాఖలో ప్రవేశించడం మంచిదని కామేశ్వరరావుగారు అడిగారు, ఆ ఉద్దేశంతోనే నన్ను అసిస్టెంటుగా తీసుకున్నారు అంతకుముందు నేను ''శోభ'' తీసిన పొన్నలూరి బ్రదర్స్ కంపెనీలో స్టోరీ డిపార్ట్ మెంటులో చేరి, ''ఇన్ ఫర్మేషన్ సర్వీసు'' అని ఒక శాఖ ఆరంభిస్తే ఆ గుకోనూ పని చేశాను, అందులో వుంటూనే దర్శకత్వశాఖలో యథోచితంగా సహాయపడ్డాను ఈ పూర్వ కథ అంతా ఎందుకంటే—''శోభ''లో నేను చిన్న డాక్టర్ వేషం వెయ్యడం నా నట జీవితారంభం కాదని చెప్పడం కోసం సరదాగా వేసిన వేషం అది అయినా, దాన్ని కూడా లెక్కలోకి తీసుకోవాలి కాబట్టి—తీసుకున్నాను

నేను నాటకాల్లో వేషాలు వెయ్యడమూ, వాళ్ళవీళ్ళని అనుసరించడమూ చూస్తూవచ్చిన మిత్రులు శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ, బాపులు నన్ను సినిమాల్లో

వేషాలు వెయ్యమని ప్రోత్సహిస్తూ వుండే వారు ఎలా? ఎగరిస్తారు? వేషాలు ఎలా వస్తాయి? అన్న ఆలోచనలో నేను ఆ విషయం గురించి అంతగా పట్టించుకోలేదు. ఎంచేతంటే— నేను అసిస్టెంటు డైరెక్టర్ గా పనిచేస్తూ వేషాల కోసం వచ్చినవాళ్ళను ఎంతమందినో చూస్తున్నారు కదా! నేనూ ఆ కోవ లోకే వెళ్తాను కదా. వేషం సంపాయించడం ఎంతకష్టమో తెలుసుకదా.

నన్ను మొదట్నుంచీ—పొన్నలూరి బ్రదర్స్ సంస్థలో నన్ను ప్రవేశపెట్టడం దగ్గర్నుంచి - ప్రోత్సహిస్తూ వచ్చిన ప్రఖ్యాత రచయిత శ్రీ డి.వి. నరసరాజు కూడా నన్ను వేషాలకు ప్రోత్సహించారు. ఆయన రాస్తున్న సంస్థల్లో చెప్పి రాముడు-భీముడు; సి.ఐ.డి, గృహలక్ష్మి, కీలు బొమ్మలు, నిర్దోషి మొదలైన సినిమాల్లో నాకు పాత్రలు ఇప్పించారు.

శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ గారు తొలిసారిగా రాసిన "దాగుడు మూతలు" సినిమాలో ఆయన ద్వారా వచ్చిన వేషం దగ్గర్నుంచీ (అంటే 64 నుంచి) సినిమాల్లో నా నట జీవితం ఆరంభమైంది; ఆయన రాసిన పి. పుల్లయ్య గారి "ప్రేమించి చూడు"లో, "సైలెన్స్ మాష్టర్" పాత్రధారణతో ఒకరకంగా గుర్తుకురావడం. అప్పట్నుంచి వాటంటివే పాత్రలు రావడం ఆరంభమైనాయి. ఆలా "గాంధీపుట్టినదేశం" నా నూరో చిత్రం అయింది. ఈ లిస్టులో "గెస్టుపాత్రలుకూడ లెక్కకొస్తాయా?" అని ఒకరు అడిగారు. గెస్ట్ అయినా జస్ట్ అయినా వేషం వేషమే కదా. సీన్లు తక్కువ అయినంతమాత్రాన వేషం కాకుండపోదు. కనక, వాటినికూడా లెక్కలోకి తీసుకోవాల్సిందే.

ఎందరో ఎన్ని విధాలగానో ప్రోత్సహిస్తేగాని. ఎవరైనా పైకిరావడం అన్నది జరగదు. చలనచిత్ర పరిశ్రమలో పైకి వచ్చిన వారందరివెనకా, వారి ముందంజకు కారణభూతులైనవారు ఎందరోవుంటారు. నేనింకా పైకిరాక పోయినా, "స్టార్"ను కాకపోయినా, నూరుసినిమాలు పూర్తి చేసిన "సపోర్టింగ్ ఆర్టిస్ట్"నే అయినా— ఈ "మైలురాయి" స్థాపనకు వెనక కూడా ఎందరో శ్రేయోభిలాషులు వున్నారు. వారందరికీ నా కృతజ్ఞతలు చెప్పుకోడం నా విధి.

సూక్ష్మంగా ఇదీ నా కథ. ఈ నా "పురాణం" చదవగావిన్నవారికీ, చదివిన వారికీ, విన్నవారు చెప్పగా చదివిన వారు చెప్పగా విన్న వారికీ, అందరికీ భగవంతుడు సుఖ సంతోష ప్రాప్తి, మనోవాంఛ ఫలసిద్ధి క్షేమస్థైర్య ధైర్య విజయాయురారోగ్యైశ్వర్యాభివృద్ధి — కలగ చేస్తాడన్న గ్యారంటీ ఏమీ లేదు. కనక, అని చదివి ప్రయోజనం లేదు తీరా చదివేస్తే. నేను చెయ్యగలిగేదేం లేదు గాని—కృతజ్ఞతలు మాత్రం చెప్పుకో గలను.

*

జ్యోతి

సినిమా


విజయా చిత్రం

విజయా ప్రొడక్షన్స్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో నవరసభరితంగా నిర్మించిన కమనీయమైన సాంఘిక చిత్రం "గంగ-మంగ" విడుదలకు సిద్ధమైంది

హిందీలో రూపొంది విజయాన్ని సాధించిన 'సీత ఔర్ గీత' చిత్రం ఆధారంగా ఈ "గంగ-మంగ" చిత్రం తయారైంది హిందీ చిత్రం కన్నా మిన్నగా అందరి నటీనటుల నటనకన్నా మేలుగా విజయా ప్రొడక్షన్స్ పతాకం క్రింద శోభాయమానంగా రూపొందిన ఈ "గంగ మంగ"లో వాణిశ్రీ ద్విపాత్రాభినయం ప్రత్యేకాకర్షణ గలదు గంగ జంటగా కృష్ణ మంగగా శోభన్‌బాబు తమ పాత్రలలో ప్రతిభావంతముగా నటించారు సూర్యకాంతం శివరలక్ష్మి ఛాయాదేవి పుష్పకుమారి వైవిజయ చంద్రమోహన్ రేలంగి ధూళిపాళ మిక్కిలినేని సీతారామ్



'గంగ-మంగ'లో శోభన్‌బాబు-వాణిశ్రీ.



'డాక్టర్ బాబు'లో విజయలలిత

బాలకృష్ణ, మున్నగు నటీనటులతో పాటు పద్మనాభం, రమాప్రభ అతిథి నటులుగా నటించారు.

హృదయానికి ఆహ్లాదం కలిగించే కమనీయమైన సన్నివేశాలతో, సంభ్రమాశ్చర్యాలు గొలిపే ఫైటింగ్స్‌తో, నయనానందకరమైన నృత్యాలతో వీనులకు విందునందించే పసందైన పాటలతో ముస్తాబైన ఈ చిత్రం అశేష ఆంధ్రప్రజలకు అపూర్వకానుక కాగలదనే చెప్పవచ్చు.

సంగీత దర్శకుడు శ్రీ రమేష్‌నాయుడు [illegible] మధురమైన సంగీతబాణీలు [illegible] — ఘంటసాల, సుశీల [illegible] మధుర [illegible]

[illegible] డి. వి. నరసరాజు.

"గంగ మంగ"ను [illegible] ఆంధ్రప్రజలకు [illegible] 23న [illegible] శ్రీ [illegible] వాసిరెడ్డి, [illegible] అందించనున్నారు.

హీరోల ఫేట్

'అల్లూరి సీతారామరాజు' చిత్రం ఏమిటోగాని ఎప్పుడూ "కాంట్రవర్సియల్"గానే ఉంటుంది. "అల్లూరి సీతారామరాజు చిత్రనిర్మాణచరిత్ర" అంటూ ఎవరేనా ఒక చరిత్రకారుడు ఓ వాలు గొంతల పేజీల ఉద్గ్రంథం రాసేసినా రాసెయ్యొచ్చునుకూడా. పద్మశ్రీ ఎన్. టి. రామారావు చాలాకాలం క్రితమే యీ చిత్రాన్ని తీయ సంకల్పించి కారణాంతరాలవల్ల ఆగిపోయారు. తర్వాత యీ చిత్ర నిర్మాణం చేసే ప్రయత్నాలు శ్రీ డి. ఎల్. నారాయణ, జోతీశేఖర్ బాబూ కూడా చేశారు. డి. యల్. స్క్రిప్టు కూడా తయారైంది. ఆ చిత్రం తాలూకు గొడవలు ఇలా వుండగానే హీరో కృష్ణ

'ఇంతింతై వటుడింతై' లా ప్రముఖ హీరో గానేగాక తెలుగు చిత్ర సీమలో 'సాహసవంతమైన నిర్మాతగానేగాక 'విజయవంతమైన చిత్రాల నిర్మాతగాకూడా తన జెండా నెగరేశాడు దేవుడు చేసిన మనుషులు చిత్రం తర్వాత కృష్ణ భారీఎత్తున సినిమా స్కోప్‌లో 'అల్లూరి సీతారామరాజు' చిత్రం నిర్మించ తలపెట్టి కొన్ని పాటలు కూడా రికార్డు చేశారు త్రిపురనేని మహారథి యీ చిత్రానికి రచన చేస్తున్నారు ఈ పరిస్థితుల్లో పద్మశ్రీ ఎన్ టి రామారావు కథ దర్శకత్వ బాధ్యతలు చేపట్టి విప్లవయోధుడు అల్లూరి సీతారామరాజు' పేరిట ఫిలిం ఛాంబర్లో టైటిల్ రిజిష్టర్ చేశారు ప్రజాభిమానంవిపరీతంగా గల యీ యిద్దరు హీరోలూ యీ చిత్ర నిర్మాణ ప్రయత్నాల్లో ఉన్నారు ఈ పోటీ చివరికెలు తేలుతుంది? మంచితనంతో ఇద్దరూ చర్చించుకొని ఒకరు ప్రయత్నాలు విరమించుకొని రెండోవారికి చేయూత నిస్తారా? లేక ఇద్దరూ ప్రయత్నాల కొనసాగించి ఇన్నాళ్లూ తెరకెక్కని అల్లూరి సీతారామరాజుని ఏకంగా రెండు చిత్రాలు' గా తెలుగు ప్రేక్షకుల ముందుకు పంపిస్తారా? రసవత్తరమైన ఫలితాలే వుంటాయి మొత్తానికి వేచి చూద్దాం!

వింత శుభలేఖ

క్టోబరు పద్నాలుగో తేదీన జ్యోతి పేరిట ఓ శుభలేఖ వచ్చింది 16 10-73 మంగళవారం మధ్యాహ్నం గం|| 1-28ని||లకు కృష్ణాపురం కా|| శ్రీ|| శే|| కె వెంకట



'డాక్టర్ బాబు'లో జయలలిత

రావుగారి కుమారుడు చి|| కృష్ణమూర్తికి నరిపురం కాపురస్తులు శారదమ్మగారి కుమార్తె చి|| సౌ|| రాధమ్మను ఇచ్చి వివాహమహోత్సవం జరుప నిశ్చయింపబడినది ఏ శుభ్ శుభ ముహూర్తమునకు

ప్లస్ మామూలు శుభలేఖలో వుండే అంశాలన్నీ ఉన్నాయి ఎవరబ్బా! యీ పెళ్ళివాళ్లు అనుకొంటూ పెళ్లికెళ్తే అది ఎం కె మావుళ్ళయ్య బి రామతారకం నిర్మించే 'రాధమ్మ పెళ్లి' చిత్రం తాలూకు పెళ్లి అని తేలింది ఆహ్వానంలోనే బోలెడు నూతనత్వం చూపిన శ్రీ లక్ష్మీ నరసింహ ప్రొడక్షన్స్ వారు దాసరి నారాయణరావు దర్శకత్వంలో నిర్మించే యీ చిత్రంలోని ప్రధాన పాత్రలలో కృష్ణ

శారద రేలంగి సత్యనారాయణ రాజ బాబు అల్లురామలింగయ్య రమాప్రభ మొదలైన వారున్నారు. తారకరామ విడుదల

సాంస్కృతిక సేవ

మద్రాసు నగరంలో నివసించే ఆంధ్రుల అభిమాన సాంస్కృతిక సంస్థలో ఒకటైన కళాసాగర్ అక్టోబర్



'వింతకథ' చిత్రం: వాణిశ్రీ



'మరపురాని మనిషి'లో నాగేశ్వరరావు లత

9 10 13 తేదీలలో వైవిధ్యంగల నృత్య సంగీత నాటక ప్రదర్శనలేర్పాటు చేసి తెలుగు అభిమానుల ప్రశంసలు పుష్కలంగా అందుకొంది మొదటిరోజు కోరాడ నరసింహారావు బృందం ప్రదర్శించిన నృత్యాలు రెండో రోజు గాయకుడు ఎస్ పి బాలసుబ్రహ్మణ్యం గాయక రమలగానలహరి తరువాత రోజు అపూర్వంగా ప్రదర్శింపబడ్డ అసుర సంధ్య నాటకమూ (కీ॥ శే॥ కె వెంకటేశ్వరరావు గారి దర్శకత్వంలో తయారైనది) సంభాషణలే లేని ప్రయోగాత్మక నాటిక బొత్తం మనిషి' ఇవన్నీ కళలకూ తెలుగు సంస్కృతికీ కళాసాగర్ చేస్తున్న సేవకు ప్రతిరూపాలుగా నిర్వహించబడ్డాయి

మారు్పరావాలి!


సమాజికంగా నైతికంగా దేశంలో అనేక మార్పులు వస్తున్నాయి కానీ నాలుగు గోడలమధ్యన నిబ్బరంగా



'ప్రేమలు పెళ్ళిళ్ళు' చిత్రంలో శారద నాగేశ్వరరావు



'మనుషులు-మట్టిబొమ్మలు'లో కృష్ణ జ్యోతిలక్ష్మి



'అభిమానవంతులు'లో శారద కృష్ణంరాజు

కూర్పుని, ఓర్పుతో సహనంతో కుటుంబ ప్రతిష్ఠను తీర్చిదిద్దుతున్న స్త్రీ జీవితంలో మాత్రం ఏవిధమైన మార్పు రాకపోగా ఆమె సహనం ఇంకా ఇంకా పరీక్షింపబడుతూ నే ఉంది అయినా ఆ పరీక్షలను తట్టుకొని 'ఉత్తమ ఇల్లాలు' గానే నిలబడుతూంది స్త్రీ నైతికంగా స్త్రీలూ పురుషులూ కూడా పతనమవుతున్న ఈ రోజుల్లో ఈ పవిత్రతతో చిత్రాలు రావాలి. ఆ ప్రయత్నంగానే నాగేశ్వర ప్రొడక్షన్స్ "ఉత్తమ ఇల్లాలు" చిత్రం తయారైంది ఉత్తమాశయాలుగల విద్యాధికుడు ఎం నాగేశ్వరరావు యీ చిత్రాన్ని స్వంత దర్శకత్వాన నిర్మిస్తున్నారు నటీనటులు కృష్ణ చంద్రకళ నాగభూషణం రాజబాబు అంజలీదేవి విజయలలిత మొదలగువారు

కృష్ణ, విజయనిర్మల పోటీ!

హీరో కృష్ణ సాహసవంతమైన చిత్ర నిర్మాణాలు విజయవంతంగా చేస్తూ ఆంధ్ర ప్రేక్షకుల నొకవైపు ఉర్రూతలూగిస్తుంటే హీరోయిన్ విజయనిర్మల తన దర్శకత్వ ప్రతిభతో మలయాళ ప్రేక్షకులను ముగ్ధులను గావించి ఇప్పుడు తెలుగులో 'మీనా' చిత్రాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతూంది

కృష్ణ విజయనిర్మల చంద్రకళ ప్రధాన పాత్రలతో నిర్మించే యీ చిత్రం త్వరలోనే పూర్తవుతుంది యీ చిత్ర నిర్మాత పి వి రమణయ్య ముందు ముందు విశిష్టమైన దర్శకత్వంతో విజయనిర్మల సారథ్యంలో నిర్మించబడే చిత్రాలూ ఎన్నో హంగులతో నమ్మలేని సాంకేతిక పరిమాణాలతో వచ్చే కృష్ణ నిర్మించే చిత్రాలూ పోటీపడి ఆంధ్ర ప్రేక్షకుల ముందుకు రావచ్చు ఆరోగ్యకరమైన మార్గంలో యీ దంపతులు చిత్రాల నాణ్యత విషయంలో పోటీపడితేనే చాలా బాగుంటుందేమో!

మంచికి రోజులుకావు!


చలమయ్య నివాసం దేవాలయంలో పూజారినే తండ్రిగా చూసుకుంటూ, సంపాదించిన డబ్బు హుండీలో వేసి దైవాన్ని సేవించుకుంటూ కాలం గడుపుతున్న చలమయ్య, పూజారి కూతురు రాధను స్వంత చెల్లెలుగానే చూసుకుంటున్నాడు. రాధ రమేష్‌ని ప్రేమించింది అతన్నే నమ్మి మనసూ, తనువూ అర్పించింది "నిన్ను తప్పక పెళ్లిచేసుకొంటా"నన్న రమేష్ మోసానికి బలియైంది. పెళ్లిచూపుల సమయంలో రాధ గర్భవతి అని తెలుసుకున్న ఊరిపెద్దలు "చలమయ్యే" ఆ పని చేసివుంటాడని నిందించారు కన్నబిడ్డలా చూసుకుంటున్న చలమయ్య యింత ద్రోహం చేశాడన్న ఆవేదనతో గుండె పగిలి మరణించాడు పూజారి చలమయ్యను కట్టెతో గొడ్డును బాదినట్లు బాదారు ఇతరులకు మంచి చేస్తూ, మంచివాడుగానే ఉండాలనుకున్న ఓ సజ్జనునికి యీ పాడు సమాజం ఇచ్చిన బహుమతి ఇది నిత్యజీవితపౌర సమస్యలను ఎత్తిచూపుతూ, మంచివాడైన చలమయ్య గాత్ర ప్రధానపాత్రగా జి రామనీడు దర్శకత్వంలో మరో మంచి చిత్రం "చైర్మన్ చలమయ్య" తయారవుతోంది.



'జీవితాశయం'లో హీరో కృష్ణంరాజు

విజయవంతమైన కన్నడ చిత్రం "మేయర్ ముత్తన్న" ఆధారంగా నిర్మితమవుతున్న యీ చిత్రంలో కథానాయకుడి పాత్రను హీరో చలం పోషిస్తున్నారు, ఇతర పాత్రలలో విజయలలిత, వై విజయ, రమాప్రభ, పద్మనాభం, గిరిబాబు (జగమేమాయ), అల్లురామలింగయ్య, ప్రభాకరరెడ్డి మొదలైనవారు నటిస్తున్నారు నిర్మాత ఎల్ పద్మనాభరెడ్డి.

Edited & Published by V. Leelavaty Raghavaiah, 7-A, Sivaji Street Madras-17 and Printed by B. V Narasimha Rao, at Sri Krishna Chitra Printers 7, Nageswara Rao Road, Madras-17


JYOTI NOVEMBER 1973
Regd No. 8559
నాగిరెడ్డి చక్రపాణి సమర్పించు
విజయా వారి
గంగ మంగ
ఈస్ట్‌మన్ కలర్